ఆంధ్ర ... త్ర వారపత్రిక

...నవత్రి - మధులిపి

382

5-4-61

25 నయాపైసలు





నిరీక్షణ

చిత్రకారిణి—బి. శశి (నరసాపురం)



మహాబుద్ధుడు

ఆంధ్రసచిత్ర వారపత్రిక

తెలుగు వెలుగులు

22—3—61 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో "తెలుగు వెలుగులు" ముగింపు అనిపెట్టిన పదవ వారం చూశాను ఉంది.

తెలుగు వెలుగులు శీర్షిక క్రింద ప్రచురిత శీర్షిక వ్యాసాల్ని ఒకెత్తు, ముగింపు ఒక్కటే ఒకెత్తు.

తెలుగు లేనివారు "తెలుగు వెలుగు" ల ద్వారా వెలుగుతా మనుకున్నారని మా భావం కాదు అన్నారు నిజంగా ఆ భావాన్ని అర్థం చేసుకుంటే వాళ్ళకి ఉన్న వెలుగు కాస్త (అసలు ఉంటే) అంత తిండిపోతుంది ఎందరో మహానుభావుల మాటలేం? ఈ ముగింపు రాసిన మహానుభావునకు మాత్రం నా వందనాలు. వి. రాజేశ్వరి (విశాఖపట్నం)

జాబులు!

22—3—61 పత్రిక యీరోజే అందినది. "తెలుగు వెలుగులు" శీర్షిక ద్వారా 75 మందిని సంవత్సరన్నర కాలంగా పరిచయం చేస్తూ వచ్చి నందుకు మీకెంతో అభినందనీయులు. మీరు 75 మందిని పరిచయం చేసినా అప్పుడే అయిపోయిందే అనిపించింది పత్రిక రాగానే "తెలుగు వెలుగులు" ముందర చదివేదాన్ని ప్రముఖులను, మహనీయులను గురించి తెలుసుకోవాలని ఆసక్తి చూపనివారు ఎక్కమంది ఉందరుగదా! ఏదయినా "తెలుగు వెలుగులు" లేని పత్రిక బోసిగా ఉంటుందేమో అనిపిస్తోంది

ఎన్. ప్రసూన (మద్రాసు)

* * *

మీరు "తెలుగు వెలుగులు" శీర్షికద్వారా క్లుప్తంగా మాటేగా చేసే పరిచయం చాలా బాగ ఉంటున్నది 15—3—61 తేది సంచికలో శ్రీ బూర్గుల రామకృష్ణారావు గారిని గురించి "ఆయన ఆంధ్ర రాజకీయ కురుక్షేత్రంలో ఒకరు. ధైర్యంలో యుగంధరుని, ప్రాజ్ఞతలో అప్పాజీ మంత్రిని, చతురతలో తిమ్మరుసును తలపిస్తారు. పరిపాలనదక్షతలో రామానంద వంటివారికి దీటువారు" అని వ్రాసిన మాటలు సముచితాలు. ఆనాటి స్టేట్ కాంగ్రెసుకు అధ్యక్షులుగా ఉన్న వారు శ్రీ స్వామి రామానంద తీర్థగారు, కాని రామచంద్ర తీర్థ కాదు. అటువంటి పేరున్న వారు ఆనాటి రాజకీయాలలో ఎవరూ లేరని గమనించ మనవి.

"తెలుగు వెలుగులు" నిజంగా తెలుగుల వెలుగే. అవి సుక్కోటి ఆంధ్రుల మనసుల్లో మణిదీపాల్లా.

ఎస్. విశ్వనాధం (మద్రాసు)

మీరు చూపిన తప్పు నిజమే. అది అచ్చుపొరపాటు.

* * *

22—3—61 ఆంధ్ర సచిత్ర వార పత్రిక చూశాను. "తెలుగు వెలుగు" ల శీర్షిక ఇంతటితో ముగించటమైనదని చదివిన తరువాత నాకు ఏమియు బాగుండలేదు మీరు ఆ శీర్షికను ఇంతటితో ముగించకుండా 100 అయ్యేవరకు నిర్వహించాలని మరీ మరీ కోరుతున్నాను

అచ్చుకోలు కోటేశ్వరరావునాయుడు (గుంటూరు—3)

* * *

ముఖచిత్రం

సంవత్సరాది పత్రిక ముఖచిత్రం 'రాధా మాధవం' దాని కథ చాల చక్కగా ఉన్నాయి

ఇటువంటి క్రొత్త పద్ధతిలో ముఖచిత్రముల్ని ప్రవేశపెట్టినందులకు మీకు నా ధన్యవాదాలు.

సి. జార్జిపాల్ (రాజంపేట)

* * *

సంవత్సరాది సంచిక ముఖచిత్రం చాలా సహజంగా చిత్రంతో బాగుంది దానికి అనుబంధంగా రాసిన కథ కూడా చాలా చక్కగా ఉంది ప్రతివారం పత్రికలో ప్రచురించే కథలలోని సుందర సన్నివేశం ఒకటి అట్టమీద వేసిన చాలా బాగుంటుంది

టి సరస్వతి (కడప)

* * *

ఈ సంవత్సరాది సంచిక చప్పగా ఉందంటే మనసేలా భావించ తలుకుంటారు. అంటే నే నాశించినంత ఆకర్షణంతంగా లేదు—అంతే! ఉగాది, స్పెషల్—ప్రత్యేకత లేమీ కన్పించలేదు! మరి డి ఆర్. గారి ముఖచిత్రం మాత్రం చూడ ముచ్చటగా ఉంది. ఆకుచిలక—పొగాకు చిలకల మధ్య రామచిలక మానసిక చిత్రణ రమ్యంగా ఉంది!

ఉప్పలూరి సుందరీప్రసాద్ (విజయవాడ—2)

* * *

పెద్ద ఆకారాలు....

ఆంధ్ర సచిత్ర వారపత్రిక 22—3—61 తేది సంచికలో భానుమతీరామకృష్ణ గారు వ్రాసిన "పెద్ద ఆకారాలూ, చిన్న వికారాలు" బాగావుంది. దీనికి "చిన్న ఆకారాలూ, పెద్ద వికారాలూ" అని పెట్టితే పెద్దే సమంజసముగా ఉండేది వారం లోపల క్రితం పిల్లి లోట్టమీద బల్లి ప్రాకుతుంటే, పిల్లల్ని పారపోసేశాను బల్లి అంటే నాకూ చరము అసహ్యం. ఇటీవల నేను కంచి వెళ్ళినప్పుడు బంగారు బల్లి ముట్టుకోక తప్పింది కాదు అది బంగారంతో చేయబడ్డది అయింది కాని, లేకపోతే....

బి. ఎస్ శర్మ (కర్నూలు)

* * *

ఈ వారం సచిత్ర వార పత్రికలోని "పెద్ద ఆకారాలు—చిన్న వికారాలు" కథ చాలా బాగున్నది. కథ చదువుచున్నంతసేపూ నవ్వుతూ నవ్వుతూ కడుపు నొప్పి వచ్చింది కథ వ్రాసిన భానుమతీ రామకృష్ణ గారికి నా అభినందనలు ఎల్లప్పుడూ ఇలాంటి హాస్య కథలే పాఠకులకు అందజేస్తారని ఆశిస్తున్నాను.

బేగంజాన్ యూసుఫ్ (కాకినాడ)

* * *

శ్రీమతి భానుమతీ రామకృష్ణగారు వ్యాసం నిండా బల్లులు, ఉడతలు, కప్పలు ప్రాకించి పుస్తకాన్ని కలుషితం చేశారు అట్లుగాక సినిమా లోకంలో నటనా సమర్థత — ఒడుదుడుకులు గురించి పాఠకులకు వ్యాస రూపంగా అందచేసి ఉంటే వ్యాసం రక్తి కట్టి శోభాయమానముగా ప్రకాశించేది ఇకమీదట మంచి వ్యాసం అందిస్తారని ఆశిస్తాము

పి ఎస్ రాజగోపాల్ (రాజమండ్రి)

* * *

22—3—61 వారపత్రికలో భానుమతీ రామకృష్ణగారు వ్రాసిన పెద్ద ఆకారాలు చిన్న వికారాలు చదివాను వారు వ్రాస్తున్న ప్రతి కథలోను మా అత్తగారు, మావారు (భర్త) లేని కథలను వ్రాయుటలేదు ఇకనైనను వారి "స్వీయ కథలను" మాని క్రొత్తదనపు కథలను వ్రాయగలరని ఆశించుచున్నాను ప్రస్తుత కథలోని కొన్ని సన్నివేశములను వారి పుత్రుని పేరుతో "కథకాని కథ"ల పోటీకి పంపిన బాగుండెడిది

ఎం ఎస్ సులోచన (కోడూరు)

* *

ఢిల్లీ లేఖ

ఉగాది సంచికలో న్యూఢిల్లీ లేఖ చదివి ఆశ్చర్యపోయాను చాలా విచారించాను కూడా పండిట్ పంత్ దేశాన్ని సుభాస్ బోస్‌నుంచి రక్షించాడని శ్రీకృష్ణగారు వ్రాశారు పంత్ గొప్ప వ్యక్తి అందు కేమాత్రం సందేహం అక్కరలేదు అయితే ఒక వ్యక్తి ఔన్నత్యాన్ని నిరూపించడానికై ఇంకొక మహనీయుని గొప్పదనం తగ్గించ ప్రయత్నించడం చాలా శోచనీయమైన విషయం

మనదేశం రక్షింపబడటానికి బోసుబాబు విధానాలు కావీ, గాంధిజీ పద్ధతులు కాని మాత్రమే కారణాలు కావనీ, చర్చిల్ ప్రభుత్వ పతనమూ, అట్లీ అధికార స్వీకారమూ కూడా గమనార్హమైన అంశాలనీ గుర్తించిఉంటే వారు అలా వ్రాసి ఉండేవారు కాదేమో

జి మాధవకృష్ణ (బెంగుళూరు)

* * *

15—3—61 తేదీ వారపత్రికలోని న్యూఢిల్లీ లేఖలో పదాతిబల ప్రధానాధికారిగా జనరల్ బి ఎం కౌల్‌గారి నియామకాన్ని గురించిన శ్రీకృష్ణగారి విమర్శ ఏమంత సమంజసముగా లేదు ఎవరో రాజ్ కౌల్ అను వతడు నెహ్రూ వంశ పూర్వీకుడనే ప్రాతిపదికపై ఊహాగానము చేస్తూ నెహ్రూ అంతటి నిస్వార్థ ప్రజానాయకునికి ఉద్దేశాలు ఆపాదించడము శోచనీయము పైపెచ్చు కృష్ణ మీనన్ నెహ్రూ వంశీయుణ్ణి నెహ్రూకు తనకు గల మైత్రి సాపాదించి పదాతిబలాధికారిగా నియమించాడనే అర్థము ద్యోతక మవుతుంది దేశనాయకుల్లో శ్రీ నెహ్రూ బంధు పక్షపాతము, కులాభిమానము లేని వారిలో అగ్రగణ్యుడు అలాంటి వ్యక్తిని ఈవిధముగా దుయ్యబట్టడము రచనా స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగ పరచడమే ఒకవేళ కౌల్

గమనిక

కార్టూన్ పోటీలో పాల్గొనగోరు వారు తగుమాత్రపు సైజు కాగితంపై ఇండియన్ ఇంకుతో కార్టూను వ్రాసి పంపాలి క్రింద చిరునామా స్పష్టంగా వ్రాయాలి చాలీచాలని కాగితాలపై పెన్సిల్ తోను, కలంతోను వ్రాసే బొమ్మలు పోటీకి స్వీకరించడం లేదు.

—సంపాదకుడు.

ఆంధ్రసచిత్రవారపత్రిక నిర్వహిస్తున్న పోటీ

'కథకానికథ', 'కార్టూన్‌పోటీ', 'కవిత కింకిణి' మున్నగు పోటీలలో పాల్గొనేవారు ఈ దిగువ పేర్కొన్న అంశాలుగమనించాలని కోరుతున్నాము

ఆయా పోటీలలో పాల్గొనడానికి ప్రత్యేకమైన నిబంధనలు ఏమీ లేవు. ప్రవేశరుసుము లేదు ఎవరు అయినా పాల్గొనవచ్చు. పోస్టుకార్డులమీద వ్రాసి పంపినా, 'ఇన్‌లాండ్ లెటర్'లలోను, కవర్లలోను పంపినా ఏపోటీకి సంబంధించినది స్పష్టంగా వాటిమీద వ్రాయవలసి ఉన్నది. ఆవిధంగా వ్రాసి పంపని వాటిని పరిశీలించడం జరుగదు. అన్ని పోటీలకు కలిపి ఒకే కార్డుమీదగాని ఇన్‌లాండ్ లెటర్‌లోగాని, కవరులో కాని పంపినా వాటిని పరిశీలించడం జరుగదు.

ఆయా పోటీలకు పంపినవాటిని తిప్పిపంపడం జరుగదు తగిన స్టాంపులుకాని, స్టాంపులు అతికించిన చిరునామాలు కల కవర్లుకాని జతచేసి పంపరాదు.

కార్టూన్‌లు ఏ కాగితంమీద అయినా వేయవచ్చు. కాని 'ఇండియన్ ఇంక్'తో వేయవలసి ఉన్నది.

ఏసందర్భంలోను ఆయా పోటీలలో పాల్గొనేవారితో ఉత్తరప్రత్యుత్తరాలు జరపడం సంభవంకాదు.

—సంపాదకుడు

కథకాని కథ

★

కథకాని కథల పోటీకి రచనలు పంపేవారు కొంతమంది తమ రచనలు కేవలం చిన్న చీటీముక్కలమీద వ్రాసి పంక్తిలో పంక్తిని ఇరికిస్తున్నారు ఇలాంటివి పరిశీలించటం కష్టం కాబట్టి, రచనలు పంపేవారు రచనకు తగ్గసైజు కాగితంమీద పంక్తికీ పంక్తికీ మధ్య బాగా ఖాళీవదలుతూ వ్రాయాలని కోరుతున్నాము. కాగితాలకు ఒక వైపునే వ్రాయడం కూడా అవసరం.

—సంపాదకుడు

వనితలకు వినతి

'వనితాలోకం' శీర్షికకు రచనలు పంపగోరేవారు కవరుపైన స్పష్టంగా 'వనితాలోకం శీర్షికకు' అని వ్రాయాలి. లేకపోతే అసంఖ్యాకంగా వచ్చే రచనలలో వనితల వ్యాసాలు విడతీయడం కష్టసాధ్యం.

వనితలు పంపే వ్యాసాలు తగు మాత్రపు పరిమితికి — అంటే అచ్చులో రెండు పేజీలకు మించకుండా ఉండాలి.

వ్రాసే రచనగానీ, చేసే సూచనగాని సమకాలీన సాంఘిక పరిస్థితులకు సంబంధించేదిగా ఉండాలి. ప్రయోజనాత్మకమైన వ్యాసాలకు ప్రాధాన్యంలభిస్తుంది.

కాగితానికి ఒకే వైపున సిరాతో వ్రాసిన రచనలే అంగీకారపాత్రంకాగలవు. డిజైనులు, పంపేవారు అవి పోస్టుకార్డు సైజు డ్రాయింగు పేపరుమీద ఇండియన్ ఇంకులో వ్రాసి పంపవలెను. రచయిత్రుల చిరునామా లేని ఏ రచనా ప్రచురణార్హం కాదు.

రచయితలకు మనవి

కొందరు రచయితలు తమ రచనలతో పాటు కాక, విడిగా స్టాంపులు పంపుతున్నారు. ఈ కారణంగా ప్రచురణార్హంకాని రచనలను త్రిప్పి పంపేందుకు వీలు కలగటంలేదు. రచయితలు ఈ విషయాన్ని గమనించి, రచనలతోపాటు స్టాంపులు పంపితే ఏ ఇబ్బంది ఉండదు. రచనలను త్రిప్పి పంపే విషయమై ఎలాంటి పరిస్థితులలోను ఉత్తర ప్రత్యుత్తరాలకు సావకాశం ఉండదని మనవి చేస్తున్నాం.

రచయితలు, రచనలతో తమ చిరునామా కల కవర్లు (స్టాంపులతో సహా) జతపరిచి పంపితే, ప్రచురణకు స్వీకరించని రచనలను, మరికొంత త్వరలో త్రిప్పి పంపే వీలు ఉంటుంది

ఉత్తరాలు

వైప్రా వంశీయు డయినప్పటికి, ఆయన సమర్థుడయిన సైన్యాధికారిగా ఉంటేనే ఆయనను నియమించి ఉంటారు ఈ ధోరణి, విమర్శలు సైన్యములో ఉన్న అధికార్లలో అసంతృప్తిని కలిగించును

జి వి రమణరావు (చిత్తూరుజిల్లా)

* * *

సందేహం

చిత్రకారుడు బాపూ, కథలు వ్రాసే ముళ్ళపూడి వెంకటరమణ ఒకరేనా ? కాదా ?

సి రంగనాయకమ్మ (కోలవెన్ను)

ఒకరు కాదు.

* * *

కథలు

15—3—61 ఆంధ్రసచిత్ర వారపత్రికలో కథలు చాలా ఆకర్షవంతముగా ఉన్నవి ముఖ్యముగా 'ప్రతిక్రియ' యను కథ చదువుతున్నంత సేపు నా హృదయము కంపించిపోయినది ఇకముందు ఇటువంటి కథలను ప్రోత్సహింప గలరని మనవి రచయితకు మా అభినందనములు.

ఎ చంద్రమోహన్ వీరేశం (కడెం ప్రాజెక్టు)

* * *

సంవత్సరాది సంచికలో శ్రీ ఎస్ జయరామ రెడ్డిగారు వ్రాసిన 'బహుమానం' అన్న కథ ఉత్తమంగా ఉంది రవి చిన్నకుర్రాడైనా దొంగ సొమ్మును ఇంటికి తీసుకెళ్ళక పోలీసులకు అప్పజెప్పి వారిచేత నుంచి "బహుమానం" పొందుతాడు ఒక్కోచోట చదువుచున్నప్పుడు కళ్ళలో నీళ్ళు కూడా నిండినవి రెడ్డిగారికి నా హృదయపూర్వక అభినందనలు

వి ఆర్ శేఖర్ (చేబ్రోలు)

* * *

22—3—61 (సంవత్సరాది సంచిక) ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురించిన 'బహుమానం' అనే కథ చాలా బావుంది ఆ కథను మీరు 'బాల సాహితి' లో ప్రచురించవలసింది రవి వంటి బాలురు ఈ కాలంలో ఉండటం అరుదు రవి యొక్క ధర్మబుద్ధే వారి కుటుంబాన్ని ఉన్నత స్థితికి తెచ్చింది. రచయిత ఎస్. జయరామ రెడ్డిగారికి నా ధన్యవాదాలు.

డి. బదరీనారాయణరావు (రాయచోటి(

* * *

15—3—61 తేది పత్రిక ఒక ప్రత్యేక సంచిక అనుటలో తప్పులేదనుకొంటాను "చిట్టి" కథ హృదయాన్ని హత్తుకుపోతూ చక్కగా ఉంది "పిక్నిక్" చలోక్తులు, సునిసితమైన హాస్యం అద్భుతంగా ఉన్నాయ్

వి. ఎ సత్యమూర్తి (బెంగుళూరు)

* * *

22—3—61 తేదీ సంచికలో గోవిందరాజు శ్యామసుందర్‌గారు వ్రాసిన వెన్నెల కథ బాగున్నది. రుక్మిణి డాక్టరై, బుద్ధితెలియని పిల్లలను కాపాడుచూ తన సర్వస్వమును పోగొట్టుకున్న బావ జీవితమును మరల చిగిరింపచేసినది ఆమె ఉదారగుణం, డాక్టర్ల ప్రేమ, స్త్రీల మాతృత్వము! వనితల మృదు మధుర స్వభావానికి వన్నెతెచ్చినవి

ఎ నాగమణి (విశాఖపట్టణము)

శ్రీ గోవిందరాజు శ్యామసుందర్ ఈ కథ ప్రచురణకు 15 రోజులు ముందు మరణించారని తెల్పడానికి చింతిస్తున్నాం

* * *

ఎంతో ఆసక్తిగా ఎదురుచూచిన 'ఉగాది పత్రిక'ను చూచి అత్యానందము పొందాను ఈ వారము కథలన్నీ చాలా బాగున్నాయి కథలన్నిటికన్న సినీతార శ్రీమతి భానుమతిగారు 'వ్రాసిన పెద్ద ఆకారాలు, చిన్న వికారాలు' బాగుంది ఆ ఒక్క కథే పత్రిక విలువ చేస్తుంది

ఎ పద్మావతి (గుడియాత్తం(

* * *

మీరు ఈ మధ్య పత్రికలో 'ఉత్తరాలు' తగ్గించేశారు కథలపై పాఠకులుపంపే అభిప్రాయాలు ప్రచురించకపోవటం విచారకరం ఈ వారం (22—3—61) తేదీ పత్రికలో లెక్కకు నాలుగు ఉత్తరాలే ప్రచురించారు అసలు కథలపై ఎవరి అభిప్రాయాలు లేనేలేవు రచయితలకూ, పాఠకులకూ మధ్య 'వంతెన' వంటిది ఈ ఉత్తరాల శీర్షిక. 'రచయిత'లు పాఠకుల అభిప్రాయాలు తెలుసుకోవటానికి, పాఠకులు తమ అభిప్రాయాలు తెలియచేయటానికి ఈ శీర్షిక యెంతో సహకరిస్తుంది. కావున మీరు దయయుంచి దీనికి యిటుపైని కనీసం రెండు పుటలయినా కేటాయించాలని కోరుతున్నాను

వక్కలంక రామారావ్ (అయినవిల్లి) ★

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 30

5-4-61
బుధవారం

ప్లవసంవత్సర చైత్ర బహుళ చవితి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి,
మదరాసు-1.

విషయానుక్రమణిక

ముఖచిత్రం: టి. బి. ఎస్. వారి
"పెండ్లిపిలుపు"లో దేవిక.

ఉత్తరాలు	2
కార్టూన్	6
కథకానికథ	7
స్మితనయన	8
ఇటలీలో ఒకవారం	11
న్యూఢిల్లీ లేఖ	13
భూప్రదక్షిణం	14
ప్రత్యక్షదైవం	17
పోయిన పన్నీరుబుడ్డి	24
రాశిఫలాలు	30
రాగోదయం	32
మనమూ, మన దేహస్థితి	38
వనితాలోకం	40
వనితావాణి	45
ప్రాచీనఆంధ్ర వాస్తువిశేషము	46
లక్ష్మీప్రసన్నం	48
హరివంశము	52
సినిమా	55
గళ్ళనుడికట్టు	63
పొట్టికథలు	64

రచయితలకు విజ్ఞప్తి

"ఆంధ్ర సచిత్ర వారపత్రిక" ప్రతి సంచికను సర్వాంగసుందరంగా అలంకరించి పాఠకులకు అందజేయాలని మా సంకల్పం. ఇందుకు రచయితల సంపూర్ణ సహకారం అర్థిస్తున్నాం. రచయితలు తమ కథానికలను, వ్యాసాలను, ఇతర రచనలను పంపేటప్పుడు "సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, మద్రాసు-1" అని స్పష్టంగా వ్రాయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

సంపాదకుడు.

వచ్చేవారం...

భామిని - బ్రహ్మచారి.

ఆశ్చర్యం - ఆనందం.

—కథలు.

ఋషికన్య - బాలసాహితి.


పార్లమెంటు
ఉపనాయకత్వానికి
శాస్త్రి, మొరార్జీ
తులాభారం
'వైద్యకళాశాలల్లో స్త్రీలకు
ఇతోధికావకాశాలు'- పి.వి.జి. రాజు
సిఫార్సు
అతనికంటె ఘనుడు
ఆచంట మల్లన-
వర్తకులు
సామాన్యుడిపై దారి దోపిడీ

కథ కాని కథ

ఫుల్ స్టాప్
(మొదటి బహుమతి రు. 10 లు)

మేము హైస్కూలులో ఐదవఫారం చదువు కుంటున్న రోజులవి మాకు అందరు టీచర్లలోకీ తెలుగు మాష్టారుతోటే చనువెక్కువ. ఆయనెప్పు డప్పుడు మంచి మనోరంజకమైన కథలు చెబుతూం టారు గాబట్టి తెలుగు క్లాసంటే మాకు చాల ఉత్సా హం. దాదాపు ప్రతి తెలుగు క్లాసులోనూ ఆయన్ని పాఠం ఆపేసి ఏదైనా మంచి కథ చెప్పమని ప్రతి మాలేవాళ్ళం అయితే ఆయన "పరీక్షలు దగ్గిరికొస్తు న్నాయ్. ముందు పాఠాలు జరపాలి" అని మంద లిస్తూ ఒక చట్టాన కథలు చెప్పేవారుకారు. కానీ ఓరోజు మా పోరు సహించలేక ఆయన మహా భారతం లోంచి ఓకథ చెప్పటం ప్రారంభించారు ఆ కథ విన డానికి ఉత్సాహంతో వెనక బెంచీలవాళ్ళు వాళ్ళ బెంచి లను ముందుకి జరుపుకోవడంలో కొంత అలజడి కలి గింది. ఆ శబ్దానికి మా తెలుగు మాష్టారు ఉగ్రుడై, బెత్తం చూపెడుతూ "ఒరేయ్ మీరు నిశ్శబ్దంగా వింటే సరి. ఏమాత్రం గోల చేసినా సరే నాకథకి అమాంతంగా 'ఫుల్‌స్టాప్' పెట్టేస్తాను తెలిసిందా" అని బెదిరించారు వెంటనే వెనకబెంచీలోంచి బలరాం అనే అబ్బాయి "ఫరవాలేదుసార్ నా దగ్గర రబ్బ రుంది చెరిపెయ్యొచ్చు" అని అరిచాడు మేష్టారితో సహా క్లాసంతా గొల్లు మంది.

ఎ. వేణుగోపాలరెడ్డి (బొంబాయి)

* * *

జోడుతెచ్చిన తంటారు
(రెండవ బహుమతి రు. 5 లు)

దసరాల్లో నేను మా చిన్నన్నయ్య మా వదినెకు జోళ్ళు కొనడానికి షాపుకి వెళ్ళేము షాపులో చాలా హడావిడిగావుంది. మేము లోపలికివెళ్ళి కూర్చున్నాక మా దగ్గిరికి కొన్ని మోడల్సు జోళ్ళు పడవేసినారు వాటిలో ఒక జోడు మడవ పట్టుకొని షాపు యజ మాని దగ్గరకు అడగటానికి వెడుతూ, 'ఇదే మోడ ల్లో పెద్దది లేదా?' అని అడుగుదామనుకొని మా అన్నయ్య వెళ్తున్న పోజు చూసి యజ మాని భయపడుతూ, "ఏమిటండీ? ఏమిటండీ అసలు? ఏమిటి?" అంటూ వెనక్కి వెళ్తున్నాడు షాపులోనివారంతా నిర్ఘాంతపోయి చూస్తునారు మా అన్నయ్య యజమాని దగ్గరకు వెళ్ళి, "ఈ మోడ ల్లో దీనికంటె పెద్దదిలేదా?" అని అడిగేడు. ఇది చూసి అంతవరకు నిర్ఘాంతపోయి చూసినవారు అంతా ఒక్కసారి నవ్వేశారు తరువాత నేను మా అన్నయ్య మా వదిన వాళ్ళతోపాటు శృతి కలిపాము.

రావూరి వెంకట సుబ్బారావు
(రాజమండ్రి)

* * *

పోలిక
(రెండవ బహుమతి రు. 5 లు)

ఒక రోజున మా లెక్చరరుగారు చాల ఆలస్యముగా క్లాసుకు వచ్చారు ఆయన వచ్చేటప్పటికీ చాలమంది విద్యార్థులు క్లాసు లేదనుకొని వెళ్ళిపోయారు ఆయన వచ్చుటచూసి కొంతమంది తిరిగి వచ్చారు ఆయన వచ్చిన తరువాత ఇలా మాట్లాడటం మొదలుపెట్టారు. "సామాన్యముగా రైలుబండి లేటుగా వస్తే ప్రయాణికులు దాని కొరకు వేచిఉండ వలసినదేకదా! ప్రయాణం ప్రయాణికుల అవసరంకాని రైలుబండిదేమికాదు ఒకవేళ లేటుగా వచ్చినపుడు ప్రయాణీకులు లేకపోయినా ఆగదు". దీని అర్థమేమి టంటే తనను రైలుగాను, విద్యార్థులను ప్రయాణి కులుగాను పోల్చారన్నమాట. ఆరోజు విద్యార్థులు ఏమి మాట్లాడలేదు రెండో రోజు కూడా ఆయన లేటు గానే వచ్చారు ఆయన వచ్చేటప్పటికీ బోర్డుమీద ఇలా వ్రాసి వుంది "కాలేజీ ఆఫీసు రూమ్‌నుండి, క్లాస్ రూమ్‌కు వచ్చే రైలుబండి ఈరోజు 10 ని. లేటుగా వచ్చును ప్రయాణీకులందరు వేచివుండవలయునని ప్రార్థన.

ముద్దుకూరి విజయకుమార్
(జబ్బల్‌పూర్)

* * *

నాకు 'ద' రాదు
(రెండవ బహుమతి రు. 5 లు)

నా శిష్యుడు ఒక 'బుడుగు' ఉన్నాడు చిన్నవాడి వాడికి అన్ని అక్షరాలు నేర్పించాను కాని 'ణ' వ్రాయ టం వాడికి ఇంతవరకు చేతకాలేదు ఎన్నిసార్లు హెచ్చ రించినా, బెదరించినా ఫలితము శూన్యమయింది.

మొన్న ఆంధ్ర అసోసియేషన్ సమావేశం ఇచట (నాగపూరు) జరిగింది. వివిధ ప్రాంతాలకుచెంది, నాగ పూరులో నివసిస్తున్న ఆంధ్రులంతా సమావేశానికి వచ్చినారు. అందులో ఒకామె (మద్రాసు అనుకుం టాను) అరవ తెలుగులో నాకు ద రాదు నాకుద తెలియదు అంటున్నది. నాతోనేఉన్న 'బుడుగు' శిష్యుడు "గురూజీ నాకు 'ణ' రాకపోతే అంతగా దండించారే, ఆమెకేమో 'ద' తెలియదుట రాదుటా పెద్దవాళ్ళకే సులభమైన 'ద' రాకపోతే, పిల్లవాడికి కష్టమైన (అ)ణ ఎలా వస్తుంది" అన్నాడు. ఏం సమాధానం చెప్పాలో తెలియక, మనసులోనే చిరు నవ్వు నవ్వుకున్నాను

కె. రామకృష్ణారెడ్డి (నాగపూర్)

* * *

అన్నమాట
(రెండవ బహుమతి రు. 5 లు)

అది మా తెలుగు లెక్చరరుగారి క్లాసు. ఆనా పాఠము జోరుగా సాగుతోంది మా ముందర సీటులో ఉన్న నీరజ పాఠము అతిశ్రద్ధతో వింటూ మాటి మాటికీ ఏదో నోట్సులో వ్రాసుకొంటోంది మా లెక్చరరుగారు నీరజవైపే ఎక్కువగా చూస్తూ పాఠము చెప్పుతున్నారు. ఇంకా గంట కొట్టుటకు ఐదు నిమిషములు ఉండగా పాఠము చెప్పుట పూర్తి అయినది. ఆమె నీరజను అనుసరిస్తూ "చూడండమ్మా మీరందరు పాఠము చెప్పునపుడు హరికథలాగ వినకుండ అప్పుడప్పుడు ముఖ్యమైన పాయింట్స్‌ను నోట్ చేసుకోవలెను నీరజతప్ప మిగతా వారందరు పుస్తకాలను మూసి కూర్చున్నారు ఏ దమ్మా నీరజ నీవు రాసిన నోట్సు ఇలా ఇవ్వు" అన్నారు. అంతే నీరజ ముఖము అనుకోకుండ ఎర్రగామారి నది. లెక్చరరుగారే లేచి నీరజ పుస్తకమును చూచు టకు ఆమె వద్దకు వెళ్ళారు ఆమె నోట్సును చూచి లెక్చరరు తెల్లబోయారు. ఇంతలో గంట శబ్దము టంగ్‌మని వినిపించింది. "నీరజ! నీవు మంచిదానవ నుకొన్నాను. ఇంత కొంటెపిల్ల వనుకోలేదు. ఇకా మర్యాదగా వినటంనేర్చుకో" అని చెప్పి వెళ్ళిపోయినారు.

ఈ సంభాషణ విన్న మేమందరము అసలు సంగతి తెలుసుకోవలయునని నీరజ వద్దకు వెళ్ళి ఆమె నోట్సు చూచాము అందులో నాలుగు పేజీల "అన్నమాట"లు వ్రాసి ఉన్నది. అప్పుడర్థమయింది అసలు సంగతి. మా లెక్చరరు పాఠము చెప్పు నపుడు ఆమె మాటి మాటికి అన్న 'అన్నమాటల'ను నోట్ చేసుకొన్నదని. వెంటనే మేమందరం పక్కు మని నవ్వేశాము.

సి. కె. రమాదేవి (కడప)

★

స్మితనయన

అనుకోకుండా వచ్చిపడిన ఆదివారం మీద అంతకంతకు విసుగెక్కువవుతున్నది రామారావుకి ఉద్యోగంలో చేరిన కొత్తలో ఆదివారం ఎప్పుడొస్తుందాఅని ఆతురపడేవాడు బుధవారం కూడా ఆదివారమయితే ఎంత బావుండుననుకునేవాడు ఈనాడుఆదివారం కూడా బుధవారమయితే వెంకటేశ్వరస్వామికి జుట్టు సమర్పిద్దామనుకుంటున్నాడు జుట్టు మీద రామారావుకున్న ప్రేమ ఇంతా అంతా కాదు. అనుదినం దాని అలంకరణకోసం అరగంటయినావ్యయంకాకుండాఉండేఆరోజు జరిపోయి నట్టుండేది శోభనం పెళ్ళికూతురికి తల్లి మొగ్గలజడ కుట్టినట్టు సినా అంత సేపు పట్టేదు ఈ గుప్పెడు వెంట్రుకలా దువ్వ డా నికి ఈ యునకు ఇంత కావలసి వస్తోంది. ఇంట్లోనూ, బైటా కూడా ఈ విధమ్మైనవరిహాసాలు వినవస్తున్నా పట్టించుకోకుండా లేకలేక కలిగిన రామచంద్రమూర్తిని చూసుకునే దశరథమహారాజులా జుట్టుమీద మమకారం పెంచుకుంటున్న రామారావు ఆదివారాన్ని మరోవారం చెయ్యగలిగిన దేవుడంటూ ఉంటేవాడికి జుత్తు ఇచ్చేయడానికి సిద్ధపడుతున్నాడు

ఇంతకూ తన జుట్టుమీద తన కింత యిది ఎందుకు కలిగింది అని కూర్చుని తాపీగా ఆలోచించడం మొదలుపెట్టాడు ఈ ఆదివారం

అసలీ ఆదివారంనాడే అతని కింత వైరాగ్యం పుట్టింది జుట్టుమీద ఒకానొక నిశీథంలో సంసారంమీద, సామ్రాజ్యంమీద విరక్తిపుట్టి, శ్రీమతినీ, ఆమె పొత్తిళ్ళలో పడుకున్న పసి శిశువునూ విడిచిపోయి అశ్వత్థవృక్షంకింద ఆసీనుడైన బుద్ధభగవానునివలె తన పందిరిమంచం మధ్య బైఠాయించాడు, రామారావు.

* * *

గడచిన ఆదివారం ... ఉదయం లేస్తూనే భార్య అభ్యంగనస్నానం చేయించి, ఆమె కూడా చేసి పిచ్చాపాటీ మాట్లాడుతూ, పెళ్ళినాటి కబుర్లతో గిలిగింతలు పెడుతూ, ఆమె పరవశిస్తూ తనను పరవశింపజేస్తూ, పదకొండయ్యేసరికి, పెళ్ళినాటివలెనే ఒక్క కంచంపెట్టి దాని కెదురుగా ఓ పీటవేసి, ఆ పీటకు ఎడమవైపు ఓ పీటవేసి వచ్చి కూర్చోమంది.

గోడవారపీట అలానే విడిచేసి ఇవతలపీటమీద తనుకూర్చున్నాడు. మంచినీళ్ళు పెడుతున్న ఆమెతలయెత్తి చూసి—

"బాగావేఉంది మీ వరస....తండ్రి కాబోతున్నారుకనక పుట్టబోయే అమ్మాయికి మీ కుడిప్రక్క కాళీ వదలడం మంచిదే కాని . .. నే నింక అమ్మాయిని కానుగా . .అని నవ్వింది.



కుమారి కళ్యాణి

ఆమె నవ్వుతుంటే, అతడు కన్నులరమోడ్చి మహా తపస్విలా చూశాడు. అది మేనకను చూసే విశ్వామిత్రుడి చూపు కాదు. మరేమిటో!!

ఆమె నవ్వుతుంది.

అందరూ నవ్వుతారు.

నవ్వడమనేది అందరికీ చేతనైన కళ కాదు. కొందరి నవ్వుశబ్దాన్ని పట్టికాని గ్రహించలేము. కొందరి నవ్వువల్ల కలిగే శబ్దం అది నవ్వులా అనిపించనివ్వదు. అంతేకాదు— వారి ముఖం చూసి వాళ్ళు నవ్వుతున్నారనిపించదు. వాతావరణాన్ని బట్టి, పరిసరాలలోని ఇతరుల ముఖలక్షణాలనుబట్టి వారు నవ్వుతున్నారని అనుకోవాలి.

కాని—

ఆమె నవ్వు అలాంటిది కాదు.

శబ్దం లేకుండా నవ్వుతుంది.

పెదవి మెదలకుండా నవ్వుతుంది.

నవ్వుతూన్నప్పుడు ఆమె కళ్ళు చూడాలి.

ఆ కళ్ళు నవ్వుతున్నాయనిపిస్తుంది.

పెళ్ళిచూపులకు వెళ్ళిననాడు ఆ నవ్వుతూన్న కళ్ళతో తన ఆలోచనలకు కళ్ళెం వేసింది.

తన భ్రమకాని ఆమెఎప్పుడూ నవ్వుతూనే ఉంటుంది. తనకు ఇష్టంలేనివని జరుగుతూంటే మాత్రం శబ్దంవెలువడే నవ్వు నవ్వుతుంది. అదికొంచెం కలవరపరుస్తుంది తనను. ఆ నవ్వును ఇతరులు అర్థం చేసుకోలేరు. శబ్దంపుట్టేటప్పుడు నవ్వే నవ్వులో కళ్ళుమౌనం వహిస్తాయామెకు.



ఈ నాడామె కళ్ళతో నవ్వుతోంది.

ఆ కళ్ళలో ఎంత గర్వం....

అది కూడా తనవంటి మూర్తిని మరొక దానివిగా ప్రపంచానికి త్వరలో అందివ్వబోతున్నాననే గర్వం....

ఆమె నవ్వుతూంటే తను కదలకుండా కన్నులరమోడ్చి మహా తపస్విలా చూశాడు. అది మేనకను చూసే విశ్వామిత్రుడి చూపుకాదు. శివధనస్సు విరిచిన వేళ అంతిపురి మేడమీదనుండి వినిపించిన కిలకిలారవాల మధ్య కనిపించిన కలకలలాడే కన్నెసీతవైపు రాముడు చూసిన చూపు—అనుకున్నాడతను.

"చాల్లెండి....అలా చూస్తూ ఎప్పుడో నన్నుపరమాన్నంలా జుర్రేసేటట్టున్నారు..... అని నవ్వి రెక్కపుచ్చుకులేవదీసి పక్కపీటమీదకు నడిపింది. చూపు కదల్చకుండా తను పీట మారాడు. తను మారలేదు. ఆమె మార్చింది. అలా చూస్తూనే ఉన్నాడు.

"ఏమిటండీ... నాకసలే ఆయాసంగా ఉంది. ఏదో ముణిగిపోయినట్టు లోపల ఊరికే కదిలిపోతోంది ఈ పిల్ల" అని రెండు కాళ్ళూ జాపుకు కూర్చుంది. అప్రయత్నంగా ఆమె చెయ్యి ఉదరానికి చేరబడింది.

"ఏం....డాక్టర్ని పిలవనా"' అని గుబగుబలాడిపోయాడు.

ఆమె నవ్వుతూ తన వక్షంమీద నున్న తల పైకెత్తి, ఓరగా చూసి నవ్వి, ముక్కున వేలు వేసుకుంది.

చెమ్మగిల్లబోయే తన కన్నులు కలువలయాయి. రెండు మూడు క్షణాలలో ఆమె తాపీగా సర్దుకుని "ఇంత అమాయకులు కదా మీరు. ఆఫీసులో అందరిమీద ఎలా అధికారం చేస్తున్నారండీ.....రేపు నేను వెడితే ఎలా ఉంటారు." అని వర్ణన ప్రారంభించింది.

"హా....మన సంగతి నీకేం తెలుసు" అని పీటకు అటూ, ఇటూ ఊగి, ఆమె బుగ్గ పట్టుకుని "అయితే

మొన్న రేపేనా ప్రయాణం ?"

"రేపు కాకపోతే ఎల్లుండి....అన్నయ్యకో నాన్నకో తీరుబడి కాగానే వచ్చి తీసికెడతారుకదా....లేకపోతే మీరు పోస్తారా యేమిటి పురుడు" అని అరమోడ్పు కన్నులతో నవ్వింది.

"నిన్ను పంపదలుచుకోలేదు. నేనేపోస్తాను పురుడు. ఒక్క క్షణం నేను నిన్ను విడిచి ఉండలేను....ఊఁ......ఏమైనా సరే"

"సరేలెండి.....అది తరవాయి విషయం....ముందు భోజనం చేయండి. నా కంత హితవుగా లేదు కానీ కాకరకాయపులుసు పచ్చడి ముద్దలు రెండు పెట్టండి. కాస్త వారూ అన్నం దిగుతుం

దేమో చూస్తాను" అని అన్నం కలిపింది.

"ఇదిగో అమ్మాయ్...ఇదే చెప్పడం నీకు....మీ అన్నయ్య వచ్చినా, మీ నాన్న వచ్చినా ఆ ప్రస్తావన నాముందు రానివ్వకు. నువ్వే చెప్పు...ఏమయినా సరే మా ఆయన నన్ను విడిచి ఉండరనీ, పుట్టింటికి పంపరనీ గట్టిగా చెప్పెయ్యి."

"అలాగేలెండి. మీ చేతుల్లో పెట్టాక మీ ఇష్టం

వచ్చినట్టుండాలె కానీ......"

"అదిగో నీకు కోపం వస్తూన్నట్టుంది."

అని చిబుకం పైకెత్తేసరికి ఆమె నవ్వుతూ—

"కోపమూలేదు.....ఏమీ లేదు....పువ్వుల్లో పెట్టి పువ్వుల్లా చూసుకునే మొగుడిమీద కోపతాపాలు ప్రదర్శించే తెలివి నా కివ్వలేదు పరమేశ్వరుడు."

అన్నప్పు డావిడ మనసుతో ప్రక్కవాటాలోని తాలూకా ఆఫీసు గుమాస్తా సంసారం మసలుతోం దని గ్రహించాడు.

"కానీ.....ఒక్క విషయం...సాధారణంగా కన్న వారికి తమ కూతురు పురుడు తమ యింట్లోనే పొయ్యాలని ఉంటుంది. అందులో మొదటిసారి....అందుకని ఈ ఒక్కసారికీ..." అని నవ్వుతూ రెండు కాకరకాయ ముక్కలు గింజలతో సహా నోట్లో పెట్టింది.

ఆమె మాటల చేదుకంటె ఆ ముక్కలే నయ మనిపించినట్లున్నాయి. కిమన్నాస్తిగా మింగేశాడు.

"అయితే తప్పదంటావ్?"

"తప్పదనికాదు...తప్పితే 'తప్పు' అనిపించు కుంటుంది."

మరో పచ్చడి ముద్ద అందిచ్చింది.

తెలియకుండా అదీ మింగేశాడు.

"ఏమో మరి....నువ్వు వారం రోజుల్లో తిరిగి వచ్చేయాలి" అని అనక్తిగా చూశాడు.

ఈసారి శబ్దం కాకుండా నవ్వలేకపోయింది. రెండు మూడు క్షణాలు నవ్వి—

"వారం రోజు లెందుకూ.....సాయంత్రానికి నాన్న వస్తాడా, నిన్నటి ఉత్తరం ప్రకారం.....రేపు ఉదయం ప్రయాణం.....మళ్ళీ శనివారం సాయంత్రానికి వచ్చేస్తాను. ఏం." అని నవ్వింది.

"మవ్వు నవ్వుతున్నావు" అన్నాడు చంటి పిల్లలా ఋంగమూతి పెట్టి.

"నవ్వకుండా ఏం చెయ్యను. తొమ్మిదో నెలలో పురిటికి పుట్టింటికివెళ్ళే భార్యను వారం రోజుల్లో తిరిగి రమ్మనే ఆఫీసర్ గారిని చూస్తే నవ్వురాదూ" అని కొరగాచూసింది.

"పోనీ ఎన్నాళ్ళుంటావో చెప్పు"

ప్రబతిమాలే ధోరణిలో పడ్డాడు.

"అసలు నేను వెళ్ళను."

అని చెయ్యి కంచంలో విదలించి పక్కకు తిరిగేసింది.

"హమ్మయ్యో .... అదంతా కోపమే ..అదికాదే ఎన్నాళ్ళుంటావో చెపితే...."

"చెపితే" అని వెక్కిరించే మూతిపెట్టాక ఆమె కోపాన్ని అభినయిస్తూన్నదని గ్రహించాడు.

"అసలు నాకు తెలీదు కాదుటే" అమాయకంగా అడిగాడు.

"నాకూ తెలీదు"

"చెప్పవా" అని చిబుకం పుచ్చుకులాలవగా....

"ఏం చెప్పనూ....వెళ్ళాలా....వెళ్ళాక పురుడు రావాలా? అదయాక పిల్లకు మూడోనెల రావాలా....కాదూ కూడదంటే అయిదోనెలవరకూ అయినా ఉండాలా?" అని ఫకాల్న నవ్వేసింది.

* * *

అయిదు నెలలు....ఇరవై ఆదివారాలపై మాట.. హమ్మయ్యో అని మంచంమీద ఒరిగి నిద్రకు యత్నిస్తున్నాడు రామారావు. ★



రోమ్ నగరంలో ఉన్న "ట్రివి ఫౌన్‌టెన్" ఈ జలయంత్రంలో రాగి నాణ్యములు వేస్తే మళ్లీ రోమ్‌కు వస్తారని నమ్మకం

[ఈ వ్యాసరచయిత ఇటలీ ప్రభుత్వం అతిథిగా ఏడు రోజులు ఇటలీ దేశాన్ని పర్యటించారు. కార్యక్రమం ఇటాలియన్ విమానపు సర్వీస్, "అలిటాలియా" ద్వారా ఏర్పరచారు. శ్రీ సుబ్బయ్యగారు వారి సతీమణితోబాటుచేసిన ఈ 'యాత్రను' ఈ వ్యాసంలో క్లుప్తంగా వర్ణించారు.]

ఇటలీలో ఒకవారం

రోమునగరం జనాభా 20 లక్షలు మొదటి రోజు రాత్రి, రోములో, ఉద్దీపిత జలయంత్రాలు (Illuminated fountains) చూపించినారు ట్రివి అనే ఫౌంటెన్‌లో రాగినాణ్యములు వేస్తే, తిరిగి రోముకు మరల వస్తారని నమ్మకముచేత, రాగినాణ్యములు జలయంత్రములలో వేసెదరు. "త్రీకాయిన్స ఇన్ ఎ ఫౌంటెన్" (Three coins in a fouutain) సినిమాలో చూపిన జలయంత్రము, యీ ట్రివి ఫౌంటెన్ రాత్రిపూట విద్యుద్దీపములతో అలంకరింపబడియున్న, ప్రాచీన, శిథిల సంపద, కట్టడము లన్నియు చూపినారు చివరకు, ఆరాత్రి "ఫ్లోరియా" రంగస్థలములో, ఒక నాటకము చూపినారు

రెండవరోజు పగలు, బోర్గెస్ మ్యూజియమ్ చూచినాము. దానిదగ్గరగావున్న పార్కులో నీటితోనడిచే గడియారమున్నది. ఇది సరియైన టైమును చూపును అక్కడ నుంచి, వాటికన్ సిటీయున్నూ, దాని ప్రక్కనయున్న, సెంట పీటరు చర్చియున్నూ, కొలానాస్క్వేర్, పాప్లర్ స్క్వేర్, కొలీసియమ్, విక్టర్ ఇమాన్యుయల్ II మాన్యుమెంటు వగైరాలు చూపించినారు

వాటికన్‌సిటీ, రోమన్ కాథోలిక్, మతాధికారి పోపురాజధాని సెంటుపీటర్స చర్చి, అనే విఖ్యాత క్రైస్తవాలయం ఉన్నది.

సి. వెంకటసుబ్బయ్య

అక్కడ విగ్రహం, కాలిని, చేత్తో తాకిన తాము తరిస్తామనే నమ్మకం ఇటాలియన్లకు ఉన్నది అలా రాయగా, రాయగా, పాదము సగం అరిగిపోయింది ఇక్కడ ఒక నల్లని చలువరాతి తొట్టెలో, పవిత్రజలం వుంచుతారు. శివాలయంలో పాదతీర్థం శిరస్సున జల్లుకున్నట్లే, యీ పవిత్రజలాన్ని, నెత్తిన, కళ్లమీద, చల్లుకుంటారు ఈ పీటర్సు చర్చి లోపల కట్టడములు, పైకప్పు చాలా బాగుగాయున్నది.

కొలీసియమ్

ఈ నగరంలోని "కొలీసియమ్" అనే పురాతన క్రీడారంగమున్నది. ఇక్కడ పాతకాలములో జరిగిన కేళదిన క్రీడోత్సవములలో, అయిదు వేల వన్యమృగాలను సంహరించేవారట. ఈ క్రీడారంగము వివిధ శిల్ప, సాంప్రదాయములలో, నిలసిల్లే పురాతన కట్టడంగానే మిగిలిపోయినది దీనికి ఏడు అంతస్తులు కలవు. దీని ఎత్తు 157 అడుగులున్నది. ఇక్కడ యాభైవేల ప్రేక్షకులు, కూర్చొని, క్రీడలను చూచేవారట.

ఇటలీలో, విక్టర్ ఇమాన్యుయల్ కాలములో, విదేశీ పరిపాలన తొలగిపోయింది. ఇటలీ స్వాతంత్ర్యం పొందింది. ఆ చిహ్నాన్ని, స్మరించటానికి, విక్టర్ ఇమాన్యుయల్ II మాన్యుమెంటు 1885/1911 సంవత్సరములలో కట్టినారు ఈ స్మారక మందిరంమీద కలపై అడుగుల ఎత్తున, ఇమాన్యుయల్ చక్రవర్తి కాంస్యవిగ్రహం వున్నది. ఇందులో అన్ని సంప్రదాయాల, శిల్ప విన్యాసాలు, అజాతయోధుల ప్రతిభా విశేషాలు క్రోడీకరించియున్నవి. దీని ప్రక్కనే, ఇటలీ, నియంత, ముస్సోలినీ, అధికారనివాసం "ప్లాజా, వెనిజా" వుంది దీనిని ప్రస్తుతం, అంతర్జాతీయ సమావేశాలకు, కళాప్రదర్శనాలకు వుపయోగిస్తారు.

"ఫ్లోరెన్స నగరం"

మూడవరోజు వుదయం, మమ్ములను రైల్లో నాలుగుగంటలలో ఫ్లోరెన్సుకు చేర్చినారు. ఇక్కడ నాలుగులక్షల ప్రజలున్నారు. ఇక్కడ వున్న రెండు పూటలలో, డోమా స్క్వేర్ లోయున్న, కెథీడ్రల్, కాంతాచర్చి అందమైన పిట్టీపాలస్, యుఫీజి ఆర్టుగ్యాలరీ మాకు చూపినారు. ఇదిచాలా బాగాయున్నవి ఇక్కడవున్న ఆర్నోనది, పాతవంతెనమీద, కొందటి అంతస్తులో ప్రజలు నివసిస్తున్నారు. దీనిని, రాకపోకల సదుపాయంగా చరిత్ర ప్రసిద్ధిలైననే, రాకపోకలున్నవి. నాల్గవరోజు మధ్యాహ్నం రెండు

ఇటలీలో ఒకవారం

గంటలకు, బయలుదేరి, వెన్నిస్ నగరమునకు సాయంకాలము ఆరుగంటలకు చేరినాము

"వెన్నిస్"

అయిదవరోజు, వెన్నిస్ నగరము చూచినాము. చుట్టుపట్ల, మొత్తం 1½ లక్షల ప్రజలు నివసించుచున్నారు. వెన్నిసు నగరము, సముద్ర మధ్యములో కట్టబడియున్నది. పెద్ద కొయ్య స్తంభములుపాతి, దానిపైన ఇళ్లు, కాలిబాట్లు కట్టినారు. మోటార్లు రాకపోకలకు వీలులేదు. కార్లలో వచ్చే యాత్రికులు, తమ కార్లను అపుకోడానికి, నగరముఖంలో పెద్ద కొట్లున్నట్లే, ఏడంతస్తుల భవనము యున్నది. ఊరినిండ కాలువలు, మనుష్యులు, సామానులు, "గండోల"లనే చిన్న పడవలలో చేరవేసెదరు నీటి కాలువలు, షుమారు 30 అడుగుల వెడల్పు, లోతు, కొటులో 8 అడుగులు, ఆటులో 4 అడుగులు యుండును ప్రతి ఆరు నెలల కొకసారి, మిషనుల సహాయముతో పూడిక తీసెదరు. ఇక్కడ వున్న ప్లాజాస్క్వేర్ లో, ఆర్టుగ్యాలరీ, రాజభవనము, చర్చి గలవు ఇక్కడనే, 500 అడుగుల ఎత్తుగాయున్న "ఏంజల్" టవర్ యున్నది. ఇక్కడనే, పెద్దగడియారము, సాలార్ జంగు మ్యూజియమ్‌లో ఉన్న గడియారంమాదిరి, వెలుపలయున్న పుత్తడి మనుష్యులు, స్ప్రింగుల ద్వారా, గంటలు కొట్టెదరు. ఇక్కడ గుంపులు, గుంపులు పావురాళ్ళు, తిరుగుచుండును ఈ నగరములో, గాజాతో చాలారకముల గాజు వస్తువులు, నగలు, బొమ్మలు, అందముగా చేయుచున్నారు ఇక్కడ కట్టడములలో, కొన్ని, అక్కడక్కడ వందసంవత్సరములకు ఒక అంగుళము కుంగుచున్నవి ఈ పట్టణము చూచుటకు, విదేశీయాత్రికులు విస్తారముగా వచ్చెదరు ఇక్కడనుంచి, యూమ మైళ్ళదూరములోయున్న, "లీడో" (Ledo) అనే ద్వీపము చాలా రమ్యముగాయుండును ఇక్కడ ప్రయాణసౌకర్యములు, అనగా ట్రాములు, బస్సులు, కార్లు యున్నవి. సముద్రపు బీచి మన మద్రాసుబీచివలె, ప్రశాంతముగ, స్నానాలగదుల సౌకర్యాలతో, కట్టబడియున్నది జూన్, జూలై, ఆగస్టు నెలల్లో ఇక్కడకు, చాలామంది యాత్రికులు విశ్రాంతికొరకు వచ్చెదరు

ఆరవరోజున, నాలుగు గంటలు, ప్రయాణంచేసి, మధ్యాహ్నంకు మిలాన్‌కు చేరినాము అక్కడ 33 అంతస్తులుగల, రబ్బరు కంపెనీ బిల్డింగుయున్నూ, నగరమధ్యలో యున్న పెద్ద చర్చియున్నూ, చాలా బాగావున్నవి ఈ పట్టణము, వర్తక, వ్యాపారములలో, ఇటలీదేశములో పెద్దది. ఇక్కడనుంచి, రోముకు పోవురైలు "సితారా" గంటకు 80 మైళ్ల వేగముగా పోవును

"స్ట్రెస్ సరస్సు"

ఏడవరోజున, నలుబది మైళ్లదూరములో యున్న, "స్ట్రెస్" సరస్సునకు వెళ్లినాము. ఆ సరస్సు 6 మైళ్లు వెడల్పు, 40 మైళ్లు పొడవు గలదు. ఈ సరస్సులో, చాల చిన్న ద్వీపములు కలవు. "బోనె" (Bonne) ద్వీపములో రాజభవనములో యున్న ఆర్టు గ్యాలరీ శిల్పములు, తోట, బాగాయున్నవి. మేము, బస్సుతో సహా, ఆ సరస్సుదాటి "కోమా" ("Coma") సరస్సుకు వెళ్లినాము. అది చుట్టూ కొండలమధ్యలో యున్నది. కొండపైనుంచి చూస్తే "నైనిటాల్" "కొడైకెనాల్" మాదిరియున్నది. కోమానుంచి మిలాన్‌వచ్చుదారిని, అనుకోని, రెండుమైళ్ళ పొడవున, స్విస్ (Swiss) వారి హాలి మేరకలదు. ఒకదారి మాత్రం, వదలినారు. మిగతాది, ముళ్లతీగలచేత కట్టియున్నది.


ఎనిమిదోరోజు, వుదయం పదిగంటలకు, ఇటలీ గవర్నమెంటువారి ఆధిపత్యమున జరిగిన యాత్ర ముగిసినది. తిరిగి, బొంబాయికి, వారి విమానముమీద వెళ్లవచ్చును. లేదా, ఒకసంవత్సరంలోగా, వారి విమానముమీదనే, ఇటలీనుంచి బొంబాయికి, ప్రయాణము చేయవచ్చును అని చెప్పి, మమ్ములను, వదలినారు. మేము ఫ్రాంసుఫర్టు మీదుగా న్యూయార్కుకు వెళ్లినాము.

ఇటలీలో, బందరులో గడ్డలకు చేపలు వేసినట్లే, పురాతన శిథిలాలలో, యాత్రికులు పిల్లులకు, మాంసం వేస్తారు. ఇటలీలో నాగజెముడు పళ్ళు, ముళ్లు తీసి వేసి మంచుగడ్డలో

(62 వ పేజీ చూడండి)



వెన్నిస్ నగరంలోని ప్లాజా స్క్వేర్‌ను దర్శిస్తున్న, వ్యాసరచయిత. వారి భార్య.



హంగెరీ ఉపప్రధాని శ్రీ అప్రో అన్‌టాల్, వారి బృందం, మార్చి 23వ తేదీన న్యూఢిల్లీలో ఇనుము, ఉక్కుశాఖ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్‌ను కలుసుకున్నారు

న్యూఢిల్లీ లేఖ — **శ్రీ కృష్ణ**

కామన్వెల్త్ ప్రధానులసభ నేర్పిన పాఠం: ధరల పెరుగుదలపై మంత్రుల విచిత్రవ్యాఖ్యానం

కామన్వెల్త్‌నుంచి దక్షిణ ఆఫ్రికా నిష్క్రమణం, డచ్ రాజనీతిపై బ్రిటిష్ రాజనీతి సాధించిన విజయమని భావించవచ్చు

వలస రాజ్యాలపట్ల బ్రిటన్ ధర్మకర్తృత్వ సిద్ధాంతాన్ని ఏవిధంగా అమలు జరిపినదీ గత 20 సంవత్సరాల చరిత్ర నిరూపిస్తోంది

కామన్వెల్త్‌ను సుస్థిరంగా ఉంచగలిగినవి సాహస, కృతనిశ్చయాలే గాని, రాజీ విధానం కాదని ప్రపంచ పత్రికలన్నీ ఏకగ్రీవంగా వ్యాఖ్యానించాయి దేశీయ వ్యవహారాలలో రాజీ విధానానికి చిహ్నంగా కనిపించే పండిత నెహ్రూ, సాహసంతోను, కృతనిశ్చయంతోను, వ్యవహరించారంటే అసంబద్ధంగా కనిపించవచ్చును గాని, దక్షిణాఫ్రికా భవిష్యత్తు వీటి వల్లనే తేలిపోయింది

రాజీ సిద్ధాంతాన్ని గూర్చి మోర్లే ప్రభువు ఒక గ్రంథం వ్రాశారు ఏ సిద్ధాంతానికైనా కొన్ని పరిమితులు ఉంటాయి రాజీ సిద్ధాంతానికి అంతే దక్షిణాఫ్రికా లేకుండా కామన్వెల్త్‌ను విస్తృతం చేసుకొనటమా, లేక "శ్వేతజాతి" కామన్వెల్త్‌ను ఏర్పాటు చేసుకొనటమా ? అన్న సమస్య బ్రిటన్‌కు ఎదురైంది ఈ అణుయుగంలో పై రెండు ప్రత్యామ్నాయఅంశాలలో దేనిని ఎన్నుకోవాలో స్పష్టంగా తెలుస్తూనే ఉన్నది ఆ ప్రకారంగానే నిర్ణయం జరిగింది

చరిత్రాత్మకమైన ఈ కామన్వెల్త్ ప్రధానుల సమావేశం, భారతదేశం నేర్చుకోదగిన పాఠం ఒకటి చెప్పింది "సంప్రదింపులు జరుపుదాం, సంప్రదింపులు జరుపుదాం, చైనాతో సంప్రదింపులు జరుపుదాం" అన్న విధానం నిష్ఫలమైనదని పండిత నెహ్రూ ఇదివరకే గ్రహించారు దేశీయ వ్యవహారాలలో కూడా కొంతవరకు సాహసంతోను, కృతనిశ్చయంతోను నిర్ణయాలు చేయాలనే పాఠాన్ని ఇప్పుడు కామన్వెల్త్ ప్రధానుల సమావేశం నుంచి నేర్చుకోవాలి ప్రజాస్వామ్యానికి గల పరిమితులు లేమిటో ఈ సమావేశం స్పష్టం చేసింది భారతదేశానికి సైతం ఇది చక్కని పాఠం కాగలదు

* * *

లోక్‌సభలో బడ్జెట్‌మీద స్థూలంగా చర్చ జరిగింది చర్చ సందర్భంలో బహుకొద్దిమంది మినహా—వీరిలో శ్రీ మహావీర్ త్యాగి ఒకరు—మొత్తంమీద ప్రభుత్వ ఆర్థిక విధానాన్ని గూర్చి ప్రసంగించినవారే లేరు సమాజంలో కొన్ని వర్గాలవారి ఆదాయం, వస్తువుల ధరల పెరుగుదలకు తగ్గట్టుగా పెరగటం లేదనే విషయం మర్చిపోయి, "అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో

(61 వ పేజీ చూడండి)



జూల్స్ వెర్న్ నవల

౮౦ రోజులలో భూప్రదక్షిణం

నమ్మినబంటు పాస్పర్టూ ఒకవంక యిలా బ్రహ్మాండమైన ఉపద్రవం తెచ్చిపెట్టి పుట్టి మునిగే సదుపాయాలు చేస్తూవుండగా, యజమాని ఫిలియాస్ ఫాగ్ పుట్టి మునగనివాడిలా నిశ్చింతగా, దాదాపు కులాసాగా అయూడాను వెంటబెట్టుకుని హాంకాంగ్ పురవీధులలో విహరించబోయాడు. అయూడా, తనవెంట యూరప్ రావడానికి ఇష్టపడినందువల్ల ఆమెకు అవసరమైన వస్తువులు కొని, కావలసిన సదుపాయాలు చూడడానికి ఫాగ్ బయలుదేరాడు. తనలాంటి ఇంగ్లీషువాడు అయితే ఒక చేతి సంచి పట్టుకు ప్రపంచయాత్రకు బయలుదేరినా మరేమీ ఫరవాలేదు కాని, ఆడకూతురు కదిలితే అంత తేలిగ్గా బయలుదేరడం కష్టం. ఆమెకి వీరె సారె కొనాలి. చేస్తున్న సహాయం చాలక ఇదికూడా ఏమిటని అయూడా వాదించి వారించబోయింది. అనేక విధాల అడ్డంకులు చెప్పింది. ఫాగ్ ముక్తసరిగానే మాట్లాడి చివరికి తను అనుకొన్న ప్రకారమే ఆమెకు బయల్దేర దీశాడు.

అతను చెప్పినదల్లా ఒక్కటే: "నా ప్రయాణ సదుపాయంకోసం ఇదంతా నేను చెయ్యవలసిన పనే. నా కార్యక్రమం" అని.

కావలసినవనరుకు అన్నీ కొన్నాక ఇద్దరూ తిరిగి హోటలుకు వచ్చారు భోజనం తరువాత, అయూడా ఆంగ్లేయ మర్యాద ననుసరించి ఫాగ్‌తో కరచాలనం చేసి సెలవు తీసుకుని తన గదికి వెళ్లి విశ్రమించింది. ఫిలియాస్ ఫాగ్ ఆ పూటంతా నిశ్చింతగా కూర్చుని టైమ్సు, ఇలస్ట్రేటెడ్ లండన్ న్యూస్ పత్రికలలో మునిగిపోయాడు.

ఈ మనిషిలో దేనికైనా ఎప్పుడైనా కాస్త ఆశ్చర్యపోయే తరహా ఉండిఉంటే ఆ రాత్రి భోజనాలు ముగించి పడుకోబోయే వేళ అయినా పొద్దుటనగా వెళ్లిన పాస్పర్టూ ఇంకా వత్తా లేదేమిటె చెప్మా అని కాస్త ఆశ్చర్యపోయేవాడు. అయితే యొకహామా స్టీమరు మర్నాడు ఉదయం గాని బయల్దేరదని తెలుసు కాబట్టి పాస్పర్టూ రాకగురించి పట్టించుకోలేదు. మర్నాడు ఉదయం ఫాగ్ నిద్రలేచి తన గదిలోంచి గంట మ్రోగించగానే పాస్పర్టూ, చిరునవ్వుతో హాజరు కాలేదు.

అంతవరకూ అతను హోటలుకు రానేలేదని అక్కడివాడు చెప్పేసరికి ఫాగ్ ఏమనుకున్నాడో

అనువాదం:

ఎస్. పార్థసారథి

ఎవరూ వూహించలేదు. పైకి ఏమీ అనలేదు. అనుకున్నట్టు కనబడలేదు. అసలు మారు మాటాడకుండా లేచి, తివాచీ సంచి చేత బట్టుకుని, అయూడాను సిద్ధంకమ్మని చెప్పి, బండికోసం కబురంపాడు.

ఉదయం ఎనిమిది అయింది. సముద్రం పోటుమీద ఉంది. పోటు ఉండగానే కర్నాటిక్ బయలుదేరాలి. న్యాయంగా అందుకనే తొమ్మిదిన్నరకు వదలాలని నిర్ణయించారు.

బండి రాగానే ఫాగ్, అయూడాలు రేవుకు బయల్దేరారు. సామాను వెనుక తోపుడుబండిమీద వేసి తీసుకువెళ్లారు నౌకర్లు.

అరగంటలో రేవు చేరుకున్నారు. కర్నాటిక్ క్రితంరోజు సాయంత్రమే వెళ్లిపోయిందని తెలిసింది. తను వెళ్లేసరికి నౌకా, నౌకరూ కూడా సిద్ధంగా ఉండడం జరుగుతుం దనుకున్నాడు ఫాగ్, రెండు శాల్తీలూ గైరు హాజరయ్యాయి. ఫిలియాస్ ఫాగ్ తొణుకూ, బెణుకూ లేకుండా నిలబడి కర్తవ్యం ఆలోచిస్తున్నాడు. అతని తరఫునా, తన తరఫునా అయూడాయే ఆశ్చర్యపోయింది. నొచ్చుకుంది. కంగారుపడింది.

"అబ్బే. దాందేముంది. ఒక చిన్న సంఘటన. అంతకన్నా మరేంలేదు" అన్నాడు ఫాగ్.

అంతవరకూ వారిని కొంచెం దూరంనుంచి కనిపెట్టి చూస్తున్న డిటెక్టివ్ ఫిక్స్, కదిలి తిన్నగా ఫాగ్ దగ్గరకు వచ్చి పలకరించాడు.

"మీరుకూడా నిన్న "రంగూన్" ఓడమీద వచ్చి దిగారు కదూ ?" అన్నాడు.

"అవును. తమ రెవరో—"

"మన్నించండి. ఇక్కడ మా నౌకరున్నాడేమో నని వచ్చాను" అన్నాడు ఫిక్స్ తొట్రుపాటుతో.

"అత నెక్కడున్నాడో మీకు తెలుసా ?" అంది అయూడా ఆత్రుతగా.

"ఏమిటి ! ఇక్కడ లేడు ? మీతో రాలేదా మరి ?" అన్నాడు ఫిక్స్ ఆశ్చర్యం అభినయించి.

"లేదండి. నిన్ననగా వెళ్లాడు. ఇంకా రాలేదు. ఒకవేళ 'కర్నాటిక్' స్టీమరు ఎక్కిపోయి ఉండడు గదా !" అంది అయూడా.

"మీరు లేకుండానా. నయం" అంటూ నవ్వాడు ఫిక్స్. "మీ రలా అనుకోకండి—మీరుగాని ఒకవేళ ఆ ఓడమీద వెళ్లాలనుకున్నారా ?"

"మరేనండి."

"నేను అంతే. తీరా వచ్చాక ప్రాణం ఉసూరుమంది. మరమ్మతులు అనుకున్న దానికన్న పెంద్రాళే అయిపోయాయట. అందుకని, ఎవరికీ చెప్పకుండా

జరిగిన కథ

80 రోజులలో భూప్రదక్షిణం సాధ్యమని 20 వేల పౌన్లు పందెం వేసి సేవకుడు పాస్పార్తుతో బయలుదేరు తాడు ఫిలియాస్ ఫాగ్. బాంకు దొంగ ఫాగ్ దొరికాడని, అరెస్టుకు బొంబా యికి వారంటు పంపమనీ లండన్‌కు టెలిగ్రామ్ పంపి, ఫాగ్ వెంట సూయజునుంచి బొంబాయికి చేర తాడు డిటెక్టివ్ ఫిక్స్. కాని వారంటు చేరలేదు. బొంబాయినుంచి కలకత్తాకు రైలుబండిలో ప్రయాణం అవుతాడు ఫాగ్. రోథాల్ వద్ద బండి ఆగిపోగా గత్యంతరం లేక ఏనుగునెక్కి అలహాబాదు వెళ్ళుతారు. దారిలో బల వంతంగా సహగమనానికి పోతూఉన్న అయూదాను రక్షించి ఆమెతో కల కత్తా చేరుకొంటాడు ఫాగ్. అక్కడ వారిని నిలపడానికి ఫిక్స్ చేసిన యత్నం విఫలమైంది. ఫాగ్ ప్రభృతులు 'రంగూన్' ఓడలో పయనం ప్రారం భించారు. ఆ ఓడలోనే ఉన్నాడు ఫిక్స్. ఫాగ్‌ను అరెస్టుచేయడానికి భోగట్టా సేకరించాలని పాస్పార్తును చేరదీశాడు. పాస్పార్తు వైఖరి ఫిక్స్‌కు కాని, ఫిక్స్ ధోరణి పాస్పార్తుకు కాని అంతు చిక్కలేదు. లండన్ విడి చిన 38 రోజులకు (అంటే అనుకొన్న దానికి ఒక్క రోజు అదనం) హాంకాంగ్ చేరుకొని, అయూదాతో 'కర్నాటిక్' లో యోకహామా ప్రయాణానికి ఏర్పాటు చేసుకొన్నారు.

పెట్టకుండా 12 గంటలు గడువుండవనగానే వదిలే శారు .... ఇప్పుడు తరువాత స్టీమరుకోసం వారం రోజులు కాసుకు పడుండాలి'' అన్నాడు ఫిక్స్ విస్పృహ నటించి నిట్టూరుస్తూ.

నిట్టూర్చాడు గానీ, నిజానికి ఆ క్షణంలో ఆ మాట లంటున్నప్పుడు అతని హృదయంలో ఆనందం పరవళ్ళుతొక్కుతూంది. ఒక వారం రోజులు అన్నపుడు ఒళ్ళు పులకరించింది. ఫాగ్ వారం రోజులు యిక్కడ ఉంటాడు. ఈలోగా వారంటు వచ్చేస్తుంది. ''ధర్మము కట్టకడపట జయించును'' ఇదేనన్నమాట. ఇన్నాళ్ళకి అదృష్టం న్యాయం వేపు మొగ్గింది.

ఫాగ్ తాపీగా యథాలాపంగా అన్నమాట విని ఫిక్స్ ఒక్కసారి అదిరిపడ్డాడు. గుండె గుభేలు మంది.

''కర్నాటిక్ పోయినా, రేవులో యింకా ఏవో స్టీమర్లున్నట్టున్నాయిగా'' అంటున్నాడు ఫాగ్.

ఆమాట అంటూనే, అయూదా చెయ్యి పట్టు కుని రేవులోకి బయల్దేరాడు ఇంకో ఓడ ఏమైనా ఉందేమో చూదామని.

ఫిక్స్ మంత్రముగ్ధుడై పోయినవాడిలా, యాంత్రికంగా ఫాగ్ వెంట నడిచాడు. అతనికీ, ఇతనికీ మధ్య ఏదో దూరంలాటిది—కనబడకుండా ఉండి ఫిక్సును లాగుతున్నట్టుంది.

అదృష్టం, అవకాశం ఇన్నాళ్ళు ఫాగ్ కను సన్నలలో మెలగి చాకిరీ చేస్తే చేశాయి గాని, ఇక విసుగెత్తి కాబోలు ఎదురు తిరిగినట్టున్నాయి. ఫిలియాస్‌ఫాగ్ రేవులో నాలుగు వేపులా మూడు గంటలసేపు కలయ దిరిగినా ఓడ దొరకలేదు. అవ సరమైతే ప్రత్యేకంగా ఒక స్టీమరు మాట్లాడి వెళ్ళాలని చూశాడు ఫాగ్. కాని రేవులో ఓడలన్నీ పీరం వేసినట్టున్నాయి. కొన్ని సరుకు ఎత్తు కొంటున్నాయి. కొన్ని దింపుకొంటు న్నాయి. మొత్తంమీద వెంటనే కదలగలిగేదేదీ కనబడలేదు.

కాని ఫాగ్ పట్టుదల సడలలేదు. అవసరమైతే మెకావో దాకా వెళ్లి అయినా ఓడ కుదుర్చు కోవాలని తీర్మానించుకొన్నాడు. అంతలో ఒక నావి కుడు వచ్చి పలకరించాడు.

''ప్రభువులు, పడవకోసం చూస్తున్నారా ?'' అన్నాడు టోపీ తీసి వందనం చేసి.

''నీదేమన్నా వెంటనే బయల్దేరేది ఉందా ?'' అన్నాడు ఫాగ్.

''ఉందండి. పైలట్ బోటు. నంబర్ 43. ఇక్కడి పడవ లన్నిటిలోకీ ఇదే గొప్పది.''

''జోరుగా పోతుందా ?''

''గంటకి ఎనిమిది తొమ్మిది 'నాట్' ల (నాట్ అంటే 1 21 మైళ్ళు) మధ్య ఉంటుం దను కోండి ఎనిమి దేమిటి తొమ్మిదే అనుకోండి. చూస్తారా ?''

''పద.''

''తమరికి పూర్తిగా నచ్చుతుంది లెండి— షికారుగానే కదండి ?''

''కాదు. దూరప్రయాణానికి.''

''దూరాభారమా ?''

''మమ్మల్ని యోకహామా తీసుకెళ్లాలి. వస్తావా?'' అన్నాడు ఫాగ్ సూటిగా.

ఏదో చెప్పబోతూన్న నావికుడు, జాచిన చేతులు అలాగే ఉంచి, గుడ్లప్పగించి కొయ్యబారిపోయాడు.

''పరాచికా లాడుతున్నారు'' అన్నాడు కోలు కొని నవ్వి.

''లేదు. నేను 'కర్నాటిక్' మీద వెళ్లవలసింది. అది తప్పిపోయింది. 14 వ తేదీ నాటికి యోక హామా చేరాలి. అక్కడ శాన్‌ఫ్రాన్సిస్కో స్టీమరు అందుకుందామని. అందుకు.''

''మన్నించండి .... ప్రయాణం సాధ్యమయే పని కాదు'' అన్నాడు నావికుడు తల వంచుకుని.

''రోజుకు వంద పౌండ్లు కిరాయి ఇస్తాను. వేళకి అక్కడ చేరిస్తే ఇంకో రెండు వందలు బహుమతి.''

నావికుడు తేరిపారచూశాడు క్షణంసేపు

''నిజంగానా ?'' అన్నాడు మెల్లిగా.

''అక్షరాలా.''

''నావికుడు కొంచెం అసింటా ఒడ్డు వేపుకు వెళ్లి సముద్రంకేసి చూశాడు. దూరం తలచు కొంటే భయంగా ఉంది. డబ్బు తలుచుకుంటే ఆశగా ఉంది. ఎటు తేల్చుకోలేక తన్నుకుంటు న్నాడు అతను. ఎటు తేలుతుందోనని ప్రాణం బిగబట్టి చూస్తున్నాడు డిటెక్టివ్ ఫిక్స్.

''ఏమంటావు ?'' అన్నాడు ఫాగ్.

''ఏమనడానికీ తోచటంలేదండి. ప్రాణాలతో వ్యవహారం. నా ప్రాణమే గానీండి, నా ఓడలో జనమే కానీండి, మీరే కానీండి—కాలం అను కూలంకాదు. ఓడ చూస్తే చిన్నది. ఇరవై టన్నులు. దూరం చూస్తే భయంగా ఉంది అసలు మనం ఎంత త్వరగా వెళ్లినా, వేళకి చేరలేం ఇక్కడినుంచి యోకహామాకు పదహారు వందల యాభై మైళ్ళు—''

''పదహారు వందలే'' అన్నాడు ఫాగ్.

''అదేలెండి కాస్త అటూ యిటూగా—''

డిటెక్టివ్ ఫిక్స్ ప్రాణం తెరిపిన పడినట్టుంది. గాఢంగా నిట్టూర్చి తిరిగి గుండెనిండా పీల్చాడు— చాలాసేపు బిగబట్టి ఉంచడానికి.

''కాని మీరు చెప్పినట్టు కాక, ఇంకోలా చెయ్య వచ్చు ననుకుంటానండి'' అన్నాడు నావికుడు.

''ఎలాగ ?''

''జపానుకు దక్షిణ అగ్రాన ఉన్న నాగసాకి వెళ్లడం. లేకపోతే షాంగ్‌హై వెళ్లచ్చు. అది ఇక్కడికి ఎనిమిది వందల మైళ్ళు. షాంగ్‌హై అయితే ప్రయాణానికి కూడా మంచిది చైనా కోస్తాను అంటి పెట్టుకొనే పోవచ్చు. వాలంతా ఉత్తరానే ఉంటుంది.''

''చూడు పైలట్. నేను అమెరికా వెళ్లే ఓడని యోకహామాలో అందుకోవాలి. షాంగ్‌హై నాగసాకి కుదరదు'' అన్నాడు ఫాగ్.

''ఎందుకు కుదరదండి. శాన్‌ఫ్రాన్సిస్కో స్టీమరు యోకహామానుంచి కాదుగా బయల్దే రేది. అది అక్కడా, నాగసాకిలోనూ ఆగుతుంది. కాని అది బయల్దేరే చోటు షాంగ్‌హై.''

''నీకు గట్టిగా తెలుసా ?''

''ఆహా.''

''మరి ఆ స్టీమరు షాంగ్‌హైనుంచి బయ ల్దేరే దెప్పుడు ?''

''11 వ తేదీ ఉదయం 7 గంటలకి. అంటే మనకు నాలుగు రోజులు గడువుంటుందన్నమాట. నాలుగురోజు లంటే, నాలు గిరవై నాలుగులు తొంభై ఆరు గంటలు. మనం గంటకి 8 నాట్ల చొప్పున వెళ్తే, సముద్రం కాస్త శాంతంగా, అల్లరి పెట్టకుండా ఉంటే, గాలి అదృష్టం అను కూలంగా ఉంటే, ఎనిమిది వందల మైళ్లూ దాటెయ్యవచ్చు నాలుగు రోజుల్లోనూ.''

''అయితే నువ్వు ఎంత సేపట్లో—''

''ఒక గంటలో బయల్దేరగలనండి. కావలసిన సరుకులు నాలుగూ కొనుక్కోవడం, లంగ రెత్తెయ్యడం'' అన్నాడు పైలట్.

''అయితే సరే. ఏర్పాట్లు చెయ్యి .... ఓడకి అధిపతి నువ్వేనా ?''

''అవునండి. నా పేరు జాన్ బన్స్బీ. ఓడ పేరు 'టాంకడియర్.'

''బయానా ఏమైనా కావాలా ?''

''మీకేం ఇబ్బంది లేదనుకుంటే ఇప్పించండి.'



"ఇదుగో రెండువందల పౌండ్లు" అంటూ ఫాగ్ డిటెక్టివ్ ఫిక్స్ వేపు తిరిగి "మీరు కూడా ఈ అవకాశం ఉపయోగించుకో దలచుకుంటే—" అన్నాడు.

"ఎంతమాట ! నేనే అడుగుదా మనుకుంటున్నాను—ఈ ఉపకారం చేసిపెట్టమని" అన్నాడు ఫిక్స్ తడుముకోకుండా.

"మంచిది. ఇంకో అరగంటలో మేము స్టీమరు ఎక్కుతాము."

"మరి పాపం—పాస్పార్టూ .... " అంది అయూదా.

"చెయ్యగలిగిందంతా చేస్తాను—" అన్నాడు ఫాగ్.

డిటెక్టివ్ ఫిక్స్‌కి తిక్క కోపం వచ్చేసింది. చూస్తూవుండగా కథ అడ్డం తిరిగిపోయింది. బుసలు కొడుతూ అన్నిటినీ, అందర్నీ తిట్టుకొంటూ వెళ్లి స్టీమరు ఎక్కాడు ఫిక్స్. ఫాగ్ అయూదాలు పోలీసు స్టేషనుకు వెళ్లారు. పాస్పార్టూ గురించిన వివరా లన్నీ తెలియజెప్పి, అతని ఆచూకీ కనుక్కొందుకని తగినంత డబ్బు కూడా ఇచ్చాడు ఫాగ్. అలాగే ఫ్రెంచి కాన్సల్ కార్యాలయానికి కూడా వెళ్లి పాస్పార్టూ కోసం వెతికించే ఏర్పాట్లు చేశాడు. అక్కడనించి సామాను పట్టించుకుని అయూదా వెంట స్టీమరు ఎక్కాడు ఫాగ్.

మూడుగంట లయింది. 43 వ నంబరు పైలట్ బోటు సన్నాహాలన్నీ పూర్తి చేసుకుని కదలడానికి సిద్ధంగా ఉంది.

ఆ ఓడ చాలా చిన్నది. ఇరవై టన్నుల బరువుంది. చక్కనిది. నీటిని ఒడుపుగా కోసుకొని పోగల విధంగా రూపురేఖలు తీర్చిదిద్దారు. అంతా పందెం పడవ తరహాలో ఉంటుంది. ఎడాపెడా రాగిరేకులతో వేసిన కవచం సాయంకాలం ఎండలో మెరిసిపోతోంది. ఓడ అంతా శుభ్రంగా ఉంది. అధిపతి జాన్ బన్స్బీ దాన్ని చాలా జాగ్రత్తగా చూస్తున్నాడనీ, శుచి శుభ్రతలంటే పట్టింపు గలవాడనీ చెప్పక చెబుతోంది దాని తీరు. ఓడ కంబాలు రెండూ కొద్దిగా వెనక్కి ఒరిగి నిలిచాయి. తెరచాపలన్నీ ఆ గాలి బాగా పోసుకుబలంగా నడపడానికి వీలుగా అమర్చి ఉన్నాయి. వెనకపాటు గాలిని కూడా వాడుకొనేందుకు ఒక తెరచాప కట్టారు. చాలా బాగా పోవడానికి కావలసిన హంగు లన్నీ ఉన్నాయి; పోతోంది కూడా. పైలట్ బోటు పోటీలలో దీనికి చాలా బహుమతులు వచ్చాయి.

"టాంకడియర్" సిబ్బంది—పైలట్ బన్స్బీ కాక, నలుగు రున్నారు. వాళ్లంతా గాలికీ, వానకీ ఖాతరు లేనివారు. ఎంత తుఫానులోనైనా ఒడుపుగా సముద్రంమీదికి వెళ్లి చిక్కుకున్న ఓడలను వెతికి తీసుకురావడం పనిగా గలవారు కాబట్టి —నౌకాయానంలో బాగా రాటుతేలారు. పైలట్ బన్స్బీ మంచి విగ్రహపుష్టిగలవాడు. నలభై అయిదేండ్లుంటాయి. హుషారైన వాలకం. ఉత్సాహవంతమైన, ఉత్సాహకరమైన ముఖం. మంచి దీమా ఉన్నవాడు. ధైర్యశాలి. ఎటువంటి భయస్థులకీ కూడా, ఓడమీద అతన్ని చూస్తే ధైర్యం దీమా కలుగుతాయి ఏలాటి ప్రమాదంలోనయినా.

ఫాగ్, అయూదాలు ఓడ ఎక్కారు. ఫిక్స్ అప్పటికే ఎక్కిఉన్నాడు. ముగ్గురూ పడవ వెనకవేపున ఉన్న మెట్లు దిగి నలు చదరంగా ఉన్న కాబిన్‌లోకి వెళ్లారు. గది మధ్య ఒక బల్ల ఉంది. పైనుంచి దీపం వ్రేలాడదీసి ఉంది. గది చిన్నది అయినా చాలా శుభ్రంగా ఉంది.

"ఇంతకన్న మీకు ఎక్కువ సదుపాయం చెయ్యలేక పోయాను" అన్నాడు ఫాగ్, ఫిక్స్ కేసి తిరిగి సగౌరవంగా.

కృతజ్ఞత సూచిస్తూ ఫిక్స్ వందనం చేశాడు.

ఒకవంక ఫాగ్‌ని దొంగ అని భావిస్తూ అరెస్టు చెయ్యబోతూ, మరొకవంక అతని ఆదరణ సహాయం పొందవలసి రావడం డిటెక్టివ్ ఫిక్స్‌కి కష్టంగా ఉంది. అవమానకరంగా తోచింది.

"మరావా దొంగ .... బహు మర్యాదస్థుడు. అయితేనేం దొంగ .... పచ్చి దొంగ" అనుకున్నాడు ఫిక్స్.

మూడు గంటల పది నిముషాలకు తెరచాపలెత్తారు. పడవమీద ఇంగ్లీషు పతాకం ఎగురవేశారు. ప్రయాణికులు ముగ్గురూ డెక్‌మీద కూర్చున్నారు. పాస్పార్టూ జాడ కనిపిస్తుందేమోనని ఫాగ్, అయూదాలు రేవువేపు మరోసారి చూశారు.

ఫిక్స్‌కి కొంచెం కంగారుగానే ఉంది. పాస్పార్టూ గనుక చివరి నిముషంలో పరుగున వచ్చి అందుకుంటే, తనకి చాలా ఇబ్బంది. వాడు ఆలస్యానికి సంజాయిషీ చెప్పడం మొదలుపెడితే, అది ఫిక్స్‌కి అనుకూలంగా ఉండదు.

కాని పాస్పార్టూ చివరకు రాలేదు. బహుశా ఇంకా మత్తుగా నిద్రపోతూ ఉండవచ్చు.

మాస్టర్ బన్స్బీ ఉత్తర్వు ఇవ్వడంతో లంగరు తీశారు. టాంకడియర్ తెరచాపలనిండా పూటుగా గాలి పోసుకుని ధాటిగా రెక్కలు విప్పిన పక్షిలా ఎగురుతున్నట్లు పరుగు ప్రారంభించింది.

(ఇంకావుంది)★

టూరింగ్ ప్రోగ్రాం

సినిమాచూచి ఇంటికి తిరిగి వెళ్ళుతున్నారు దంపతులు.

"ఏమండీ, శ్రీరాములవారు ఆవేళే వస్తారని శబరికి ఎలా తెలిసిందండీ, అంతా సిద్ధంచేసి ఉంచింది" అని అడిగింది భార్య.

"ఆయనగారు ముందుగానే టూరింగ్ ప్రోగ్రామ్ పంపి ఉంటారు" అన్నాడు భర్త.

—ఎస్. అహల్య



ప్రత్యక్ష దైవం


'శంరాము'

అది వైకుంఠం. దేవతలూ, దిక్పాలకులూ, సప్త ఋషులూ, గరుడ గంధర్వ, కిన్నర, కింపురుషాదులూ, ఆ మహావిష్ణువుని ప్రార్థిస్తున్నారు. లక్ష్మి ఆయన పాద కమలాల్ని సేవిస్తోంది. నారదుడు మహతిని మీటుచూ పాడుతున్నాడు. వారంతా తేజోమయస్వరూపులు. ఆ లోకమంతా జోతిర్మయమే. వాళ్ళు పాడినట్లు వినిపిస్తోంది—

"శ్రీ పద్మనాభ పురుషోత్తమ వాసుదేవ,
వైకుంఠ మాధవ జనార్దన చక్రపాణే
శ్రీవత్సచిహ్న శరణాగతపారిజాత,
శేషాద్రిశేఖరవిభో తవ సుప్రభాతమ్.

ఒక్కక్షణం ఆ దేవదేవుని దివ్యస్వరూపం మహావిష్ణువు రూపంలో కన్పించింది. అంతలో వాళ్ళంతా అదృశ్యమై పోయారు. ఆకాశం కన్పిస్తోంది. ఆకాశంలో వెంకటేశ్వరస్వామి దివ్య విగ్రహం కన్పించింది. ఎక్కడినుంచో ఒక ఆడ గొంతు—"శ్రీ శేషశైల గరుడాచల వెంకటాద్రి—నారాయణాద్రి వృషభాద్రి వృషాద్రి ముఖ్యాం" అంటూంటే—ఆ తిరుమలలో దేవాలయం, దాని మీద బంగారువిమానం, లోపల హుండీ, గర్భగుడీ—కన్పిస్తూ—" ఆఖ్యాం త్వదీయవసతేరనిశంవదన్తి, శేషాద్రిశేఖర విభో తవ సుప్రభాతమ్—" —ఆ ఆడగొంతుక ఎక్కడినుంచో విన్పిస్తున్నదల్లా క్రమంగా దగ్గరగా విన్పించసాగి .... బాగా దగ్గరికి—అంటే—తన పక్క దగ్గరికి వచ్చి, సుప్రభాతమ్ చదవడం పూర్తిచేసి, తనని "ఏమండీ! లేవండి" అన్నమాట లన్న తర్వాత రామారావుకి తనింతసేపూ కలగంటున్నానని తెలిసింది.

కళ్ళు తెరవగానే, తలంటిపోసుకొన్న శిరోజాలని వెనక్కి ముడివేసుకుని, పసుపు పచ్చని పట్టు



విజ్ఞానశాస్త్రంలో పట్టభద్రుడైన రామారావుకు ఏడుకొండలవాని మహాత్మ్యం ఎలా తెలిసి వచ్చింది !!

ప్రత్యక్ష దైవం

తెల్ల గోచీ పోసికట్టుకొని, పెద్ద కుంకుమబొట్టు పెట్టుకొన్న మొగాన్ని చిరునవ్వుతో ప్రకాశింప జేస్తూ విజయ కన్పించింది రామారావుకి. వెంటనే ఆవాళ శనివారం అన్న విషయం జ్ఞాపకాని కొచ్చింది.

భార్యకాపరానికి వచ్చి నెలరోజు లయింది. శనివారం విధిగా తెల్లవారుఝామున లేచి, తలంటి పోసుకొని పూజ చేసుకొన్న తరువాత కాఫీ త్రాగడం విజయకి అలవాటని రామారావు తెలుసుకున్నాడు. తనకు వ్యక్తిగతంగా దేవుడూ, పూజ పునస్కారాల యందు ఆసక్తి లేకపోయినా ఇంట్లో ఆడవాళ్ళు ఏం చేసినా రామారావు కేమీ అభ్యంతరంలేదు. అలాగని రామారావు కేవలం నాస్తికు డనలేము. కేవలం వైజ్ఞానిక దృష్టితో మూఢ ఆచారాల్ని నిరసించే నవ యువకుడని అనుకోవచ్చు.

"నాకు మంచి కల వచ్చింది విజయా !"

"ఏమిటండి అది ?"

రామారావు తన కల వర్ణించి చెప్పడం విని విజయ ఒక్కసారి మనసుతో వేంకటేశ్వర స్వామిని తల్చుకొని నమస్కరించింది. పక్కమీదనుంచి లేచి మొహం కడుక్కొని, భార్యామణి ప్రేమగా తెచ్చి ఇచ్చిన కాఫీ త్రాగుతూ రామారావు భార్య వేపు లాలనగా చూశాడు. విజయకు ఇంకా అతని దగ్గర పూర్తిగా బెరుకు పోలేదు.

"నే నొక టడుగుతాను. కోపం తెచ్చుకోరు కదా ?"

"ఏమిటది ? కోపం ఎందుకూ ?"

"మనం ఒకసారి తిరుపతి వెళ్ళాలండీ" అంది విజయ సంకోచిస్తూ.

"ఏం ? మొక్కుకున్నావా ?"

"అవునండి."

"నిలువు దోపిడి ఇస్తావా ?"

"కాదు."

"నీలాలు తీయించుకొంటావా ?"

"కాదు."

"మరేమని ?"

"మన యిద్దరం కలిసి స్వామి దర్శనానికి వస్తామని. పెళ్ళి జరగకముందే అనుకున్నాను కాబట్టి ముందుగా మీతో చెప్పలేకపోయాను. ఈ పెళ్ళి జరిగితే మన యిద్దరం పసుపు బట్టలతోనే కొండకు వస్తామని మొక్కుకున్నాను. కాని అది వీలుకాలేదు. ఇప్పుడైనా వెళ్తే బాగుంటుంది. మొక్కుని మనకి జ్ఞాపకం చెయ్యడానికే మీ కీ కల వచ్చింది."

విజయ మాటలు వింటున్న రామారావుకి కొంచెం చిరాకు కలిగింది. కాని విజయ మొహం చూస్తుంటే అమాంతంగా ఆమెను తన చేతుల్లోకి తీసుకొని పరిహసించాలనిపించడంవల్ల అతని మొహంలో చిన్న చిరునవ్వు ఉదయించింది. అతను, తనడిగిందానికి సుముఖంగా ఉండబట్టే మొహం అలా పెట్టే డనుకుని, "దారిలో నెల్లూరులో ఒక్కసారి దిగి రెండురోజు లుండి వచ్చేద్దాం" అని అంది.

తన భార్య యీ విషయంలో గట్టి పట్టే పట్టేటట్టు ఉందనీ, ఈ వ్యవహారం మొదట్లోనే త్రుంచెయ్యకపోతే, ప్రతిసారీ మొక్కుకోవడం ఏ తిరుపతో, కాశీయో, రామేశ్వరమో వెళ్తా ననడం ఆవిడ కలవాటయి పోవచ్చునీ, రామారావు వూహించాడు. అసలీ మొక్కు లనేవి వట్టి మూఢ నమ్మకాలు. విజ్ఞానశాస్త్రంలో పట్టభద్రుడైన తనలాంటివాడి భార్య వీటి కంత ప్రాధాన్య మివ్వటం చాలా అసందర్భం. కాబట్టి అటువంటివి తను ప్రోత్సహించదలచుకోలేదు.

"బాగుంది. అప్పుడే మనం తిరుపతి వెళ్ళడం నిశ్చయమైనట్టు మాట్లాడేస్తున్నావే !"

రామారావు వేసిన ఈ 'బ్రేకు' కి విజయ కొంచెం నిరాశ పొందింది.

"మరి ఎప్పుడు వెళ్దామంటారు ?"

"తిరుపతి వెళ్ళడం అంటే మాటలా ! చేతిలో కనీసం నాలుగైదు వందలుండాలి. మన యిద్దరితో అయిపోతుం దేమిటి ? నాన్నగారూ, అమ్మా, చెల్లాయి, తమ్ముడూ—ఇంకా మనం వెళ్తామని తెలిస్తే సీతక్కయ్యా, బావా కూడా వస్తారు—వీళ్ళందరికీ టిక్కట్లు, తిళ్ళు, కాఫీలు, వసతులు, కూలీలు, మొక్కుబడులూ—పైగా నాకింకా ఉద్యోగమే కాలేదు. నాన్నగారిని అన్నిటికీ అడగడమే కాకుండా మన మొక్కుబడులకు కూడా అడిగితే బాగుంటుందా ?"

"అయితే ఎలాగండీ ? మా నాన్నకి రాసి పిమన్నా తెప్పించనా ?" అంది విజయ.

మరొక దానికి అంటే ఏ ట్యేడు మాటు గురించో—అయితే వెంటనే రాయమనేవాడు రామారావు. కాని అసలీ తిరుపతి వెళ్ళడం తన కెంతమాత్రం ఇష్టంలేదు. అలాగని తను బయట పడకూడదు.

"అబ్బబ్బ ! అలాంటి పని అసలు చెయ్య కూడదు. ఎప్పుడో మన చేతులోనే డబ్బు ఉన్నప్పుడు మనం వెళ్ళాలి. అదే నిజమైన భక్తి."

"అది ఎన్నాళ్ళకి కుదురుతుందోనండీ. ఇప్పటికే ఎంతో ఆలస్యమైపోయింది. ఆ దేవుడెంతో మహత్యము కలవాడు. మొక్కు తీర్చకపోతే కష్టాల్లో పడిపోతాం. ఏదైనా తాకట్టయినా పెట్టి వెళ్దాం అండీ ......"

రామారావుకి బాగా కోపం వచ్చేసింది, అందుకని విసురుగా "అంత మహాత్మ్యం కలవాడైతే మనల్ని తన కాళ్ళదగ్గరకే పిలిపించుకొంటాడులే!" అని గది బయటకు వెళ్ళబోతుంటే గడియారం టంగుమని ఒక దెబ్బ కొట్టింది. భార్యాభర్తలిద్దరూ ఒకరినొకరు చూసుకున్నారు. రామారావు భార్యవైపు హేళనగా చూసి వెళ్ళిపోయాడు. విజయ కళ్లలో నీళ్ళు తిరిగాయి.

రామారావు చదువు పూర్తయి మూడు నెలలయింది. విజ్ఞానశాస్త్రం, సాంకేతికశాస్త్రం, రెండింటిలోను పట్టభద్రుడై తగిన ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నాడు. ఏడాది క్రితమే పెళ్లయినా, ఇప్పటివరకూ కాపరానికి తీసుకురాక, చదువు పూర్తవగానే తీసుకువచ్చారు. తండ్రి ఆస్తిపరుడే గాని రామారావుకన్నా పెద్దపిల్ల పెండ్లి, రామారావు చదువూ, విశాఖపట్నంలో కాపురం, ఈ మూడూ కలిసి వాళ్ళ ఆస్తిని చాలవరకూ హరింపజేశాయి. రామారావు అనేక ఉద్యోగాలకి దరఖాస్తులు పడేశాడు.

పై సంఘటన జరిగిన వారం రోజులకి, రేణిగుంటలో ఒక ఫ్యాక్టరీ కట్టడానికి సాంకేతిక నిపుణుడిగా రమ్మని ఒక పెద్ద కంపెనీ నుండి రామారావుకి ఆహ్వానం వచ్చింది. రామారావు తన అంగీకారాన్ని తెలిపాడు. వారం రోజుల్లో బయల్దేరాలి.

రేణిగుంట పేరు వినగానే అందరికన్నా ముందు సంతోషించింది విజయ. తాను అనుకున్న ప్రకారం తిరుపతికి వెళ్ళి దర్శనం చేసుకోవచ్చు గదా అనుకొంది. తన భర్త తన మొక్కును అంత ఈసడింపుగా చూడడంవల్ల దేవుడే తన మహత్యాన్ని చూపించడం కోసం ఈ రేణిగుంట ఉద్యోగం వేయించా డనుకొంది. రామారావు మనస్సులో కొంచెం అనుమానం—తను భగవంతుణ్ణి అనడం, వారం రోజుల్లోనే ఈ ఉద్యోగం రావడంవల్ల కలిగింది గాని, అది శుద్ధ పొరబాటనీ, ఈవిధంగా జరగడం కేవలం 'యాక్సిడెంట్' మాత్రమేననీ, అసలు అలాటివి వుండవనీ, దేవుళ్ళుండడం, వాళ్ళు మనం ఏదో అన్నామని కోపం తెచ్చుకొని పంతంగా మనని తమకి దగ్గరగా ఉన్న వూళ్ళకి రప్పించుకోవడం, అంతా మన వూహాగానమనీ తోసిపారేశాడు తన మనసులోంచి. అయినా తను అన్నది తిరుపతికి రప్పించుకోవాలని గాని రేణిగుంట కాదుగా!

"రేణిగుంటకి దగ్గరే కాబట్టి తిరుపతికి వెళ్ళి స్వామి దర్శనం చేసుకొని మరీ డ్యూటీలో జాయినైతే మంచిదేమోరా ?" అన్నారు రామారావు తండ్రి విశ్వనాథంగారు రామారావు ప్రయాణానికి అన్నీ సర్దుతూంటే.

"అబ్బే ! అసలు తీరికే లేదు. ముందు వెళ్ళి అక్కడ ఆఫీసు ఏర్పాటు చేసుకుని, స్టాఫును వేసుకొని, స్థలమంతా సర్వే చేయించి మద్రాసు వెళ్ళి వాళ్ళతో మాట్లాడి, మళ్ళీ ఇక్కడకు వచ్చి ప్లానులు తయారుచెయ్యాలి. పదిహేనున రేణిగుంటలో ఉండాలి. అప్పుడే నాకోసం ఒక ఇల్లు తీసుకొని, ఒక వాచ్‌మన్‌నీ, ఒక గుమాస్తానీ కూడా పంపించారు. ఇవాళ పదకొండో తారీఖు. బొత్తిగా టైము లేందే !"

విశ్వనాథంగారు కొడుకు సమాధానానికి అసం

తృప్తి ప్రకటించటం తప్ప ఏమీ అనలేదు. ఇల్లు సిద్ధంగానే ఉంది కాబట్టి భార్యను గూడా తీసుకు వెళ్లడానికి నిశ్చయించాడు రామారావు ఆర్డ రొచ్చిన వెంటనే మద్రాసు వెళ్లి, వివరాలన్నీ కనుక్కొని రేణిగుంటలో తను చేయించవలసిన పనంతా తెలుసుకున్నాడు. మద్రాసులో ఒక పెద్ద కంపెనీ రేణిగుంటలో యీ ఫ్యాక్టరీ కట్టిస్తోంది. ఫ్యాక్టరీ స్థలానికి దగ్గరగా ఒక చక్కని డాబా ఉంటే దానిని రామారావుకోసం అద్దెకు తీసుకొన్నారు.

విజయకి ఒకవైపున భర్త తిరుపతిమాట ఎత్తితే కోపం తెచ్చుకుంటాడేమోనని భయంగా ఉన్నా, రేణిగుంట వెళ్లిన తరువాత మెల్లిగా అతన్ని ఒప్పించవచ్చుననే ధైర్యంతో ఉంది.

రామారావూ, విజయా సామాన్లన్నీ సర్దుకొని, ఇంట్లోవాళ్ళందరి దగ్గరా సెలవు తీసుకొని రైలెక్కారు. విశ్వనాధంగారూ, ఆయన భార్యా కొడుక్కీ, కోడలుకీ బోలెడు జాగ్రత్తలు చెప్పి, విడువలేక విడువలేక పంపించారు వాళ్లను.

కొత్త దాంపత్యం, కొత్త ఉద్యోగం, కొత్త వూరు వెళ్లడం, భార్యాభర్తలిద్దరికీ చాలా సంతోషంగా ఉంది. ఆరోజు పగలూ, రాత్రీ కూడా వాళ్ల యిద్దరి కబుర్లలో ఇట్టే గడిచిపోయాయి.

మర్నాడు పొద్దున్న పది గంటలకి రేణిగుంటలో దిగారు. తాము వస్తున్నామని ముందుగా వైరివ్వడమువల్ల గుమస్తా, నౌకరూ స్టేషనుకు వచ్చారు సామాన్లన్నీ దింపించి, ఒక బండీలో వేసుకొని తమ కోసం తీసుకున్న యింటికి చేరుకున్నారు రామారావు, విజయ. రేణిగుంట వూరు చిన్నదైనా, చాలా సందడిగా ఉంటుంది స్టేషను దగ్గరగా ఇళ్ళు చాలానే ఉన్నాయి. కాని స్టేషనునుంచి సుమారు అరమైలు దూరంతో వూరు అంతమైపోతుంది. అసలు రెండు ఫర్లాంగుల దూరం వచ్చాక అక్కడా, అక్కడా మాత్రమే ఇళ్ళు కన్పిస్తాయి—ఈలోపే ఏమున్నానూ రామారావు ఇల్లు మట్టుకు స్టేషనుకు అరమైలు దూరంలో ఉంది. ఆ చుట్టుప్రక్కల ఇళ్లేమీ లేవు. స్టేషను దగ్గర నుంచి బయల్దేరి పూళ్ళోంచి వెళ్లి, ఆ రోడ్డు వెంట కొంతదూరం వెళ్తే ఒక రైలు పట్టాల కోసం కట్టిన బ్రిడ్జి ఉంది దాని క్రింద నుంచి ఆవలవైపుకు కొంతదూరం వెళ్తే ఒంటి డాబా ఉంది. చుట్టూ మైళ్లకొద్దీ దూరంలో చవిటి నేల తప్ప మరేమీ కన్పించదు. ఆ డాబాయే రామారావుకిచ్చిన ఇల్లు.

ఆ డాబాకు కొద్ది దూరంలోనే ఫ్యాక్టరీ కోసం నిర్ణయించిన స్థలం ఉంది. అవాళంతా సామాన్లు సర్దుకోవటంతోటే, కొత్త ప్రదేశం గురించి వివరాలు కనుక్కోవటం, కావలసినవి తెప్పించుకోవటంతోటే గడిచిపోయింది.

చీకటిపడిం తరువాత గాలి కోసం దంపతు లిద్దరూ డాబామీదికి వెళ్లారు. నాలుగు వైపులా చూశారు. అంతా నిర్మానుష్యం. గాలి బాగానే వేస్తుంది. అలాంటిచోట వుండడం వాళ్ళ కది కొత్త. విజయ తదేకదీక్షగా ఒకవైపు చూడడం కనిపెట్టి రామారావు కూడా అటువైపు చూశాడు. దూరంగా తిరుపతి కొండమీద లైట్లు కనిపిస్తున్నాయి. మెట్లు ఏవిధంగా మెలికలు తిరు

...తూ పైకి పోయాయో అదేవిధంగా లైట్లు కూడా కన్పిస్తూ, చూసేవారి దృష్టిని పైకి తీసుకుపోతున్నాయి.

విజయ మనస్సులో స్వామిని తల్చుకుంది. ఆమెకు నమ్మకం ఎక్కువ. రామారావుకు అయోమయంగా ఉంది. తను ఈ వూరు రావడమే తమాషా, ఈ ఇల్లు మరీ విచిత్రంగా ఉంది ఎక్కడినుంచి చూసినా తిరుపతి కొండమీద లైట్లు కన్పిస్తాయి. ఇది దేవుడి మహిమా ? రామారావు నమ్మలేదు. దేవుడికి మరేమీ పని లేనట్లూ, చంటిపిల్లాడు పంతం పట్టినట్టు, రామారావు మాటలకోసం ఈ పనులన్నీ చేయిస్తున్నాడా ? రామారావు తనలో నవ్వుకొన్నాడు

మర్నాటినుంచీ రామారావు తన పనులు ప్రారంభించాడు. విజయ మాత్రం ఆ వూళ్లో పౌరోహిత్యబ్రాహ్మడికి కబురంపింది. మర్నాడు ఏకాదశి అవటంవల్లా, ఆమెకు సత్యనారాయణ వ్రతం ప్రతి ఏకాదశీ చేసుకోడం అలవాటుండడంవల్లా.

మునిరామయ్యగారు సామాన్యమైన పౌరోహిత్యులు కారు. ఆయన చాలా ఆస్తి గడించారు. వూళ్లో మంచి పలుకుబడి ఉంది. పంచాయితీ బోర్డు ప్రెసిడెంటుతో సహా, అందరికీ ఆయన మీద గురుభావం. చాలా మంచి హృదయం. వయస్సు అరవై ఉంటుంది. కాయ శరీరం. నల్లని, ఆజానుబాహు మనిషి. కొత్తగా ఈవూరొచ్చిన రామారావును ఎలాగైనా కలియాలని అనుకుంటున్నాడు. ఆయన వచ్చేసరికి రామారావు యింట్లో లేడు

"ఏమమ్మా ! క్షేమంగా వచ్చారా ? అన్నీ సదుపాయంగా ఉన్నాయా ? పాపం మీ కీవూరు క్రొత్త. అయినా ఫరవాలేదు నే నున్నాను. నాకు కబురు పెట్టడం మంచిపని చేశారు. అసలు నేనే వద్దామనుకుంటున్నాను. ఇంతట్లో కబురొచ్చింది. బాబుగారేరీ ?"

విజయకు ఆయనను చూసేసరికి ప్రాణం లేచివచ్చింది. ఈ పరాయి వూళ్లో తనకొక ఆత్మబంధువు దొరికినట్లయింది. ఆయనకు కాఫీ యిచ్చింది. వంట చేసుకుంటూనే ఆయనతో మాట్లాడసాగింది ఆయన రామారావు గురించీ, విజయగురించీ అనేక ప్రశ్నలు వేశారు విజయ యొక్క నిగర్వం, మర్యాదా ఆయనను చాలా ఆనందపరచాయి.

"బాగుందమ్మా ! చాలా బాగుంది. మీ రీ ఉద్యోగరీత్యా ఈవూరు రావడం, నాకు మిమ్మల్ని కలుసుకునే అవకాశం లభించడం, బాగుంది కాని తొందరగా ఇల్లు మార్చెయ్యండి !"

విజయ ఆయన అలా అనేసరికి ఆశ్చర్యపోయింది

"మరేంలేదు. మీ యిద్దరూ చిన్నవారు. మీకు లోకానుభవం లేదు. మనలాంటి గృహస్థులు ఇటువంటి ఒంటరి ఇళ్లల్లో ఉండకూడదు. దీనికి బొత్తిగా ఇరుగూ పొరుగూ లేరు"

"నాకూ అలానే అన్పించిందండి. కాని ఆయన పనికోసం ఇక్కడుండాలి."

"వూళ్లో ఉంటేమాత్రం ఏమమ్మా ? ఏమంత దూరం ?"

ప్రత్యక్ష దైవం

"అలాగే ఒక మంచి యిల్లు చూసిపెట్టండి."

"చూస్తాను. అంతా ఆ శ్రీనివాసుడి దయ. వస్తానమ్మా."

మధ్యాహ్నం రామారావు రాగానే విజయ, ఇంటి గురించి మునిరామయ్యగారు అన్న మాటలు భర్తతో చెప్పింది. రామారావు ముందు ఆమాటల్ని ప్రాధాన్య మివ్వకుండా తోసేసినా, విజయ తను ఒంటరిగా ఉండడం కష్టమనీ, పైగా అప్పుడప్పుడు రామారావు మద్రాసు వెళ్లి వస్తూండవలసి ఉంటుంది కాబట్టి—ఎంత నౌకర్ల సాయం పడుకున్నా ఇరుగూ పొరుగూ లేకుండా ఉండడం భయంగా ఉంటుందనీ, మరీ మరీ చెప్పాక, ఇల్లు మార్చడానికి అంగీకరించాడు

అసలే అది చిన్న వూరు. మామూలుగానే ఇళ్ళ తక్కువ. సదుపాయమైన ఇళ్లు చాలా తక్కువ. అందులో ఆ రోజుల్లో రేణిగుంట ఎక్కువ అభివృద్ధి చెందలేదు రామారావుకీ, విజయకీ నచ్చిన ఇల్లు దొరకనే లేదు. రెండు మూడు రోజులు బాగా వెతికారు చివరకు లాభంలేదని వూరుకున్నారు.

పైగా విజయ అమాయకత్వం చూసి, పని మనుషులు ఆమెకు ఇంటినిగురించి ఏవేవో పాత కథలు చెప్పి భయపెట్టసాగారు. ఆ యింట్లో దొంగల భయం ఎక్కువనీ, పైగా అక్కడినుంచి దూరంగా కన్పించే బ్రిడ్జి దగ్గర కొన్ని సంవత్సరాల క్రింద ఒక మనిషి చనిపోయాడనీ, వాడు దయ్యమై ఈ యింటికి వస్తూంటాడనీ, ఆ బ్రిడ్జి దగ్గర చాలా హత్యలు జరిగాయనీ, ఏవేవో చెప్పేవాళ్లు. విజయకు అసలే దొంగలన్నా, దెయ్యాలన్నా భయం. దానికి తోడు వంటరి ఇల్లు. క్రొత్త వూరూ. క్రొత్త ఉద్యోగం. పైగా ఈ దొంగల కథలూ, దెయ్యాల కబుర్లూ.

"మన మీ వూరునుంచి వెళ్లిపోదామండి" అంది భర్తతో.

"బాగుంది. ఉద్యోగం వదులుకొని వెళ్లిపోదామా ?"

"కాదండీ. దగ్గరే కాబట్టి తిరుపతిలో కాపరం పెడదాము. మీరు ప్రొద్దున్న వచ్చి, సాయంకాలం తిరిగి వెళ్లిపోవచ్చు ఇక్కడినుంచి."


"అలా చేస్తే కంపెనీ వూరుకొంటుందా ?"

"పర్మిషన్ తీసుకోండి."

"అలాగేలే."

రామారావుకి కాపురం తిరుపతికి మార్చటం యిష్టంలేదు. తనంత తాను దేవుడికి లొంగిపోదల్చుకోలేదు. మహత్యం పూర్తిగా చూడాలి అనుకొన్నాడు తను తిరుపతి వెళ్లవలసిన పరిస్థితులు తోసుకురావాలి. తనంత తాను వెళ్లకూడదు. విజయమీద ఉన్న ప్రేమకొద్దీ ఆమె మాటను త్రోసివెయ్యలేదు పర్మిషన్‌కి రాస్తానన్నాడే కాని రాయలేదు

అది వేసవికాలం. పైగా చీకటి రాత్రిళ్ళ



ప్రత్యక్షదైవం

క్రింద ఒక వాచ్‌మాన్‌ని పడుకోబెట్టి, పైన డాబామీద భార్యాభర్త లిద్దరూ పడుకునేవారు. రాత్రిపూట దూరంగా రైలుబ్రిడ్జి, తిరుపతి కొండమీద లైట్లూ చూస్తూ విజయ మేల్కొనేది. రెండవ వాచ్‌మాన్, రాత్రిపూట డ్యూటీ వాడు. ఇంటిచుట్టూ తిరుగుతూండేవాడు. వాడి దగ్గర మంచి బాకూ, గట్టి దుడ్డుకర్రా ఉండేది. రామారావు హాయిగా నిద్రపోయేవాడు. విజయకు ఎక్కువసేపు నిద్ర పట్టేదికాదు. చీమ చిటుక్కుమన్నా వాచ్‌మాన్‌ని పిలిచి చూడమనేది. ఒక్కొక్కప్పుడు మొదటి వాచ్‌మాన్‌ని డాబామీదే పడుకోమ్మనేది.

ఒకనాటి అర్ధరాత్రి రామారావుకు మెలకువ వచ్చింది. చుట్టూ చీకటి. ఎక్కడనుంచో 'టక్' 'టక్' మని శబ్దం వినిపిస్తోంది. తన ప్రక్కన విజయ గాఢనిద్రలో ఉంది. ముందర ఆ శబ్దం బాతురూముకి ఉన్న రేకు తలుపు, గాలికి గోడకి కొట్టుకోవడంవల్ల వచ్చిన శబ్దమేమో నను కున్నాడు. కాని ఆ శబ్దం వేరు. ఇది గట్టిగా సుత్తితో కొడుతున్నట్లు టక్కు, టక్కు మని వినిపిస్తోంది, జాగ్రత్తగా వింటే.

అవాళ వాచ్‌మాన్ డాబామీదనే పడుకున్నాడు. రామారావు చప్పుడు చేయకుండా వెళ్లి వాణ్ణి లేపాడు. లేపి క్రిందనుండి వస్తున్న శబ్దం వినమన్నాడు వాడూ అనుమానంగా ఉందన్నట్లు తల వూపాడు. బాటరీలైటూ, కర్రా తీసుకున్నాడు. ఇద్దరూ మెట్లు దిగడం ప్రారంభించారు. మెట్లు సగం దిగుతూనే వాచ్‌మన్, 'దొంగ', 'దొంగ' అని అరుస్తూ కర్ర ఎత్తి ఒక వ్యక్తిని కొట్టబోయాడు. కాని దొంగలు వీళ్ళు క్రిందకి రావడం కనిపెట్టి పారిపోయారు. ఒక్కడు మాత్రం చేతిలో పెట్టె ఉండటంవల్ల మెల్లిగా నడుస్తున్నాడు. వాచ్‌మన్ అరుపులు విని, పెట్టె అక్కడ పారేసి వాడుకూడా పరుగెత్త నారంభించాడు. వాచ్‌మన్ వాణ్ణి వెంబడించేవాడే కాని, డాబామీద విజయ ఈ కేకలకు మేల్కొని, భర్త కోసం చూసి "ఏమండీ" "ఏమండీ"అని అరుస్తూండడంవల్ల, రామారావు, వాచ్‌మన్ మళ్లీ మేడమీదకు వెళ్లారు విజయకు ధైర్యం చెప్పటానికి. విజయకి జరిగింది చెప్తూ క్రిందికి బ్యాటరీలైటు వేసి చూడగా దూరంగా అయిదు ఆకారాలు చీకటిలో కదిలిపోతూ కన్పించాయి. వాచ్‌మన్ డాబా దిగి, చుట్టూ వెతికి, ఒకమూల కాళ్ళు, చేతులూ కట్టబడివున్న నైట్ వాచ్‌మన్‌ని చూసి నోట్లో గుడ్డలు తీసి, కాళ్ళు చేతులూ విప్పి, వాణ్ణి రామారావు దగ్గరికి తీసుకువచ్చాడు వాడు వస్తూనే రామారావు కాళ్లమీద పడి ఏడవడం ప్రారంభించాడు. వాడు ఇంటిచుట్టూ తిరుగుతూంటే వెనకాల నుంచి ఇద్దరు వచ్చి నెత్తిమీద నుంచి గట్టి గుడ్డ వేసేశారట. అప్పుడు నలుగురైదుగురు చేరి ఆర కాళ్ళు చేతులూ కట్టేశారట. వాళ్ళు ఎలా వచ్చారో గాని పెరట్లోంచి వచ్చారట. అంటే సాయంకాలమే పెరట్లో దూరి ఏ బాత్ రూమ్‌లోనో దాక్కున్నారన్నమాట.

ఇవన్నీ వింటూ విజయ గడగడ వణికిపోసాగింది. అప్పుడు నలుగురూ క్రిందకి వెళ్లి ఏమున్నాయో, ఏం పోయినాయో చూసుకోవడం ప్రారంభించారు. విజయకు రామారావు ధైర్యం చెబుతున్నా, కళ్లమ్మట నీళ్లు కారిపోతున్నాయి. ఇల్లంతా బావురుమన్నట్లుంది. తలుపులన్నీ తీసుకున్నాయి. పెట్టెలన్నీ తెరచిఉన్నాయి. దొంగలు అన్నీ ఖాళీ చేశారు. పెట్టెలన్నీ బ్రద్దలు కొట్టారు. ఇంట్లో ఉన్న వెండి, బంగారం, డబ్బూ, బట్టలూ సమస్తం దొంగ లెత్తుకు పోయారు. రామారావు విజయ వంక చూశాడు. విజయ "డాబామీద కొకసారి వెళ్దాం రండి" అంది.

నలుగురూ డాబామీదికి వెళ్లారు విజయ తన మంచం దగ్గరికి వెళ్లి పరుపుమీద ఉన్న తలగడా తీసింది. గలీబు తీసేసి తలగడా చింపి, లోపల్నుంచి నెక్లెసు పెట్టె, వెండి కంచం, ఇంకా బంగారవు గాజులూ, చంద్రహారం, చిన్న చిన్న వెండి ప్లేటులూ వగైరా బయటకు తీసింది. ఒక చిన్న పెట్టెలో తన రవ్వల దుద్దులు తీసింది. రామారావు వాటిని చూచి కొంత తేరుకొన్నాడు. 'బ్రతికించావు. నీకు మంచి ఉపాయమే తట్టింది' అన్నాడు.

విజయ, "మునిరామయ్యగారు చెప్పారు, లేకపోతే ఇవి కూడా పోయేవి" అంది.

మళ్లీ అందరూ డాబా దిగి, వాచ్‌మన్‌ల చేత దూరంగా పారవేయబడ్డ వస్తువులన్నీ తెప్పించారు. కొన్ని గ్లాసులూ, గిన్నెలూ, వెండివి పోయా యనుకున్నారు. బట్టలన్నీ పోయాయి. కొద్దిగా డబ్బు కూడా పోయింది. చిన్న చిన్న వస్తువులు చాలా పోయాయి. దొంగలు పడడం వల్ల వస్తునష్టం కన్నా, కలిగిన భీతాహం ఎక్కువది. తెల్లవారగానే విజయ ఆ యింట్లో ఒక్క క్షణం ఉండనంది. రామారావు కూడా కంపెనీకి వైరుచేసి రెండు రోజులు సెలవు తీసుకొన్నాడు.

ఇద్దరూ కలిసి తిరుపతి వెళ్లి, ముందర సత్రంలో దిగారు. రామారావు అవాళల్లా తిరిగి దక్షిణమాడవీధిలో ఒక యిల్లు కుదిర్చాడు. అవాళ రాత్రి సత్రంలో గడిపి మర్నాడు ప్రొద్దున్న ఆ యింట్లో దిగారు. రేణిగుంట నుంచి సామాను గూడా తెప్పించేశారు. అవేళే రామారావు, తను తిరుపతిలో కాపురం పెడుతున్నట్లూ, ప్రొద్దున్న పూట రేణిగుంట బస్సుమీదో, ట్రైను మీదో వెళ్లి పని చూసుకుని సాయంకాలానికి తిరిగి వచ్చేస్తానని, కంపెనీకి తెలియజేశాడు. ఆ యింటి యజమానులు వైష్ణవ వృద్ధ దంపతులు. విజయను చూసి వాళ్ళు చాలా స్నేహం కనబర్చారు. రామారావుకి కూడా హాయిగా ఉంది.

మర్నాడు తెల్లవారుజామున రామారావుకి శ్రవణపేయంగా వైష్ణవస్తోత్రాలు సంస్కృతంలో వినిపిస్తూంటే లేచి వీధిలోకి వచ్చి

చూశాడు. పదిహేను మందికి పైగా, సంస్కృత విద్యార్థులూ, అధ్యాపకులూ కలిసి స్వామిమీద స్తోత్రాలన్నీ చదువుకుంటూ, తమయొక్క భక్తి శ్రద్ధల్ని వినేవారికి కూడా ప్రసాదిస్తూ, గోవింద రాజస్వామి ఆలయం చుట్టూ ఉన్న వీధుల్ని పావనం చేస్తున్నారు. రామారావు మనస్సు కూడా అర్ద్రీభూతమైంది భక్తి భావనతో.

తిరుపతి ఎప్పుడూ యాత్రికులతో కోలా హలంగా ఉంటుంది. రామారావుకి మనస్సులో అనుక్షణం తన భార్యతో అన్న మాటలూ, తరువాత జరిగిన సంఘటనలూ జ్ఞాపకం వస్తున్నా, వాటిని అహంభావంతో తోసేసుకు తిరుగుతున్నాడు. విజయకు ఎప్పుడు కొండమీదికి వెళ్లి స్వామిని దర్శనం చేద్దామా అని ఉంది.

ఆవాళ ఆదివారం. రామారావు రేణిగుంట వెళ్ల దల్చుకోలేదు. ప్రొద్దున్నే కాఫీ త్రాగి ఏదో నవల పట్టుకొని చదువుతూ కూర్చున్నాడు. విజయ వంట చేస్తోంది. బయట కారు హారన్ మ్రోగింది. రామారావు కిటికీలోంచి చూశాడు. తన యింటి ముందు కారాగింది. అందులోంచి తమ కంపెనీ మద్రాసు మానేజరు, విశ్వనాథయ్యరు దిగి వస్తున్నాడు. రామారావు బయటకు వెళ్లి ఆయనకు నమస్కరించి లోపలికి తీసుకువచ్చాడు. విశ్వనాథయ్యరు భార్య కూడా వచ్చింది. విజయ వచ్చి ఆమెను లోపలికి తీసుకెళ్లింది. విశ్వనాథయ్యరు రామారావు ఇంట్లో దొంగలుపడటం గురించి అడిగాడు. రామారావు జరిగిందంతా చెప్పాడు. విశ్వనాథయ్యరు చాలా నొచ్చుకొన్నాడు.

ఒక పావుగంట మాట్లాడిన తరువాత విశ్వనాథయ్యరు తనెందుకు తిరుపతి వచ్చిందీచెప్పాడు.


"కొండమీదికి వెళ్దామని బయల్దేరాను. ఇంతలో నువ్వు యిక్కడ ఉన్నావని జ్ఞాపకం వచ్చింది. సరి మీ యిద్దరు కూడా బయల్దేరండి. పోయి, రేపు తిరిగి వచ్చేద్దాం."


రామారావు ఏమీ మాట్లాడలేకపోయాడు తన అధికారి స్వయంగా కుటుంబంతో వచ్చి, తమ నిద్దరినీ కొండమీదకి రమ్మంటూంటే వెళ్లక పోవడం బాగుండదు. వెంటనే "సరే" నని అని, భార్యను తయారవమని చెప్పాడు.

పది నిముషాల్లో రామారావూ, విజయా అప్రయత్నంగా, అకస్మాత్తుగా కొండమీదికి వెళ్ళడానికి బయల్దేరడం జరిగింది. కారు ఘాట్ రోడ్డు వెంబడి వెళ్తూంటే ప్రక్కన అధికారి మాటలు వింటూ, రామారావు తన అహంభావాన్ని పూర్తిగా వదులుకున్నాడు.


నిత్యకల్యాణం పచ్చతోరణంగా వుండే తిరుమలను చూసి రామారావు తను అన్న మాటలకు పశ్చాత్తాపం చెందాడు. స్వామి దర్శనం చేస్తూ, విజయా, రామారావూ, పులకితగాత్రులై నమస్కరించారు. ఆలయంలోంచి తిరిగి వస్తూంటే విజయ మెల్లిగా రామారావుకి వినిపించేట్లు 'స్వామి చాలా మహత్యం కలవాడు కదండీ ?" అంది.

రామారావు చిరునవ్వు నవ్వుతూ "అవును. స్వామి మొక్కుబడి మరీ మహత్యం కలది" అన్నాడు. విశ్వనాథయ్యరుగారు తన జీవితంలో ఎన్ని సంఘటనలు, స్వామి మహిమను చాటేవి జరిగాయో చెప్తున్నారు. రామారావు శ్రద్ధగా వింటున్నాడు. ★





పోయిన పన్నీరు బుడ్డి



శోభనం గదిలో ఉంచిన పన్నీరుబుడ్డి మాయమైంది.

అన్నపూర్ణమ్మగారి అనుమానం......?

'రాఘవమ్మ పెళ్ళికి మూడు రోజులు ముందుగా వచ్చి కూర్చున్నా రవ్వంత వస్తువు పోగొట్టుకోలేదు చూశారా' అంటోంది సగర్వంగా అన్ని వస్తువులు సర్దుకుంటున్న అన్నపూర్ణమ్మ ఆయన గారితో.

'చాల్లేవే సంబరం, ఇల్లలకగానే పండుగైందా సరంజామా యావత్తు సర్దుకుని స్వగృహం చేరేక అందుగాని ఆ మాట' అన్నారు నాయుడుగారు.

'ఆ....మీరెప్పుడూ యింతే ఇంకా ఏమున్నాయని. ఆ బొట్టు భరిణ, గంధపుగిన్నె అవీ లెదర్ బాగ్‌లో సర్దేస్తే తిన్నగా ఇంటిముఖం పట్టచ్చు'. బిగ్గరగా 'అమ్మాయి! ఆ చివరిగదిలోవున్న ట్రే ఇలా పట్రా' అంది ప్రమిల నుద్దేశిస్తూ.

రావుబహద్దుర్ రామచంద్రరావునాయుడుగారు విజయవాడలో పెద్ద పొగాకు వ్యాపారస్తులు. ఇద్దరే యిద్దరమ్మాయిలు. నిర్మల, ప్రమిల. వియ్యాల వారికి సరియైన విడిది దొరకనందున విశాలమైన స్వగృహం వదులుకొని కమ్మ హాస్టల్లో అతి వైభవంగా పెళ్ళి జరిపించారు. మూడు రోజులు ముందుగానే పెళ్ళివారు తరలివచ్చారు. ఏవిధమైన లోటుపాట్లు లేకుండా సనాతన, అధునాతనాచారాలు లాంఛనయుక్తంగా జరిపించి, మెప్పించి, మురిపించి పంపారు పెళ్ళివార్ని. ఇక నాయుడుగారు కుటుంబసమేతంగా గృహోన్ముఖులయ్యారు.

'ఇదుగో నమ్మా ట్రే పన్నీరుబుడ్డీ దాచేశావా' అంటూ పరుగు పరుగున వచ్చింది పదేళ్ళ ప్రమిల

'ఓసి నీ మచ్చమాసిపోను తెలిపి తెల్లారినట్టేవుంది ఇప్పుడేగా లోపల పెట్టేద్దామని నిన్ను తెమ్మంది. నలుసో నాణ్యమో కనపడకపోవడానికి అక్కడే బాగా వెతుకు' అంటూ వక్కపెట్టున గబగబావెళ్ళి తానూ వెతుకనారంభించింది. అందరూ కలిసి గది గదీ, మూలమూల, సందు సందు, పెట్టె పెట్టె గాలించి వదిలిపెట్టారు ప్రతీ సామాను తీసిందేతీసి, సర్దిందే సర్ది, చూచిందే చూడ్డం మొదలుబెట్టారు నిష్ప్రయోజనమైంది పాలిపోయిన ముఖంతో తప్పిపోయిన పసిబిడ్డ తల్లిలా ఇల్లు చేరుకున్నారు. ఇల్లంతా నిశ్శబ్ద మావరించినా మస్తిష్కంలో కల్లోలాలు ముసులుతూనే ఉన్నవి.

ఏ ముప్పై తులాల వెండైనా ఉండివుంటుంది. సరిక్రొత్తది. మెరుపైనా తగ్గలేదు. ముచ్చటైన మదగజం తొండం ద్వారా జలాలు కురుస్తున్నట్లుంటుంది. పన్నీటిజల్లు తల్చుకు తల్చుకు కుమిలిపోయింది అన్నపూర్ణమ్మ. కట్టలుతెంచుకు ప్రవ

హించే పేరులా పారింటి వాళ్ళు. పెవరడ్డు పెట్ట లేరు. నాయుడుగారింట్లో పన్నీరుబుడ్డి పోయిం దంటే పోయిందన్నారు.

అంతటా గుస గుసలు అలుముకు పోయినయి. నలుగురైదుగురు కలిసి ఒక ఇంట్లో జేరి నవ్వుకునేవాళ్ళు కొందరు, అదేంటమ్మా అంత అజాగ్రత్త. ఒకళ్ల వస్తువు తీసుకున్నప్పుడైనా జాగ్రత్తగా నుండక్కరలే అని నీతులు పల్కేవారు కొందరు. కానీకి కరువైనట్లు బదులు పుచ్చుకోక పోతే బజారునుండి పెళ్లి సామాన్లతోపాటు ఒకటి కొని తెప్పించుకో కూడదు, అని సలహాలు చెప్పే వాళ్ళు మరికొందరు, రాఘవమ్మకే పెత్తనం ఇచ్చి నందుకు శుభ్రంగా తల గొరిగింది, ప్రతిఫలం అనుభవించనీ అని కసి తీర్చుకున్న అసూయాపరులు బంధువర్గంలో వారు కొందరు. ఇలా ఎందరెందరో ఎన్ని రకాలుగానో ఇచ్చినవార్ని గూర్చి, పుచ్చుకున్న వార్ని గూర్చి, అపహరించివుండుననే అనుమానస్తు లనుగూర్చి పలువిధాలుగా ఆడిపోసుకున్నారు.

కార్చిచ్చులా క్షణంలో ఊరంతా వ్యాపించ డానికి కొన్ని ప్రబల కారణాలు లేకపోలేదు. పన్నీరు బుడ్డి తమది కాకపోవడమే ప్రథమ కారణం. ద్వితీయంగా అంత పెద్దరాబడివున్న పలుకుబడిగల నాయుడుగార్కి ఒక్క పన్నీరుబుడ్డి కొరత కావడం. తృతీయంగా రాఘవమ్మ పెళ్లింటో శాసిగలా పనులు చేయడం

ఎంతమట్టుకు అమ్మలక్కలు అంతగా ఉం వాడా ఏకవ్యైయ్యేట్లుగా ఏ కరువు పెట్టడం దేనికి అనుకుంది అన్నపూర్ణమ్మ. సెక్షన్ 144 అమలులో పెడితే బాగుండుననిపించింది. కాకుల్లాంటి లోకుల ప్రసంగాలను, తనబోటిది అంతగా పట్టించుకో వడం వ్యర్థమని తనలో తను తమాయించుకుంది. కాని తన యింటికి నాల్గో యింట్లోవున్న కొత్తగా కాపురం బెట్టిన కాత్యాయినిమీదికి మనసు మళ్లింది. ఆమె ఎలాంటిదో తనెలాంటిదో ఒకరి కొకరి కెంత అన్యోన్యత లేకపోతే ఈ పెళ్లి ఖర్చులో మళ్ళీ ఆ ఖర్చెందుకని సరిపుచ్చుకొని బదులు తెచ్చుకుంది. అంతే అంతవరకు అతిసమంజసంగానే వుంది మరి యిప్పుడో పోగొట్టుకున్నాక ఆమె మట్టుకు అందరికి మల్లే ఆడిపోసుకోకపోయినా బాధ పడకుండా వుంటుందా. చటుక్కునలేచి ఒక్కసారి ఆమెతో జరిగినవిషయము అంతా చక్కజెప్పివస్తే మర్యాదగా కూడా వుంటుందని ఆయనగారు కూడా చెప్పారు అని చెదిరిన ముంగురులు సవరించుకుంటుండగానే ప్రత్యక్షమైంది కాత్యాయిని

'ఏమ్మా నువ్వేవచ్చావా నేనిప్పుడు నీ వద్దకే బయల్దేరబోతున్నాను' చేతులు నలుపుకుంటూ, 'చూశావా ఎంత పని జరిగిందో కలలో కూడా అనుకోలేదు ఇలా జరుగుతుందని' అని నీళ్ళు నములుతూ కూర్చుండిపోయింది అన్నపూర్ణమ్మ

'నరేం ఫరవాలేదు పిన్నిగారూ! మీరేం బెంగ బెట్టుకోవద్దు అందుకే ఆ వార్త అటు చెవిన పడ గానే ఇటు మీరెంత అధైర్యపడుతున్నారో అని వచ్చేశాను. వస్తువు మనకు దక్కేయోగంవుంటే దక్కుతుంది. లేకపోతేపోతుంది. అది ఎవరి దగ్గర జరుగుతేనేం. అంతా విధి విలాసం ' అంది ఎంతో ఓర్పుతో ఓదారుస్తూ.



"ఇలా అవుతుందనే గొడుగు నాచేతికి యిమ్మనిచెప్తే విన్నారామరి ...?"

యస్. రంగారావు (పాలకొండ)

'నీదెంత విశాలహృదయం కాత్యాయినీ! ఇలా ఎవరనగలరు చెప్పు? నీవంత మాటన్నావంటే నాకదే వెయ్యి ఏనుగుల బలం! నీ ఋణం ఎన్నటికీ వుంచుకోను' ఏదో ఆలోచిస్తూ, 'చామనచాయగా పొడుగ్గా ఒకావిడ వచ్చిందే పెళ్లికి, రాఘవమ్మ అని—వరసకి మరదలు—ఆవిడ మీదే అనుమానంగా వుంది అదేదో తేలగానే నీ వస్తువు నీకు ముట్టజెబుతాను నీ మేలు ఈ జన్మలో మరిచిపోలేను కాత్యాయినీ

'అదుగో మళ్లీ ఆ మాటే అనకండి. నేనే ఎక్కడైనా పారేసుకుంటే మిమ్మల్ని చేయించిపెట్టమని కోర తానా. మీరు చేయిస్తారా? ఇలాంటి సంఘటనలు జీవితంలో సకృత్తుగా జరుగుతుంటవి. అందుకు గాను ఇంతవరకు ఏపుగా ఎదిగిన మన స్నేహలత ఏవిధంగానూ వాడనీయరాదు ఇదే నే మనస్ఫూర్తిగా కోరేది. తెలిసిందా వెళ్లొస్తా పిన్నిగారూ' అంటూ పెద్ద తత్త్వవేత్తలా తరలిపోయింది

"ఎంత సమ దృష్టి!" అచ్చెరు వందింది కాత్యాయిని చాలా మంచిదని, తనకు బాగా తెలుసు. కాని తన చెవులను తానే నమ్మలేకపోయింది. కాత్యాయిని ఇ..ం త....మ...ం...చి...దా ఎంత నిరుపమాన గుణ సంపద. నిజంగా సంపదంటే అదే. అదే ముమ్మాటికి వ్యక్తి జీవితాన్ని వెన్నంటివచ్చే శాశ్వత సంపద.

* * *

గాఢ సుషుప్తి జగత్తునంతా ఆయస్కాంతంలా ఆకర్షిస్తోంది కిటికీగుండా నూతన వధువులా తొంగి తొంగి చూస్తున్నాడు నింగినున్న నిశాచరుడు. తలిదండ్రు లిరువురి మధ్య ప్రశాంతంగా పవ్వళించివుంది ప్రమిల. తొలగిన దుప్పటిని సవరించుకుని ఒత్తిగిలి పరుండడం గమనించి 'అన్నపూర్ణా' అని అతి మృదువుగా పిలిచారు నాయుడుగారు. ఇంచుక చలించి వారికి కూడ నిదురపట్ట లేదని గమనించి 'ఆ' అన్నది హీనస్వరంతో

'అసలు పన్నీరుబుడ్డి పెళ్లింట్లోకి ఎప్పుడు తీసుకువెళ్లింది. ఎవరెవరు వాడింది నీకు గుర్తున్న మట్టుకు వివరించి చెప్పు' డిటెక్టివ్‌లా యోచిస్తూ.

'పెళ్లంతా జరిగిపోయింది' నిదానంగాలేచి కూర్చుని తలపంకిస్తూ

'శోభనపుగది శృంగారమంతా జరిగిపోయింది.'

'ఊ. ఐతే, ఎవరు పూనుకుంది'

'ఇంకెవరు రాఘవమ్మే'

'ఆ ...'

'ఆ పనంతా తానే స్వయంగా చూస్తానని ఉత్సాహంగా వుర్రూతలూగిందండీ'

'ఊ . ఊ . చెప్పు ఆ తరువాత' ఆత్రుతతో

'అన్ని రకాల మిటాయిలు పువ్వులు'

'అబ్బ! గది అలంకరణకాదే నాకు కావలసింది' చిరునవ్వుతో 'సరే బాగుంది చెప్పనివ్వండి పూర్తిగా. బల్లమీద మిఠాయిలు, తమలపాకుల పళ్లెంతో బాటు కుంకుమభరిణ గంధపు గిన్నె, సెంటు బుడ్డీ, పన్నీరుబుడ్డివున్న ప్లేటు కూడ పెట్టి

వుంచింది. అమ్మాయిని చిట్ట చివరకు గదిలోకి పంపి గడియవేసి వచ్చింది ఆవిడే అంతే ఆ తెల్ల వారిబండికే అందరితోపాటు తనూ వెళ్ళిపోయిం దిగా అందర్నీ సాగనంపి సర్దుకుందామంటే అది తప్ప మిగతావన్నీ ఉన్నాయి అదేమి చోద్యమో!' తిరిగి ఎందులోనో నిమగ్నమైపోయింది.

'ఎంత నేర్పరితనం' అచ్చెరువందారు నాయుడు గారు శర్విలకుని చోరనైపుణ్యాన్ని అభినందించిన చారుదత్తుడిలా.

చటుక్కున 'ఏమండీ' చేయి వూపుతూ 'రేపు ఉదయం బండికి ఏలూరువెళ్ళి ఆవిడ్ని నయానో భయానో ఒప్పించి విడిపించి తెస్తాను.'

ఎలాగో 'ఊ' అనిపించింది అన్నపూర్ణమ్మ తీస్తాగా తడాఖా, చూపిస్తా నా చలాకీ, పట్టుకొస్తా

పన్నీరుబుడ్డి అంటూ అకస్మాత్తుగా ప్రయాణ మైంది

ముప్పయి వసంతాలు చూచిన రాఘవమ్మ వెండి చెమ్చాతో పుట్టింది కాకపోయినా అత్తవారింట్లో ఏ కొరతాలేదు పైగా భర్త అతి ఉత్తముడు భార్య చేస్తూన్న పనికి పరాభవమంతా తానే అనుభ విస్తుంటాడు ఆమెకు బదులుగా నెలకి కనీసం మూడు వందలైనా ఉంటుందీతని ఆర్జన పైగా ముగ్గురే పిల్లలు ఇక తనకేలోటని ఈ వృత్తి ప్రారంభించింది అది కేవలం ఆమె కొక హాబీ అయిపోయింది ప్రతి పెళ్ళిలోను తగుదునమ్మా అని తయారవుతుంది ముందుగానే తను చేస్తూన్న పని దోహదంగా మాట నేర్పరితనం బాగావుంది

మొన్న ప్లీడర్ గారింట్లో వెండి పౌడర్‌డబ్బా ఆవిడ తీసిందనే తేలిందిగా కలెక్టర్‌గారింట్లో కాటు క్కాయి చక్కా పట్టుకుపోయింది సీతమ్మగారింట్లో వారసాలకువచ్చి, సరిగంచు సిల్కు చీర లాగేసింది

ఇంకెన్నిచేస్తే తృప్తి ఉంటుంది సరే తనకు మట్టుకేమంత దగ్గరని తన వేలు విడిచిన మేన మావ కోడలి చెల్లెలి ఆడ బడుచుకదా! ముందు గానేవచ్చి పెత్తనమంతా పైన వేసుకుని చివరకిదా తనకు చేసిన ప్రత్యుపకారం! ఇత్యాది ఆలోచ నల్తో వేడెక్కిన అన్నపూర్ణమ్మ మదితోబాటు మార్తాండుడు చండప్రచండంగా నడి నెత్తిన తాండవ మాడుతున్నాడు ఇల్లు చేరుకుని రిక్షావాడి చేతిలో డబ్బులు పడేసి చేతి సంచితో ఆ యాస పడుతూ తలుపు తట్టింది

రాఘవమ్మ ఆశ్చర్యపోతూ

'రండి రండి లోపలకు ఏమిటి వదినా యిలా వచ్చేశారు ఒక కార్డు ముక్క వ్రాస్తే ఆయన స్టేషన్‌కు వచ్చేవారుగా 'కాళ్ళు కడుక్కోడానికి నీళ్ళు తేవే నా తో పా టు నువ్వూ నిల్చుండిపోతావే, పనిగత్తెను పురమాయించింది

నిట్టూరుస్తూ, కుప్పలా కుర్చీలో కూర్చుంటూ 'నేనేమీ నీ ఆతిధ్యం పొందడానికి రాలేదు నీ వింత వరకు చేసిన సపర్యచాలు!' కడిగింది

"అదేమిటి వదినా నేనేం చేశాను ఎందుకలా అను కుంటున్నారు అసలేం జరిగిందో చెప్పండి'

"ఓసి నీ మచ్చ మాసిపోను! ఎంత నంగనాచివే నా కళ్ళల్లోనే దుమ్ముజల్లుతున్నావే మారు మాట్లాడ కుండా మ ర్యా ద గా పన్నీరుబుడ్డీతెచ్చి నా కప్ప గించు" లేచి గంభీరంగా నుంచుంది

'ఆనాడురాత్రి గదిలో అన్నిటితోబాటు అదీ పెట్టేసి ఇవతల కొచ్చేశాను అంతే అందరితో కలిసి నేనూ చక్కా వచ్చాను ఇదివరకందరూ కలిసి నా కంటగట్టిన బిరుదు పర్యవసానం నీవిలా నూటిగా నన్నడుగుతున్నావు!'

'నీవు తప్పితే ఇంకెవరూ ఈ పనిచేసి ఉండరు ఆ టైమ్‌లో పనివాళ్ళు కూడ ఇంటలేరు' ప్లీడర్‌లా పల్కింది

'ఇది మరీ బాగుంది పాపాలకు భైరవుడిలా నేనే దొరికానన్నమాట నీకు' రోషంతో అన్నది

'అధిక ప్రసంగంమాని పన్నీరుబుడ్డి త్వరగా తెచ్చియివ్వు బండి టైమ్ అయింది' ప్రసంగం పరాకాష్ట నందింది


'వదినా!' అరిచింది


లోపలికి పోయింది

దొంగని దొంగ అంటే ఏ దొంగ అవునంటాడు? ఇంతే యిదే దీనికి తగిన మందు తన పాచిక పారిం దని సంతోషపడ్డది రాఘవమ్మ కొన్ని స్నోబుడ్లు, పౌడరుడబ్బాలతో బయటికివచ్చింది మధ్యనున్న బల్ల మీదవుంచి 'ఇవిగో ఇవి నేను నిర్మల దగ్గర చూచి బాగున్నవని వాడి చూద్దామని తీసుకొచ్చాను ఇంతే ఇక నన్నేమి చేసినా సరే నే నింకొక వస్తువు ముట్టుకో లేదు


'ఆ ఆ ఎంతపని చేశావు కొత్త పెళ్ళి కూతురుకదా అని ఖరీదుగల టాయిలెట్ సామా న్లన్నీ కొనియిచ్చి పంపుతే అయ్యో అది నోరు తెరిచి ఎవర్నడుగుతుంది అసలే కొత్త అందులో పళ్ళ మారిన సిగ్గు ఎంత పాడుపని చేశావు' అని చెడా మడా తిట్టి, చీదరించుకుని పట్టలేనంత ఆగ్ర హంతో రొప్పుతూ రోజుతూ ఇంటికొచ్చిపడ్డది.

* * *





పిల్లలందరికీ ఇష్టం
బ్రౌన్ అండ్ పాల్సన్‌వారి బ్లామాంజి



బ్రౌన్ అండ్ పాల్సన్
సువాసనగల కార్న్‌ఫ్లవర్

బ్లామాంజి నోట్లోవేయగానే కరిగిపోయే అత్యుత్తమ ఫలాహారము దీనిని మీరు బ్రౌన్ అండ్ పాల్సన్‌వారి సువాసనగల కార్న్‌ఫ్లవర్‌తో చేస్తే సర్వదా భోగ్యమైన సఫల సిద్ధం. ఎందుచేత ననగా బ్రౌన్ అండ్ పాల్సన్‌వారి కార్న్‌ఫ్లవర్ మెత్తని సమాన చిక్కదనముగా మిశ్రమమగును ఏమాత్రమూ ముద్ద' కరుడు కట్టదు అది 5 రుచికరమైన సువాసనలలో లభించుచున్నది వనిల్లా, రాస్‌బెర్రీ, కారమెల్, స్ట్రాబెర్రీ, పైనాపిల్ బ్రౌన్ అండ్ పాల్సన్‌వారి ఇతర వివిధ రకములు, పేటెంట్ కార్న్‌ఫ్లవర్, రైస్లీ వెరైటీ కస్టార్డ్స్, కస్టార్డు పౌడరు.



బ్రౌన్ అండ్ పాల్సన్
ఫ్లేవర్డ కార్న్‌ఫ్లవర్

కార్న్ ప్రాడక్ట్స్ కొ., (ఇండియా) ప్రయివేట్ లి.,



ఉచితం. ఉత్సాహకరమైన కొత్త ఫలహారముల ఉచిత పుస్తకము కోసం ఈ కూపన్, పూరించి పంపండి ఇంగ్లీషు, హిందీ, తమిళం, తెలుగు గుజరాతీ, మలయాళం, మరాటీ, ఉరుదు లేక బెంగాలిభాషలలో లభించును (అక్కర్లేని భాషను కొట్టివేయండి,)

తపాలా ఖర్చుల నిమిత్తం 25 న. పై. తపాలా బిళ్లలను నేను ఇందుతో పంపితిని.

శ్రీ, శ్రీమతి, కుమారి..........................

....

చిరునామా....................................

....

డిపా. నం. Λ[illegible]V-

కార్న్ ప్రాడక్ట్స కొ. (ఇండియా)
ప్రైవేట్ లిమిటెడ్.
పోస్టుబాక్సు నం 994, బొంబాయి 1
ఈ బహుమతి భారతదేశంలో మాత్రమే

భారతదేశంలో ఏజెంట్లు: ప్యారి & కం లి.

పోయిన పన్నీరుబుడ్డి

నాయుడుగారు బిజినెస్ పనిమీద పొరుగూరు వెళ్ళారు రెండు మూడు రోజులకిగానీ తిరిగిరారు ఈలోగా ఆయనకు వచ్చిన ఉత్తరాలు మాగజీన్లు కట్ట కట్టగానే టేబుల్‌మీద బరువుగా ఆయన రాక కోసం నిరీక్షిస్తున్నై అన్నపూర్ణమ్మ అవేమీ పట్టించుకునే స్థితిలోలేదు శారీరకంగా స్వస్థతఉన్నా మానసికంగా అది కోల్పోయి ఎవరితోనూ కలియక ఇంత వండుకొని పిల్లకు పెట్టుకుని తనొక ముద్ద తింటూ కాలం గడుపుతుంది పుట్టినది మొదలు ఎడబాయని పెద్దమ్మాయి దూరమైంది కాక యిదొక కలత ఆమెను కెలికినట్టయింది పైగా ఏలూరువెళ్ళి వృథాగా నోరు ఖాళీ చేసుకుని ఐన వాళ్ళతో వెరిలి పడ్డది ఇవన్నిటిని ఒక ప్రక్కకు జేర్చి తూకంవేస్తే కాత్యాయిని తన పట్ల వర్తించిన వైఖరి వైపే ముల్లు వంగి చూపుతుంది

నాయుడుగారు వూరునుండి రానే వచ్చారు తన పనులన్నీ పూర్తి చేసుకుని ఒక ఉత్తరం మాత్రం ఆత్రంగాతీసి గట్టిగా చదువనారంభించారు

హైదరాబాదు,
20—2—61

మ మామగార్కి

చి నిర్మల కులాసాగానే కాలం గడుపుతోంది నేను ఈరోజే కాంపునుండి తిరిగి వచ్చాను మీకిది వరలో నే వ్రాద్దామంటే తీరిక చిక్కలేదు ముఖ్యంగా యిప్పుడు వ్రాయడానికి కారణం వివాహానంతరం ఆచార యుక్తంగా వదినావాళ్ళు మీ పన్నీరుబుడ్డి తీసుకు వచ్చారట మీరిపాటికే ఎవరు తీశారో అన్న సందిగ్ధావస్థలో ఉండివుంటారు నాకు కాంపుకు వెళ్ళి రావడంలో బొత్తిగా తీరుబడి లేనందున ఆలస్యంగా తెల్పడమైంది ఈ విషయం పని తొందరలో చి నిర్మలకు కూడా చెప్పలేకపోయాను క్షమించండి

ఇట్లు,
మీ అల్లుడు

తన వేలితోనే తన కన్ను పొడుచుకున్నట్లయింది 'భలే పని చేశారే వియ్యాలవారు' మబ్బు విడిన చంద్రునిలా అయింది అన్నపూర్ణమ్మ ముఖము

'సరే జరిగిందేదో జరిగింది కొత్త పన్నీరుబుడ్డి ఒకటి చేయించి వాళ్ళకి పంపి అది కాస్తా తెప్పించి కాత్యాయినికివీలైనంత త్వరలో ఇచ్చేదాం' భర్తను పురిగొల్పింది

చివరకు నాయుడుగారికి పన్నీరుబుడ్డి కొనడం తప్పలేదు సరికదా లేని కొరత కొరతగానే ఉండిపోయింది ★

ఉపాధ్యాయుడు — ఒరేయి రంగా, శ్రీరామచంద్రుడు అరణ్యావాసం ఎందుకు చేయ వలసి వచ్చిందిరా?

రంగా—వాల్మీకి, శ్రీరాముడు పుట్టకముందే రామాయణం వ్రాసినందుకు సార్.

ఆకేపాటి కుసుమోహన్ రెడ్డి (కడప)



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

5-4-1961 బుధవారము మొదలు
11-4-1961 మంగళవారము వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారం కుటుంబంలో జరిగే పనులకు ఆటంకాలు వస్తూ వుండటంవల్ల చికాకు అధికమవుతుంది మీరు చేయవలసిన ఖర్చులకు ఆదాయానికి సంబంధం కనుపించదు బాహ్య విషయాలలో అవతలివారి మాటలను లెక్కపెట్టకోకుండా ముందుకు పోగలుగుతారు క్రొత్త మనుష్యులతో స్నేహము, వృత్తికి సంబంధించిన లావాదేవీలు ఆరంభం అవుతవి కొన్ని పనులలో నిదానంగా ఫలితం చేతికి వస్తుంది దైవకార్యాలు తలచుకొన్న ప్రకారం చేయగలుగుతారు బంధువుల వద్దనుంచి శుభవార్తలు వస్తవి ఇతరులకు అప్పులు ఈయటం వంటి భారాలు పైన పెట్టుకొనదగిన సమయం కాదు వారాంతంలో ప్రయాణ సూచన ఉన్నవి 5, 6 తేదులలో నిరుత్సాహం, కార్యభారం, త్రిప్పట

* *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

ఏ పని ఎందు నిమిత్తం చేస్తున్నారో ముందుగా తోచదు తీరా మిగిలిపోయిన తరువాత పశ్చాత్తాపపడటం జరుగుతుంది ఖర్చులు పెరుగుతవి అయితే సంఘ కార్యాలలో ముఖ్యమైన వారి స్నేహం సంపాదించగలుగుతారు ప్రతి విషయంలోను ముందు కలహాలు వస్తూ ఉంటవి చివరకు అనుకూలంగా జరుగుతూ ఉంటవి దూరమందున్న బంధుమిత్రుల వద్దనుంచి వచ్చే వార్తలు అసంతృప్తికరంగా ఉంటవి. గౌరవం నిమిత్తం ఇతరుల కార్యభారం పెట్టుకొనటం మంచిదికాదు ఎవ్వరితోనూ స్వతంత్రంగా ప్రవర్తించలేక పోతారు మితంగా మాట్లాడటం, ఖర్చులు తగ్గించుకొనటం అవసరం మీ ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకొనండి

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

మీచేత పని చేయించుకొంటూ మీకే ఉపకారం చేస్తున్నట్లు మాట్లాడే వారితో జాగ్రత్తగా ఉండండి మీ అదృష్టం ఫలిస్తుంది చాలకాలంగా నెరవేరని వ్యవహారాలు వృత్తికి సంబంధించిన సమస్యలు ఒక మార్గానికి వస్తవి మీ సౌమ్య స్వభావాన్ని కొంతమంది అసమర్థతగా భావించగల అవకాశా లున్నవి పిల్లల మూలంగా శాంతి, సుఖము లభిస్తవి వారం రెండవ భాగంలో మీకు అనారోగ్యం కనుపిస్తుంది ఇతర మార్గాలలో ధనాదాయం ప్రయత్నాలు సక్రమ పద్ధతిలో జరుగుతవి అయితే కొంచెం నిదానంగా అనుకూలిస్తవి కుటుంబంలో మీ మాటకు ప్రోత్సాహము విలువ లభిస్తవి బంధువుల ఇండ్లకు ప్రయాణం చేయవలసి రావచ్చు. విలువగల వస్తువులు కొనే ప్రయత్నాలు అనుకూలించే సమయంకాదు 7, 8 తేదులలో వినోద కార్యక్రమాలు, ధనప్రాప్తి.

గ్రహస్థితి

మిధునంలో అంగారకుడు, సింహంలో రాహువు, మకరంలో గురు, శనులు, కుంభంలో కేతువు, కుంభ మీనాలలో బుధుడు, మీనంలో సూర్య శుక్రులు, వృశ్చిక ధనుర్మకరకుంభాలలో చంద్రుడు

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

మనస్సులో కొన్నివిధాల ఆందోళన, అసంతృప్తితోనూ ఉంటవి. కాని వృత్తి వ్యాపారాలలో మీ కర్తవ్యాన్ని ధైర్యంతో నిర్వహించగలుగుతారు నీచులతో స్వల్పవిషయాలలో కలహాలు తప్పని సరిగా వస్తూఉంటవి మీ కార్యక్రమాలకు ప్రోత్సాహం కలిగించేవారు తక్కువ ఒక ప్రక్కనుంచి ఆదాయం వస్తున్నా ముందుగానే ఖర్చులు ఎదురుచూస్తూ ఉండటంవల్ల శ్రమ తోస్తుంది వ్యవహారరంగంలో శ్రమ మాత్రం అధికంగా ఉంటుంది పిల్లల ఆరోగ్యాన్ని గురించి జాగ్రత్తగా ఉండటం అవసరం సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణము, పూజ జరుపుకొనటంవల్ల కార్యసిద్ధి క్షేమారోగ్యములు, మనశ్శాంతి పొందగలుగుతారు వారాంతంలో బంధువులతో కలహాలు రాగల అవకాశా లున్నవి 9, 10 తేదులలో వస్తునష్టము, వృధా సంచారము, అపవాదులు

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

పనులు నెరవేర్చుకొనటం నిమిత్తం మొరటుతనంగా ప్రవర్తించవలసి ఉంటుంది ఆదాయం బాగానే ఉంటుంది కాని, తలపెట్టిన పని సాధించ జాలకపోతిమనే అసంతృప్తి మాత్రం బాధిస్తూ ఉంటుంది సంఘ కార్యాలలో నిరుత్సాహకరమైన సమయం క్రొత్తవారి మైత్రి లభిస్తుంది ఏ మాట మాట్లాడితే ఏవిధంగా తంటా వస్తుందోననే సందేహం అధికమవుతుంది ప్రయాణాలు సకాలంలో జరుగవు వృత్తి ఉద్యోగాలలో శ్రమగా ఉన్నా పైవారి ఆదరాభిమానాలు లభిస్తవి ముందు ముందు ఉపయోగించగల విలువగల వస్తువులు కొంటారు స్నేహితులవల్ల తగినంత సహాయం లభించదు 10, 11 లలో కుటుంబంలోని వారికి దేహబాధలు, లోగడ ఇతరులకు చెప్పిన మాటకు భంగం వస్తుందేమోననే భయం

* * *

కన్య :

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా)

పదిమందినీ ఒక మార్గానికి తీసుకువచ్చి కార్యం సాధించగలుగుతారు బంధువర్గంలో గౌరవం పొందగలుగుతారు ధన సంబంధమైన చిక్కులు పూర్తిగా తీరవు కాని, తోటివారి సహాయంతో క్రమంగా బండిని నిదానంగా నడుపుకోగలుగుతారు ముఖ్య స్నేహితులతో ఎడబాటు కలిగే అవకాశా లున్నవి దైవ, పుణ్యకార్యాలు జరుపగలుగుతారు వ్యవహారరంగంలో అనుకూలమైన సమయం వృత్తి వ్యాపారాలలో ఇంతకుముందు కనుపిస్తున్న పోటీ, చిక్కులు తొలగిపోయి సులభంగా ముందుకు పోగలుగుతారు. వారాంతంలో మిత్రులకు సంబంధించిన కష్ట వార్తలు తెలుస్తవి. 8, 9 లలో ధనలాభం, ప్రయాణ సూచనలు

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ధైర్యంతో వ్యవహారాలను పరిష్కారం చేయగలుగుతారు మీరు కోరకుండానే సహాయం చేయగల మనుష్యులు లభిస్తారు మీ ఆరోగ్యం మాత్రం బాగుండదు లోగడ చేసిన శ్రమకు ఈ సమయంలో ఫలితం చేతికి వస్తుంది దూరప్రయాణాలు చేయవలసివస్తుంది పరిస్థితులకు అనుగుణంగా మీ మాటలలోను, మీ పనులలోను క్రమంగా మార్పు తెచ్చుకో గలుగుతారు బంధువుల రాకపోకలవల్ల ఖర్చులు పెరుగుతవి స్నేహితుల వద్ద నుంచి వచ్చే వార్తలు అంత ఉపయోగకరంగా తోచవు వృత్తివ్యాపారాలలో ఇతరులవల్ల మోసం జరుగకుండా చూచుకొనండి 6, 7 లలో ధనలాభము, సభా గౌరవము

* * *

వృశ్చికం :

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

క్రొత్తవారితో కలిసి ఏపని చేయాలని అనుకున్నా ముందు ప్రతిబంధకాలు వస్తూఉంటవి అందువల్ల చివరకు మీకే అనుకూలమనే విషయం తెలుసుకోగలుగుతారు దారిన పోయే పీడలు కొన్ని నెత్తికి రాగల సూచన లున్నవి జాగ్రత్తగా ఉండండి కుటుంబంలో శుభకార్యాలు జరుగుతవి స్నేహితుల విషయంలో మీకు గల సందేహాలు తొలగిపోయి కార్యనిర్ణయం చేయగలుగుతారు మనశ్శాంతి లభిస్తుంది బంధువర్గంలో మిమ్ములను గురించిన అపవాదులు ప్రచారం చేసేవా రుంటారు జాగ్రత్తగా ఉండండి 5, 6 లలో స్వల్ప లాభం, ధర్మ కార్యాలు, గౌరవ ప్రాప్తి

* * *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

సమస్యలు, సందేహాలు ఎక్కువైనకొద్దీ, పట్టుదల కూడా పెరుగుతుంది. కలహాలకు, ఖర్చులకు దారితీసే సలహాలు చెప్పేవా రుంటారు. జాగ్రత్తగా ఆలోచించి కార్యరంగంలో దిగటం అవసరం. దేహ అస్వస్థతవల్ల పనులలో పొరపాట్లు వస్తూఉంటవి. కుటుంబంలోని వారితో మృదువుగా వ్యవహరిస్తూ సుఖము, మనశ్శాంతి పొందగలుగుతారు. ఏ సందర్భంలోనూ పెట్టుబడి పెట్టాలని ప్రయత్నించవద్దు. వారాంతంలో వృత్తి వ్యాపారాలలో కలహ ప్రసంగాలు వస్తవి. మీరు ముందుగా తెలుసుకుని జాగ్రత్త పడటంవల్ల విశేష నష్టాలు రాకుండా తప్పించుకో గలుగుతారు. 7, 8 తేదులలో సంబంధంలేని బాధ్యతలు, వృధా ఆందోళన.

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం ధనిష 1, 2 పా)

ప్రతి స్వల్పవిషయంలోనూ తప్పులు వెతికే రకం మనుష్యులతో వెలగవలసి వస్తుంది అవసరాలకు తగినట్టు ధనసహాయం లభిస్తుంది. అప్తులు అనే భావంతో రహస్య విషయాలను బయట పెట్టుకునే అవకాశా లున్నవి. బంధువుల వద్దనుంచి శుభవార్తలు తెలుస్తవి ఆదాయం క్రమంగా పెరుగుతుంది వృత్తిలో మీ ధర్మాన్ని సక్రమంగా నెరవేర్చుకో గలగుతారు అందువల్ల ఒకరిద్దరు మీతో విరోధించవచ్చు మీ ఆరోగ్యం బాగుంటుంది అకస్మాత్తుగా విశేష ధన వ్యయంతో జరుగతగిన పనులు ఆరంభిస్తారు ఫలితం సాధారణంగా కనుపించినా సంతృప్తితో అవకాశాన్ని ఉపయోగించుకొనటం మంచిది 7, 8 లలో కార్య భంగం మిత్రులతో స్పర్ధలు

* * *

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

ఉన్నతస్థితియందుండే మనుష్యులతో స్నేహ సంబంధాలు ఏర్పడగల సమయం శుభ సంతోష కార్యాలలో ఖర్చులు పెరుగుతవి పుణ్య కార్యాలయందు ఆసక్తి పెరుగుతుంది ముందు ముందు విశేషంగా ధనాదాయం పొందగల పనులకై ప్రయత్నాలు జరుగుతవి ప్రయాణాలు కూడా చేయవలసి వస్తుంది కుటుంబంలో సుఖ సంతోషాలు పొందగలుగుతారు వారం రెండవ భాగంలో వేళకు సరిగా నిద్ర, ఆహారము లభించనంత విశేషంగా కార్యభారం కనుపిస్తుంది సంఘ కార్యాలలో విసుగుదల తోస్తుంది తోటివారు మీతో పోటీకి దిగగల సమయం అయితే దైవబలంతో మీ ఆధిక్యతను నిలుపుకొన గలుగుతారు 10, 11 తేదులలో అనారోగ్యం సూచనలు, కలహ ప్రసంగాలు

బంగారు ధర తేజీలో నిలకడగా ఉంటుంది వెండి ధర వారం మొదటి భాగంలో గిరాకీగా ఉంటుంది రెండవ భాగంలో కొంచెం మందీ వస్తుంది. పసుపు ధరలో మందీ సూచన లున్నవి నూలు, ప్రత్తి ధరలలో గిరాకీవస్తుంది


నూవుల ధరలో మందీ ఆరంభం అవుతుంది నూవుల నూనె ధరలో కొద్ది తగ్గుదల కనుపిస్తుంది వేరుశనగపప్పు ధరలో పెద్ద హెచ్చు, తగ్గులు ఉండవు వేరుశనగ నూనె ధరలో మందీ సూచన లున్నవి (కొద్దిగా)

పెసలకు కొద్దిగా గిరాకీ వస్తుంది మినుముల ధరలో తేజీ వచ్చి తగ్గుతుంది మిర్చి ధరలో తేజీ కనుపిస్తుంది

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

ప్రస్తుతం నిగ్రహంతో మెలగటంవల్ల అపవాదులనుంచి తప్పుకో గలుగుతారు కార్యభారం కొంతవరకు తగ్గుతుంది లోగడ కొంతమందితో జరిగిన లావాదేవీలు ఈ సమయంలో నష్టంగా పరిణామం చెందతగిన సూచన లున్నవి చట్టా వ్యాపారం వంటి పనులలో ప్రవేశించవద్దు మీ ఆరోగ్యం ఇంతకుముందు కన్నా బాగుంటుంది విశ్వాసంలేని మనుష్యులతో జాగ్రత్తగా మసులుకొనవలసిన సమయం ప్రస్తుతం మీ యోచనలు అంచనాలు సులభంగా నెరవేరవు కాని సరియైన మార్గంలో ఉన్నట్లు తెలుసుకో గలుగుతారు గొప్పవారితో స్నేహం చేయుటంవల్ల మీ స్వంత పనులకు ఆటంకాలు వస్తవి. వృత్తికి సంబంధించిన పనులలో పీములతో కలహాలు రాగలవు 7, 8 లలో సంఘంలో గౌరవం, బంధువుల వద్ద నుంచి శుభవార్త



—వి. నాగరాజ (ప్రొద్దుటూరు)



స్టాఫ్ స్టాఫునంతా పరిచయం చేసిన హెడ్‌మాస్టరు యింకెవరికోసమో వెతుకుతున్నాడు పరిచయం చెయ్యదగ్గ వ్యక్తులింకెవరునా — ? అని నేనూ ఆలోచిస్తున్నాను

' '''—స్టాఫ్ రూమ్ వైపు వెళ్తున్న ప్యూ—న్ని ..ట్టాడు హెడ్‌మాస్టరు

"ఏం ? సార్ !"

సైన్సు టీచరు 'లాబ్' లో ఉన్నారో లేదో చూడు"

ధర్మయ్య 'లాబ్' వైపు పరుగుతీశాడు ఓ నిమిషంలో తిరిగివచ్చి "ఉన్నారుసార్ !" అన్నాడు.

"రండి 'లాబ్' చూసినట్టూ ఉంటుంది— సైన్సుటీచరు పరిచయమూ కలుగుతుంది" అంటూ లాబ్ వైపుగా నడిచాడు హెడ్‌మాస్టరు.

సైన్సు మేగజైనేదో తిరగేస్తున్న మంజుల వెనక్కు తిరిగి చూసి హెడ్‌మాస్టరుతోబాటు మరో అపరిచిత వ్యక్తిని చూసి కాస్తంత ఆశ్చర్యపడింది.

"ఈమే ! సైన్సు టీచరు. మిస్. మంజుల ... ఇతను రంగారావుకు బదులు వచ్చారు. పేరు ప్రకాశరావు"

"నమస్తే" అన్నాను. మంజుల ప్రతి నమస్కారం చేసింది. కాని, ఆ ముఖంలో చూద్దామన్నా ఒక్క సంతోష రేఖ లేదు

హెడ్‌మాస్టరు లేబరేటరీకి సంబంధించిన ప్రశ్న లేవో అడుగుతున్నాడు

మంజుల యిష్టంగా ఉంటే జవాబు చెప్తోంది. కష్టంగా ఉంటే మానుకొంటోంది. హెడ్‌మాస్టరు కివ్వవలసిన మర్యాద మంజుల యివ్వక పోవడం చూసి నాకు చెప్పలేనంత ఆశ్చర్యం కలిగింది కొత్తగా వచ్చిన సైన్సు వస్తువులను చూస్తున్నాడు హెడ్‌మాస్టరు

మంజుల నిర్లక్ష్యంగా మేగజైను తిరగేస్తోంది. అసలు మంజుల అందమంతా ఆమె కళ్లల్లో కనిపించింది నాకు

మనిషి అంత పొడగరి కాకున్నా, 'హైహీల్స్' వేసిందానివల్ల పొడుగ్గా కన్పిస్తోంది. చామనచాయ. కోల ముఖం. విశాలమైన నల్లని కళ్ళు. చూడగానే అందగత్తె అని చెప్తాయి


రెండుజడలేసి నడినెత్తిన చుట్టిన చుట్టూ— చుట్టచుట్టూ అందంగా అమర్చిన జాజి పూల మాలా మంజుల అందాన్ని రెట్టింపు చేశాయి చెవుల్లో చిక్కుడు ఆకుల్లాంటి బంగారు కమ్మలూ కుడిచేతిలో రెండు బంగారు గాజులూ, ఎడమ చేతి కో వాచీ తప్ప మరే ఆభరణాలూ లేవు గులాబిరంగు పిషాన్ చీరా, అదే రంగు సాటిన్ వోలీ ఓ వింత సోయగాన్నిస్తుంది.

"ఇక వెళ్దామా ?" హెడ్‌మాస్టరు నా వైపు చూసి అన్నాడు.

"ఊ ! లాబ్ చాలా నీటుగా ఉంది— మంజుల వైపు చూసి సన్నగా నవ్వి అన్నాను

"థ్యాంక్స్ !" అంది మంజుల మేగజైను నుండి తలెత్తకుండానే !

ఆ కంఠంలో మృదుత్వం గానీ— మర్యాద గానీ లేవు.



నేను కొంచం ఆశ్చర్యపడ్డం— బాధపడ్డం జరిగింది ఇద్దరం లాబ్ నుండి రీడింగ్‌రూమ్ వైపు నడిచాము వ్యాపుల మధ్య పెయింట్ చేసిఉన్న కొన్నిటిని చూడ్డంలో మునిగిపోయాను

"ఆ పెయింటింగ్‌లు వేసిం దెవరండీ ?"

"మంజుల"

"ఆ !"

"అవును, మంజుల చాల చక్కగా పెయింట్ చేస్తుంది పెయింటింగ్సంటే మీ కిష్టమా ?"

"ప్రాణం !"

హెడ్‌మాష్టరు నవ్వి "యిక పోదామా ?" అన్నాడు మంజులగురించి ఆలోచిస్తూ ఆయన వెనకే నడిచాను నా టైమ్‌టేబిల్ కాగితం చేతిలో పెట్టి ఆయన ఆఫీసు కాగితాల్లో బడ్డారు నేను స్టాఫ్‌రూంలో కొచ్చి కూర్చున్నాను

ఇయిదు సంవత్సరాలుగా పనిచేస్తున్న తనక్రింద పనిచేసే వారిని సగౌరవంగా చూసే హెడ్‌మాష్టరును నే నింతవరకూ చూళ్లేదు అంతటి సహృదయుడి క్రింద పనిచెయ్యటం నా కెంతో ఆనందాన్ని కలిగించింది

పదిరోజులు జరిగిపోయాయి ఈ పది రోజుల్లో నే గమనించింది—మంజుల ఒక్కరోజు కూడా 'స్టాఫ్ రూం'లోకి రా క పో వ టం— స్కూల్లోనూ అంతగా కనుపించకపోవటం. రెండు సార్లు కావాలనే లాబ్ వైపు వెళ్లాను. లాబ్‌కు తాళం వేసిఉంది బహుశః క్లాసు కెళ్లి ఉండొచ్చునని తిరిగి వెళ్లిపోయాను స్టాపులో ఎవరినన్నా మంజులవిషయం అడిగి తెలుసుకుందా మనుకున్నా గాని — మెల్లగా వాళ్లే చెప్పకపోతారా అని వూరుకున్నాను

ఆ తరువాత రెండురోజులు నేను కష్టపడి కనిపెట్టిన విషయం—ఫిఫ్త్ ఫారమ్‌కు నా ఇంగ్లీషు క్లాసు కాగానే సైన్సుకు మంజుల వస్తుందని. అందుకని కావాలనే నా క్లాసు లేటుగా వదిలాను

మంజుల అయిదునిమిషాలు వరండాలో నిల్చుంది

"సారీ మిస్ మంజులా !" చిరునవ్వుతో అన్నాను మంజుల ఏ జవాబు చెప్పకుండా నేరుగా క్లాసులోకి వెళ్లిపోయింది

జవాబు చెప్పకుంటే పోయె ! కనీసం కన్నెత్తయినా చూళ్లేదు !

నాలో పట్టుదల ఎక్కువైంది

మర్నాడు పదినిముషాలు కావాలనే లేటు చేశాను

మంజుల వరండాలో నిల్చొని—శూన్యంలోకి చూస్తూంది

"వెరీ సారీ ! మిస్ " నేను చెప్పేది గూడా విన్పించుకోక గాలి దుమారంలా లోపలకెళ్లింది.

నాకు పట్టుదల మరీ పెరిగింది.

వారం రోజులు అదే మోస్తరుగా జరిగింది. శనివారంరోజు సైన్సు పీరియడని పిల్లలు చెప్తున్నా వినిపించుకోక ఆ పీరియడంతా నేనే తీసుకున్నాను

క్లాసొదిలి వరండాలోకి వచ్చేసరికి మంజుల లాబ్ వైపు వెళ్తోంది

ఏమిటీ మనిషి ! ఎందు కా రీవి ! గొప్ప ! వారం రోజులుగా పరీక్షగా చూస్తున్నాను మంజుల షిఫాన్, నైలాన్ తప్ప మరో రకం చీర కట్టలేదు మంజుల అభిరుచులు కొన్ని నాకు వెగటు కలిగించాయి మంజులపై మంచి అభిప్రాయం ఏర్పడేందుకు అడ్డు తగిలాయి

రీడింగ్‌రూంలో మంజుల పెయింట్ చేసిన మనోహరదృశ్యాలు కళ్ల ముందు ప్రతి నిమిషం మెదుల్తున్నాయ్ వాటియొక్క సౌందర్యం, లావణ్యం మంజుల హృదయంలో గూడా ఉందనీ— అయితే అది ఏ కారణంచేతనో గుప్తంగా దాచబడి ఉందనీ, ఆ సౌందర్య నిక్షేపాన్ని మట్టిలో కలిసిపోనీకుండా బైటకి తియ్యాలనీ ఓ తియ్యని ఆశ చిగురించింది

సోమవారం రోజు హెడ్‌మాష్టరు పిలుస్తున్నారంటే ఎందుకోనని వెళ్లాను.

"ఏమిటీ మనిషి! క్షణానికో రంగు - ఊసరవెల్లిలా!" అనుకున్నాడు ప్రకాశం మంజుల విచిత్ర ప్రవర్తనచూచి. కాని ఆమె కథ విన్నతరువాత......

"కూర్చోండి"

హెడ్‌మాష్టరుకు ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చున్నాను.

"దేశంలో ప్రతి ఒక్కరూ తాము తీసుకొనే జీతానికి తగినంత పని చేస్తే—దేశం యీపాటికి ఎంతో అభివృద్ధి చెందేది" చిరునవ్వుతో అన్నాడు హెడ్‌మాష్టరు. నాకేం అర్థం కాలేదు

"వీలైనంతవరకు క్లాసులు ఎగవేసేవాళ్ళనే చూశాను గానీ, మీలా తక్కినవాళ్ళ క్లాసులు గూడా తీసుకొని పనిచేసేవాళ్ళ నింతవరకూ నేను చూడలేదు."

"అలా ఉండడం బాగుంది—అయితే స్పెషల్ క్లాసులు తీసుకోవచ్చు! కాని యితర్ల పీరియడ్లు తీసుకోవటం మాత్రం బాగులేదు!" నవ్వుతూనే అన్నాడు.

'అబ్బ! ఎంత దయగా దండిస్తారీయన' అని పించింది అంత బాధలోనూ!

'ఇందంతా మంజుల పనే! ఆ మాట నాతో అంటేనేం? రత్నాలు రాల్తాయా? అంత చిన్న విషయం హెడ్‌మాష్టరు వరకూ రావాలా? ఛా! ఛా! మర్యాదా మంచీ లేదు ఎంత చదువుంటేనేం?

"పొరబాటైంది" లేస్తూ గొణిగాను హెడ్‌మాష్టరు చిరునవ్వుతో సాగనంపాడు

ఏవిధంగా ప్రతీకారం తీర్చుకోవడమా అని ఆలోచిస్తూ కూర్చున్నాను

ఆ ఆలోచనలతోనే ఓ నెల జరిగిపోయింది. ఓ రోజున లాబ్ మీదుగా పోవాల్సొచ్చింది

"మిస్టర్" లాబ్ నుండి మంజుల కేకపెట్టింది

వినిపించుకోనట్టే ముందుకు సాగాను ఈసారి యింకా గట్టిగా పిల్చింది తప్పించుకోలేక తిరిగి చూశాను మంజుల చెయ్యి వూపింది. తప్పదను కొని లోపల కెళ్ళాను

"పిలుస్తూంటే విన్పించలే."

ఏమిటో ఆ దౌర్జన్యం! విన్పించి నా పలకా అని ఎక్కడ రానుంది?

"వినిపించింది"

"అలాగా! చెవుల్లో చెయ్యి మొల్చాయేమో ననుకున్నా"

"ఎందుకు పిల్చారు?"

"రాండలేం?"

"వెళ్ళాలి. అర్జంటు పని ఉంది"

"హెడ్మాష్టరు. మీ కో పెయింటింగ్ యివ్వ మన్నారు"

"ఊహూ!"

"వీటిలో ఏది కావాలో తీసుకోండి!"

ఓ అరడజను పెయింటింగ్స్ నా ముందు పడేసి అంది

అన్నింట్లో ఏది బాగుందో నాకు తెలియదు, అన్నీ బాగున్నట్లే ఉన్నాయి. దిక్కు తెలీక మంజుల ముఖంలోకి చూసాను.

టేబులుమీద మోచేతు లాన్చి—మోచేతుల్లో గడ్డం పెట్టుకుని నా ముఖంలోకి చూస్తున్న మంజుల పకాల్ని నవ్వింది

నవ్వడం కూడా తెలుసునన్నమాట!

"ఎందుకూ?" చిరాగ్గా అన్నాను

"మీ తెలివితక్కువకు! అసలు మీదేవూరు?"

'వల్లకాడు" మండిపోయింది నిజం చెప్పొద్దూ!

"అసాధ్యులే!"

"నా అసాధ్యం ఏం కన్పించింది?"

"కాకపోతే, వల్లకాట్లోంచి ఎలా వచ్చారు?"

పెయింటింగ్స్ చూస్తున్నాను

> **'కారా'**
>
> ఒకరోజున నేను నాస్నేహితుడు హోటల్‌కు వెళ్లాము. అర్డరు ఇచ్చేవాళ్ళే డబ్బులు ఇవ్వాలి. మావాడు ఆర్డరు ఇస్తాడని నేను, నేను ఇస్తానని వాడు చూస్తూన్నాము. ఇలా కొంచెం సేపు గడిచింది. మా వాడిని కబుర్లలోకి దింపాను. "ఒరేయి, నేను కనుక ఈ ఏడాది పరీక్షలో పాసయితే మానాన్న కారు కొనిస్తానన్నాడురా" అన్నాను నేను మెల్లగా. మావాడు ఆశ్చర్యంతో "కారా" అని అడిగాడు. వెంటనే సర్వరు మా ఇద్దరికీ చెరో ప్లేటు 'కారా' తెచ్చి ఇచ్చాడు.
>
> డి. శంకర్, ఇ. సుదర్శన్
> (మంచిర్యాల)

"అంత కష్ట మెందుకూ! అన్నీ తీసుకు వెళ్ళండి!"

"అక్కర్లేదు"

"అస లక్కర్లేదా? మరేం ఫర్వాలేదు ఇలా యిచ్చి అలా వెళ్ళండి" నా చేతుల్లోని పెయింటింగ్స్ చివాల్న లాక్కొని డ్రాయర్లో పెట్టుకుంది.

నాకు ఏడు పొచ్చినంత పనయింది కోపం, ఉక్రోషం పొంగాయి

ఏమిటీ మనిషి! క్షణానికో రంగు—ఊసరవెల్లిలా! మంజుల ఎగతాళి చేస్తున్నా పట్టించుకోక చరచరా వెళ్లిపోయాను

ఆరోజంతా మంజులగురించే ఆలోచించాను ఓ రోజున సైన్సు పీరియడ్ అయిపోయినా లాబ్ నుండి పిల్లలు రాలేదు క్లాసులో కూర్చొని పిల్లలకోసం ఎదురు చూశాను ఇంటర్‌వల్ అయింది తీసికెళ్ళిన ఇండియాదేశపు పటం నన్ను చూసి జాలిగా నవ్వింది

"ఎక్స్‌పరిమెంట్ చేస్తున్నందువల్ల లేటయింది సార్ సైన్సు టీచరు ఏమనుకోవద్దని చెప్ప మన్నారు" అన్నాడు లీడరు

"ఘనకార్యం చేశారు!"

క్లాసు లీడరు కళ్ళు పెద్దవి చేసి చూశాడు. కళ్ళు ఎర్రజేసి హెడ్‌మాష్టరు రూంవైపు నడిచాను రూం తాళం పెట్టింది ధర్మయ్యను కేకపెట్టి హెడ్‌మాష్టరు ఎక్కడ కెళ్ళారని అడిగాను.

"చిన్న పాపకు బాగులేదంటే వెళ్ళారు"

స్కూలు వదిలాక హెడ్‌మాష్టరుగారింట్లో, సుడిగాలిలా వాలాను

హెడ్‌మాష్టరు భుజం తట్టి కూర్చోబెట్టారు

"అర్జంటు పనేమన్నా ఉందా?" చిరునవ్వుతో అడిగారు

తల ఊపాను హెడ్‌మాష్టరు ఎదురుగా కుర్చీలో కూర్చొని ఏమిటో చెప్పమన్నట్లు చూసారు

"ఈరోజు మంజుల నా పీరియడు తీసుకుంది" హెడ్మాష్టరు బాధగా నవ్వారు

"మంజులంటే మీ కెందు కంత కోపం?" నా కళ్ళలోకి చూస్తూ అడిగారు

నా కే జవాబు తోచలేదు

"నే నారోజు ఒక పీరిడు తీసుకున్నందుకు కంప్లయింట్ చేసింది ఈరోజు నా పీరిడు ఎలా తీసుకుంటుంది?" జవాబు చెప్పటం చేతకాక ఎదురు ప్రశ్న వేశాను

"నిజమే! అయితే మంజుల నన్నడిగే అలా చేసింది మీ పర్మిషన్ తీసుకోలేదనే కదూ! మీ కోసం చూసిందట— మీరు కనుపించక పోవటంతో నన్నడిగింది"

అబద్ధం! శుద్ధ అబద్ధం! నాతో మాట్లాడేందుకు ముఖం చెల్లలేదు

"నే నెక్కడికీ వెళ్ళలేదు స్టాఫ్ రూంలోనే ఉన్నాను" పెద్దగా అరిచాను

"చూడు ప్రకాశం! మంజుల నీ కేమి హాని చేసిందని, ఆమెమీద అంత కోపం? సున్నితమైన ఆమె హృదయం ఇప్పటికే మోడుబారింది ఇంకా క్రూరంగా ప్రవర్తించి ఆమె హృదయాన్ని బండగా మార్చేందుకు దయచేసి ప్రయత్నం చేయకు

హెడ్‌మాస్టరు కళ్లలో నీళ్ళు నిలిచాయి

నేను నిరుత్తరుడనై కూర్చున్నాను

"ఇంకొన్నాళ్ళు ఇలాగే ఉంటే మంజుల తప్ప కుండా పిచ్చిదై పోతుంది నాకు తెలుసు" తనలో తనే గొణుక్కున్నాడు

"ఏమిటి మీ రనేది ?" నా తల గిర్రున తిరిగింది

"మంజుల విషయం మీకేం తెలియదా ? టీచర్సు ఎవ్వరూ మీతో ఏం చెప్పలేదా ?"

"చెప్పారు లేనిపోని గొప్పలు చెప్పుకుంటుందని కార్లూ—నౌకర్లూ,— మిద్దెలూ—ఓహో ఎంచేతో మరి నన్ను వదిలేసింది" సన్నగా నవ్వి అన్నాను

"దానిక్కారణం నేనే — 'నీ విషయ మంతా ఆయనకు తెలుసు' అని చెప్పాను ఏంటో ఈ జీవితం నిజంగా విచిత్రమైంది ప్రకాశం !"

నేను ఔనన్నట్టు తలూపాను హృద యంలో చెయ్యిపెట్టి దేవినట్టయింది నే నను కున్నట్టు మంజులకు అహం, గర్వం, రీవి — అవేం లేవా ? ఇవన్నీ పిచ్చి పనులా ? మంజుల నెవరూ పిచ్చిదనుకోరే ?"

"చూడ్డానికి మంజుల పిచ్చిదానిలా కనుపిం చదు" మెల్లగా గొణిగాను

"పిచ్చిదంటే వీధుల్లో పరిగెత్తి గోలచేస్తూ రాళ్ళు విసరడం కాదు ప్రకాశం !—నలుగురిలో ఎలా మెలగాలో — ఎలా మాట్లాడాలో తెలీని పిచ్చిది అమాయకురాలని చెప్పలేను గానీ — ఒక విధంగా ఆమె హృదయంలోని మార్దవం — మాధుర్యం మన కారిన్యానికి యింకిపోయాయి"

"మన మేం చేస్తాం ?"

"నిజంగా నీకు తెలీదా ?"

"తెలిస్తే ఎందు కడుగుతాను ?"

"మంజుల నాన్న—నేను ప్రాణ స్నేహితులం. మా యింటి ప్రక్కనే మంజులవా ళ్ళుండేవారు మంజుల ఫోర్తుఫారం చదివే రోజుల్లో వాళ్ళమ్మ ఎవరితోనో లేచి వెళ్ళిపోయింది పూర్తిగా తెలి యని వయసూ కాదు ఆ తప్పు తను చేసి నట్టే బాధపడేది ఇరుగూ, పొరుగూ మంజుల్ని చూపుల్తోనే హింసించారు వాళ్ళ నాన్న తట్టు కున్నాడు కాని, మంజుల తట్టుకోలేక పోయింది ఇతర్ల ముఖం చూసేందుకు భయపడేది నే నప్పుడు వాళ్ళకు ఇంగ్లీషు టీచర్ని అతి కష్టం మీద మంజులను స్కూలుకు తీసుకు రాగలిగాను— చూడు ప్రకాశం ! తల్లిదండ్రులు చేసిన అవివే కపు పనులకు బిడ్డ లెంత బాధపడతారో" గద్గద కంఠంతో అన్నారు హెడ్‌మాస్టరు

"అవును"

"ఆ రోజునుండి మంజుల మారిపోయింది ఎవర్తో మాట్లాడేది కాదు స్నేహితులు లేరు క్లాసులో పాఠాలు వినేదో లేదో నా కనుమానమే— ఎప్పుడు చూసినా ముఖంలో బాధ—ఓరోజు దగ్గరకు పిలిచి "ఎందుకు తల్లీ అలాగుంటా" వని అడిగాను

"నన్నందరూ ఎగతాళి చేస్తారు అసహ్యించు కుంటారు. నేనేం చేశాను మాస్టారూ ?" కన్నీ ళ్ళతో అంది మంజుల

"ఏం జవాబు చెప్పేది ?"

"ఊ... ."

"నిన్నెవరూ అలా చూడ్డంలేదు తల్లీ ! భ్రమ పడుతున్నావు నీనీడను చూసి నీవే భయపడు తున్నావు ఎప్పటిలాగ అందరితో ఆడుకో — మాట్లాడు" అన్నాను "ఊహు నా చేతకాదు" అని దోసిట్లో ముఖం పెట్టుకుని ఏడ్చింది ఎప్పుడూ యిలా ఉంటే పిచ్చి పడతుందని— డ్రాయింగు నేర్చుకునేందుకు వో మాస్టర్ని కుది ర్చాము" ఎప్పుడూ ఏవో పిచ్చి గీతలు గీసు కుంటూ ఉండేది—

ఆ సంవత్సరం ఫోర్తుఫామ్ ఫెయిలయింది ఆ వేసవిలోనే టైఫాయిడ్ జ్వరమొచ్చి అందరం ఆశ వదులుకున్నాము నేనూ—వాళ్ళ నాన్న మంచం కనిపెట్టుకొనే ఉన్నాం భగవంతుడి దయ వల్ల మంజుల కళ్ళు తెరిచింది ఇక ఈ వూళ్ళో ఉంచితే మంజుల పరిస్థితి మరీ అధ్వాన్నమై పోతుం దని గుంటూరు కాన్వెంటులో చేర్చాము ఇది వాళ్ళ నాన్న శక్తికి మించిన పని అయినా తప్పదు కనుక అలా చెయ్యాల్సొచ్చింది చదువుమీద ధ్యాస కలిగింది కానీ—మంజుల పూర్తిగా మారిపోయింది. "పిల్లల్తో వాళ్ళమ్మ చనిపోయిందన్నీ, వాళ్ళ నాన్న లాయరనీ—రెండు మిద్దెలూ—కార్లూ— ఏమి టేమిటో గొప్పలు చెప్పుకునేది పోయిన తన గౌరవాన్ని యీ లాగన్నా పొందాలనుకుందేమో పిచ్చితల్లి ! అసలు విషయం కనుక్కొని పిల్లలంతా తెగ ఏడ్పించేవాళ్ళు గుంటూరులో ఎస్ ఎస్ ఎల్ సి పాసయ్యింది గుంటూరులోనే ఉంచటం యిష్టంలేక మద్రాసులో కాలేజీకి పంపాము అప్ప టికే ఉన్న ఒక్క యింటిమీద అప్పు పూర్తిగా పెరిగింది వాళ్ళ నాన్న ఆరోగ్యం పూర్తిగా చెడింది నలుగురులో గొప్పగా ఉండాలని డబ్బంతా గుడ్డ లకీ, టాయిలెట్ సామాన్లకే పోసేది మేము ఎంతగానో చెప్పాము కాని ప్రయోజనం లేక పోయింది మద్రాసులో ఉండగా పెయింటింగ్ నేర్చుకుంది మంజుల నిజ రూపాన్ని చూడాలంటే పెయింట్ చేసేటప్పుడే చూడాలి భగవంతు డా వరాన్నిచ్చి — అధఃపతనంనుండి మంజులను రక్షిం చాడు లేకుంటే మంజుల యీవరకు వీధుల్లో తిరిగేది—దేవుడి దయవల్ల ఎక్కడా తప్పకుండా బి ఎస్ సి పాసయి వచ్చింది అయితే ఏం ప్రయో జనం ? మంజుల చదువు ముగించి రావటం, వాళ్ళ నాన్న మంజులను నా చేతుల్లో పెట్టి కన్ను మూయడం జరిగింది వాళ్ళ నాన్న చనిపోతే మంజుల ఒక్క కన్నీటిబొట్టు కూడా కార్చ లేదు ఆశ్చర్యంగా లేదూ ?"

"ఊహు" తల అడ్డంగా తిప్పాను

"మంజుల రక్తబంధాల్ని మరచిపోయింది ! తనెవరో తనకు తెలీనంతగా మారిపోయింది— ప్రకాశం ! ఇంతకన్నా అన్యాయం మంజుల కేం జరగాలి ?"

"నేను మరోలా అనుకున్నాను" గద్గద కంఠంతో అన్నాను.

"అవును తెలియనివా ళ్ళలాగే అనుకుంటారు"

"క్షమించండి" లేచి నిలబడ్డాను.

"కూర్చో ప్రకాశం ! పూర్తిగా విను ఈ పిచ్చి తల్లి నిలా వదిలేస్తే ఏమవుతుందోనని యిక్కడే



ఉద్యోగం వేయించాను తన కిష్వమైందా చాలా చక్కగా టీచ్ చేస్తుంది—నువ్వెప్పుడు వినలేదా ?" హెడ్‌మాస్టరు నా కళ్లల్లోకి పరిశీలనగా చూస్తూ అడిగారు

లేదన్నట్లు తలూపి వచ్చేశాను తర్వాత వారం రోజులు మంజుల స్కూలుకు రాలేదు. హెడ్ మాస్టరు కూడా అంతగా కనుపించలేదు ఓరోజు ఆఫీసులో ఉంటే ధైర్యంచేసి అడిగాను

"జ్వరం గవర్నమెంట్ హాస్పిటల్లో చేర్పించాను వారంగా మనిషి మన స్వాధీనంలో లేదు ఈరోజే కాస్త తెలివి వచ్చింది"

"అంత జ్వరమా ?"

"అవును వారం రోజుల క్రిందట వాళ్లమ్మ తిరిగొచ్చింది"

"ఆ"

"ఎలా వచ్చిందని అడుగు— ప్రాణాలు కళ్లలో పెట్టుకు వచ్చింది టి బి అట ! చూడాలనే ఆశ తోనే వచ్చింది ఎక్కడో సత్రంలో దిగి మంజులను పిలవనంపింది మంజుల పోనంటే పోనని మొండికేసింది నేనే రహస్యంగా తీసుకెళ్లాను "

నా కళ్లలో దేనికోసమో వెతుకుతున్నట్లనిపించింది—కళ్లు దించుకున్నాను

"ఆ రాత్రే ఆమె కళ్లు మూసింది తెల్లవారే సరికి మంజులకు జ్వరం మండిపోతుంది ఈరోజే కాస్త తెలివొచ్చినట్టుంది"

ఆ సాయంత్రం హాస్పిటల్‌కు పరుగెత్తాను నర్సు జ్వరం చూస్తోంది మంజుల నన్ను గుర్తుపట్టిందో లేదో గాని అటువంటి భావాలు మచుకు ముఖంలో చూపలేదు టెంపరేచర్ నోట్‌చేసి నర్సు వెళ్లిపోయింది బత్తాయిపళ్లు లాకర్ మీద పెట్టి కాసేపు నిల్చున్నాను మంజుల ఏం మాట్లాడలేదు కిటికీలోంచి శూన్యాకాశంలోకి చూస్తున్నట్టుంది

"ఎలా ఉంది" ప్రక్కనే స్టూలుమీద కూర్చుంటూ అడిగాను

మంజుల ఉలిక్కిపడి నావైపు చూసింది

"జ్వరం తగ్గిందా ?"

"ఊఁ !"

"హెడ్‌మాస్టరు బత్తాయిపళ్లు పంపారు" (అబద్ధం నేనే తీసుకెళ్లాను)

"ఓ పండు వలవనా ?"

అంగీకారంగా తలూపింది.

తొనలు వలిచి ప్లేటులో పెట్టి మంచంమీద పెట్టాను.

"తీసుకో."

"వద్దు."

"వలవమన్నావుగా !"

"ఎప్పుడూ ! ?" పిచ్చిగా నా కళ్లల్లోకి చూసింది.

హెడ్‌మాస్టరూ — ఆయన భార్య వచ్చారు. ఎన్నో విధాల నచ్చచెప్పి పండు తినిపించారు. హెడ్ మాస్టరు భార్య అక్కడే ఉండిపోయింది నేనూ హెడ్‌మాస్టరూ వచ్చేశాము

మర్నాడు సాయంకాలం వెళ్లాను

మంజుల చిరునవ్వుతో ఆహ్వానించింది నేను ఆశ్చర్యపడ్డాను

రాగోదయం

బత్తాయి పండు ఒలిచి యివ్వమంది ఒలిచి ఇచ్చాను.

"మా అమ్మ చనిపోయింది"

"తెలుసు" మంజుల కళ్లలోకి చూస్తూ అన్నాను

క్షణం క్రితం నవ్వుతున్న ముఖం విషాదాచ్ఛాదితమైంది

"మా అమ్మ మా అమ్మ " మంజుల చెప్పలేకపోయింది కళ్లల్లో నీళ్లు తిరిగాయి

"నా కన్నీ తెలుసు మంజులా ! నువ్వేం బాధ పడకు" అనునయంగా లన్నాను

"మీరు వెళ్లండి ! యిక్కడ్నుంచి వెళ్లిపోండి"

ఆ కర్కశత్వం ఎక్కణ్నుంచి వచ్చిందో నా కర్థం కాలేదు

నిరాశతో యింటి ముఖం పట్టాను తరువాత వారం రోజులకు మంజుల స్కూలుకు వచ్చింది చిరునవ్వుతో పలకరించాను ఇంకా ఆ విషాద మేఘాలు ముఖంలోనుండి తొలగిపోలేదు

నా హృదయం ద్రవించింది

"ఇప్పుడు కులాసాయే కదూ !"

"ఊఁ ఆరోజు హాస్పిటల్లో వెళ్లిపొమ్మన్నానని కోపం వచ్చిందికదూ !"

"లేదు" సంతోషంతో లన్నాను

"లేకుంటే తర్వా తొక్కసారి గూడా రాలేదేం ?"

"నీ కోపం తెప్పించటం యిష్టంలేక"

మంజుల నవ్వింది నవ్వులో యీరోజు జీవం తొణికిసలాడింది

"ఆరోజు పెయింటింగ్ కావాలన్నారు" డ్రాయర్లో పెయింటింగ్స్ తీస్తూ అంది

పెయింటింగ్సన్నీ గాలించి చివరి కొకటి తీసి నా ముందు పెట్టింది ఆత్రంగా దాని వైపు చూశాను

పచ్చని కొమ్మమీద—తెల్లని పావురాల జంట నీలాకాశంలో విహరిస్తున్న నీలి మబ్బుల్ని అనురాగంతో ముద్దు పెట్టుకుంటున్న నీలి కొండలు. ఆ కొండలనుండి మందగమనంతో ప్రవహించే సెలయేరూ. అత్యంత రమణీయంగా ఉంది. పట్టు తప్పి పరుగెత్తి పోతున్న హృదయాన్ని పట్టి ఆపాను.

"ఇది మీకోసం మొన్ననే వేసాను."

"థేంక్స్" మంజుల కళ్లలోకి చూసి నవ్వి అన్నాను. విశాలమైన మంజుల కళ్లు సిగ్గుతో క్రిందకు వాలాయి. మరుక్షణమే నా కళ్లలోకి చూసింది

"ఆమె నల్లని కళ్లలో పారాడుతున్న రాగ రేఖలు నా జీవితానికి అనురాగరేఖలై—జీవిత గమ్యానికి నన్ను చేర్చేటట్లు చూడు భగవాన్" మనసులోనే ప్రార్థిస్తూ క్లాసువైపు వడిచాను ★

మనము మన దేహస్థితి



నాలుకకు వచ్చే వ్యాధులు

డా॥ గాలి బాలసుందరరావు

అపాయము, ఇన్‌ఫ్లమేషన్, డిఫిషియెన్సీ—నియో ప్లాజా—ఈనాలుగు కారణములవల్ల వ్యాధి ఏర్పడుతుందని యిదివరకే తెలుసుకున్నాము నాలుకకు వచ్చే వ్యాధులయినా ఈ నాలుగు రకములుగానే ఉంటవి

(1) అపాయము : నాలుక నోటిలోఉండి, పెట్టెలోవున్న వస్తువులాగా పరిరక్షించబడుతున్నదయినా, దానికీ అపాయములు అప్పుడప్పుడు తప్పవు

మొనదేరిన మేదర బద్దలు, తాటిఆకులు మొదలయిన వాటితో నాలిక గీసుకుంటూన్నప్పుడు నాలుక కోసుకున్నవారున్నారు కత్తితో పళ్ళు కోసుకున్నప్పుడు, వెన్న దాచుకున్నప్పుడూ దానిని నాలుకతోనాకి కోసుకున్నవారున్నారు హటాత్తుగా పడ్డప్పుడు, ఎవరయినా గడ్డం క్రింద గుద్దినప్పుడు నాలుక పళ్ళ క్రిందఉంటే, దానికి దెబ్బ తగలవచ్చును. ఒక్కొక్కప్పుడు పరధ్యానంగా నములుతున్నప్పుడు నాలుక పళ్ళ క్రిందబడి అపాయం పొందవచ్చును. మూర్ఛవ్యాధిలో, ఫిట్సు వచ్చినప్పుడు నాలుక, దవడలు, పెదవులు కొరుక్కోడం సాధారణంగా జరుగుతుంది పళ్ల మధ్య యిరుక్కున్న వస్తువులను తీసివేయడానికి, పుల్లలు, పేనాకత్తి అగ్గిపుల్లమొన, గుండుసూది మొదలయినవి ఉపయోగిస్తారు కొందరు అవి పట్టుతప్పి నాలుకలో పొడుచుకొని అపాయం కలిగించవచ్చును చిన్న పిల్లలు, గాజుపూసలు, యీలలు ఒక్కొక్కప్పుడు గులకరాళ్ళు, బుగ్గనపెట్టుకుంటారు తమ నోటికి మించిన పటికబెల్లం ముక్కలు, పంచదార చిలకలు రేవముక్కలు, బొమికలు నోట్లో పెట్టుకుంటే వాటితో దవడ నాలుక గీసుకొని పుండ్లు పడతవి ఒక్కొక్కప్పుడు కాలిలో ముళ్ళు గుచ్చుకున్నట్టుగా, ఈ వస్తువులు (Foreignbodies) నాలుకలో ఇరుక్కుపోవడం కూడా కద్దు. గొగ్గిపళ్ళు కేరిస్‌తో ఎనామెల్ వూడి మొనదేరిన పళ్ళు, వీటితో నాలుకకు అపాయం ఏర్పడవచ్చును

నాలుక అత్యంత రక్త పుష్కలమైన ఉపాంగము దానికి అపాయం జరిగినప్పుడు, విపరీతంగా రక్తం కారుతుంది కాని నాలుకనుండి రక్తస్రావం త్వరలోనే కట్టుకుంటుంది నాలుకలో పెద్ద రక్తనాళం తెగినప్పుడు, దా ని ని బంధించి రక్తస్రావం ఆపడం, చులకన పనికాదు చిన్న అపాయములకు నాలుకలో క్రిమిదోషం ఏర్పడదు కాని, ఏర్పడవే ఏర్పడదు అంటానికి వీలులేదు

నాలుకకు అపాయం జరగంగానే నాలుక కదలకుండా అంగిలికి నొక్కిపట్టిగాని, లేక నాలుక బాగా చాచిగానీ రక్తస్రావం ఆగిపోయేటట్లు చేయవచ్చును రక్తస్రావం ఆగిపోయిన తరువాత క్రిమిసంహారకశక్తి కలిగి, నోటిలో మ్యూకస్‌మెంబ్రేమును, ఇరిటేట్ చేయని, డెట్టోలిన్, పొటాసియం పెర్మాంగనేట్ సొల్యూషను నోటిని శుభ్రపరచడానికై తయారుచేసిన లిసరిన్‌సొల్యూషనువంటి ద్రవములతో నోటిని శుభ్రపరచాలి రక్తస్రావం ఆగిన వెంటనే గబగబా పుక్కిలించగూడదు అప్పుడు గడ్డకట్టిన నెత్తురు కరిగి మళ్లీ రక్తస్రావం ప్రారంభిస్తుంది అదృష్టవశాత్తు నాలుకమీద గాయములు చాలా త్వరగా మానుపడతవి పెద్దగాయం ఏర్పడి రక్తస్రావం ఆగనప్పుడు వెంటనే సర్జన్ దగ్గరకువెళ్ళి, చికిత్సపొందాలి ఇతర భాగములలో రక్తనాళములు* తెగినప్పుడు దానిని బంధించి ఆపివేయడం తేలిక నాలుకలో రక్తస్రావం నాలుకకు వెళ్లే ప్రధాన ఆర్టెరీనో అప్పుడప్పుడు కంఠంలో వున్న కెరాటెడ్ ఆర్టెరి అనే ప్రధాన ఆర్టెరీనో బంధించవలసి ఉంటుంది ఈ నైపుణ్యం అందరికీ ఉండదు అందుకు శస్త్ర చికిత్సలో నైపుణ్యం కావాలి

(2) ఇన్‌ఫ్లమేషను ఇన్‌ఫ్లమేషను క్రిములవల్లనో సున్నంవంటి ఇరిటేట్ చేసే వస్తువులవల్లనో ఏర్పడుతుంది ఈ స్థితిలో నాలుకపై పొరలలోనే ఇన్‌ఫ్లమేషను వ్యాపించి, స్వల్ప చికిత్సతోనే నివారణ కావచ్చును అపాయం జరిగినప్పుడు చేసే చికిత్సే దీనికీ సరిపోతుంది కాని కొన్ని సందర్భములలో క్రిమిదోషం తీవ్రతరమై నాలుకఅంతా ఇన్‌ఫ్లేం అవుతుంది కొన్ని క్రిములూ, పాదరసంవంటి లోహములతో తయారైన ఔషధములూ, నాలుకలో ఇన్‌ఫ్లమేషను కలిగిస్తవి అప్పుడు నాలుక ఒక్కటే ఇన్‌ఫ్లేంకాదు నోరంతా పాకిపోతుంది నాలుకఉబ్బి, సొట్టలుపడి, మ్రింగడం కష్టమై, మాట్లాడ్డం బాధాకరమవుతుంది వాపు కొండనాలుకకూ, 'ఎపిగ్లాటెస్'కూ కూడా ప్రాకుతుంది 'ఎపిగ్లాటెస్' అంటే శ్వాస ద్వారంమీద తలుపు వంటి నిర్మితి అని యిదివరకే చెప్పేను. "గ్లాసస్" అంటే గ్రీకు భాషలో నాలుక అని అర్థము. 'ఐటెస్' (Iteis) అంటే ఇన్‌ఫ్లమేషను నాలుకలో ఇన్‌ఫ్లమేషనును 'గ్లాసైటెస్' (Glossitis) అంటారు

ఇతర శరీర భాగములలో ఇన్‌ఫ్లమేషను ఏర్పడ్డప్పుడు అంతో యింతో చీము పడుతుంది కాని నాలుకలో చీము యేర్పడడం చాలా అరుదుగా జరుగుతుంది చీము ఏర్పడ్డప్పుడు నాలుకతోనే నాలుక క్రిందిభాగంలోనే ("ఏబ్సెస్" చీముతిత్తి) ఏర్పడుతుంది కాని తరుచుగా నాలుకలో ఒక భాగం జీవశక్తినికోలుపోయి నశిస్తుంది ఆ ప్రదేశంలో పెద్ద అల్సరు ఏర్పడుతుంది జ్వరం, తలనొప్పి, అపస్మారం, సంధి ఇవన్నీ ఏర్పడతవి మెడలోఉన్న లింపుగ్లాండులు ఉబ్బి, ఇన్‌ఫ్లేంఅయి క్రమంగా ఆ ప్రదేశంలో ఉన్న సర్వజీవకణములు ఇన్‌ఫ్లేంఅయిపోవచ్చును ఒక ప్రదేశంలో అసంఖ్యాకములయిన జీవకణములు ఏక కాలంలో ఇన్‌ఫ్లేం అయితే ఆ స్థితిని సెల్యులైటిస్ (Sellulitis) అంటారు ఈ ఉబ్బు 'గ్లాటెస్'కూఎపిగ్లాటెస్‌కూ పాకినప్పుడు శ్వాసం దుర్లభమై మరణమే సంభవించవచ్చును గ్లాసైటెస్ తత్సంబంధమైన వ్యాధులు, ప్రమాదకరములు వైద్య సహాయం అత్యవసరం నోటిని పరిశుభ్రంగా ఉంచుకోడం చికిత్సలో ప్రధానాంశము "పొటాస్సియం క్లోరేటు" (Potasium—chlorate) 10 గ్రెయినులు, గ్లాసెడు నీళ్ళలోవేసిగాని,ఒక గ్లాసు నీళ్ళలో ఒకటి రెండు కణములు పొటాసియం పెర్మాంగనేటువేసిగాని తరుచు పుక్కిలించడం చాలా మంచిది పెన్సిలిన్ వంటి మందులు వచ్చేక ఈ వ్యాధి అంతగా ప్రమాదం కలిగించడంలేదు

లూకోప్లేకియా(Leucoplakia)గ్లాసైటెస్ తాత్కాలికంగా వుండిపోక ఒక్కొక్కప్పుడు దీర్ఘంగా ఉంటుంది (Chronic)ఆ స్థితి నాలుకకు మాత్రమే పరిమితమై ఉండదు చిగుళ్ళు, పెదవులు, బుగ్గలు కూడా ఈ వ్యాధికి గురి అవుతవి నాలుకమీద పై పొరలువాచి, ఎండి రక్తపుషల్కత్వమును కోలుపోయి చేప పొట్టులాగా, గోళ్ళలాగా కఠినమై రాలిపోతవి. 'సిఫిలిస్'(Syphilis) చరమావస్థలోను, వళ్ళలో క్రిమిదోషం ఏర్పడ్డప్పుడు విపరీతంగా పొగ త్రాగే వారిలోనూ, దీర్ఘమైన జీర్ణకోశ వ్యాధులలోను

(Chronic dispepsia) గౌట్(Gout) అనే కీళ్ళ వ్యాధిలోనూ ఈ వ్యాధులున్నవారు సారాయము, మసాళావేసి చేసిన భోజనములు సేవించినప్పుడు ఈ వ్యాధి రావడానికి మంచి అనుకూలత ఏర్పడుతుంది సాధారణంగా40-60సంవత్సరాలకు మధ్య ఈ వ్యాధి ఏర్పడుతుంది నాలుకలో అన్ని ప్రదేశములలోనూ వ్యాధి ఒకే దశలో ఉండదు. ముందు నాలుక ఎర్రబడి, నెప్పిపెట్టి తరవాత నాలుక పైపొరలు నిర్మలత్వం కోలుపోయి, ఎండి పరిసర ప్రదేశములకంటే పైకి ఉబికిఉండి, తెల్లని మచ్చలు ఏర్పడతవి ఇవి డైమండు చుక్క ఆకారంలో ఉంటవి కొన్ని మచ్చలు కలిసి పెద్ద మచ్చగా ఏర్పడవచ్చును ఈ స్థితిని ల్యూకోప్లేకియా అంటారు 'ల్యూకో' అంటే తెల్లని 'ప్లేకియా' అంటే పలకవంటి స్థితి ఈ స్థితి ఏర్పడ్డ తరవాత నాలుకలో రక్త సరఫరా తగ్గి, నాలుకలో "కార్శ్యము" (చిక్కిపోవడం) ఏర్పడుతుంది నాలుకమీద పుళ్ళూ, పగుళ్ళూ ఏర్పడతవి ఆ తరువాత ఈ స్థితి ఒకరకమైన కేన్సరుగా పరిణమిస్తుంది ఆదిలోనే ఈ వ్యాధి నివారణ కష్టసాధ్యము కేన్సరయిన తరవాత దుర్నివార్యమే అవుతుంది ఒక వారం రోజులలో నోటిపూత, నాలుకపూత, తగ్గకపోతే వెంటనే తగిన వైద్య సహాయంపొంది, అది తగ్గేదాకా చికిత్స తీసుకోవాలి ఈ స్థితిలో నోటిలో బహుకాలంగా ఇరిటేషన్ కలిగించే కారణములన్నింటిని లేకుండా చేయాలి తాంబూలంలో సున్నం ఎక్కువగా వేసుకోడం, కారాకిల్లీ పొగాకు నమలడం, నీరు, సోడా, కలవని వైనులు బ్రాందీవంటి పదార్థములు, మసాళాఉన్న భోజనం విసర్జించాలి నోటిని శుభ్రంగా ఉంచుకోవాలి తగిన వైద్య సహాయం పొందాలి రేడియో చికిత్స వచ్చేక ఈ వ్యాధి నివారణ సాధారణంగా సాధ్యమవుతున్నది వైజ్ఞానికములయిన పరీక్షలుచేసి, ఏ వ్యాధి లక్షణములయినా ఉన్నప్పుడు ఆ వ్యాధికి చికిత్స తీసుకోవాలి కాని అది వైద్యుల పని వ్యక్తులు, ఆ యా వ్యాధులు శరీరంలో ప్రవేశించడానికి కారణములయిన వివిధ చర్యలనూ విసర్జించాలి

నాలుకలో ఏబ్సెస్‌వస్తే శస్త్ర చికిత్సే శరణ్యం

నాలుక అల్సర్లు (Ulcer) నాలుకమీద అల్సర్లు లేవడానికి చాలా కారణము లున్నవి య మొన్నదేరిన దంతములు, గాయములు అజీర్ణం, క్షయ వ్యాధి 'ల్యూపస్' (Lupus) అనే చర్మ వ్యాధి, కోరింత దగ్గు (ఇందులో అల్సరు నాలుకక్రింద 'ఫ్రీనం' అనే మ్యూకస్ మెంబ్రేను పొరలో ఏర్పడుతుంది) సర్పి (Hapes) పాదరసంవంటి ఔషధ వస్తువులు సిఫిలిస్ అనే సుఖవ్యాధి, కేన్సరూ, దీని ప్రభేదములూ, విటమిన్ బికాం ప్లెక్సులో బి 2 లోపించినందున ఏర్పడే స్ప్రూ (Sprue) అనె వ్యాధి అతి దీర్ఘమైన మలబద్ధకం నాలుకమీద అల్సర్లు కలిగించడానికి కారణములు వీటిలో కొన్నింటిని ఇదివరకే వివరించాను మిగతా వాటిని సందర్భం వచ్చినప్పుడు వివరిస్తాను

నోటిని పరిశుభ్రంగా ఉంచుకోడం, లోపములు లేని స్వస్థాహారం తీసుకోడం, సమర్థులైన వైద్యులవద్ద చికిత్స తీసుకోడం, నివారణోపాయములు

ఒక్కొక్కప్పుడు నాలుకమీద పెంద్రుకలవంటి నిర్మితులు లేస్తవి దీనికి కారణం ఒక రకమైన క్రిమిదోషం నోటి పరిశుభ్రత, వైద్య సహాయం నివారణోపాయములు

ఒక్కొక్కప్పుడు నాలుకమీద బుడగలవంటి నిర్మితులు (Cysts) ఏర్పడతవి. నీటి బుగ్గలలాగ ఇవి చితకవు వీటికి శస్త్ర చికిత్స అవసరం.

నాలుకలో కేన్సరు · ఇది చాలా ముఖ్యమూ ప్రమాదకరమూ అయిన వ్యాధి నాలుకమీద గుండీలాగ గట్టిదై అంచులు వెనక్కి విరిగిన అల్సరుగానో, పురిపిటి కాయవంటి నిర్మితిగానో కేన్సరు తరుచు ఏర్పడుతుంది ఒక్కొక్కప్పుడు, దీర్ఘమైన, లోతైన పగుళ్ళలాగానూ ఏర్పడవచ్చును ఇటువంటి అల్సర్ సిఫిలిస్‌లోనూ ఏర్పడవచ్చును రెండూ ప్రమాదకరములైన వ్యాధులే! అందుచేత మృదువుగా ఉండవలసిన నాలుకలో గుండీ వంటి నిర్మితి ఏర్పడగానే, వెంటనే వైద్య సహాయం పొందడం చాలా అవసరం నాలుక తీపూ, విపరీతమైన పొంగ, ముట్టుకుంటే రక్తంకారడం, నోటిలో దుర్వాసన, కేన్సరు సాధారణ లక్షణములు ఈ స్థితిలో నాలుక ముందుకు జాచటం కష్టమవుతుంది నాలుక కదలికకూడా కష్టమై శబ్దోచ్చారణ దుస్సాధ్యమవుతుంది బాధ అధికమవుతుంది క్రమంగా చిగుళ్ళూ, దవడలు, దవడలు ఏముకలూ యితర అవయవములూ ఈ వ్యాధికి గురి అవుతవి కంఠభాగములో లింఫుగ్లాండులు ఉబ్బి చింతగింజలలాగా గట్టిగా ఉంటవి నోరు పరిశుభ్రంగా ఉంచుకోడం తప్ప వ్యక్తిగతంగా చేయగలిగిందిలేదు కేన్సరు, అల్సరు లాగనేకాక కాలీప్లవర్‌లాగా, బుడిపెలలాగా, ఇంకా ఎన్నో రూపాలుగా ఏర్పడవచ్చును రేడియో, డీప్—ఎక్సురే చికిత్సలు చాలా సహకరిస్తవి మన వాళ్ళు విరోధం, వచ్చినప్పుడు నీ నోట్లో పుండుబుట్ట అని తిడతారు ఇది విరోధులకు కూడారారాని వ్యాధి ఎంత త్వరగా మేలుకుంటే అంత మంచిది

పైన చెప్పిన నాలుగు కారణములవల్ల నాలుక వ్యాధిగ్రస్తమైనా ఆ జన్మసిద్ధములయిన కారణములవల్ల నాలుక స్వరూపస్వభావములు అసాధారణములుగా ఉండవచ్చును

కొందరు నాలుకే లేకుండా పుట్టవచ్చును కొందరిలో ఒక ప్రక్క మాత్రమే నాలుక వృద్ధిచెంది రెండవ ప్రక్క క్షీణించి ఉండవచ్చును నాలుక పైకి లేవకపోవడమును గురించి ఇదివరకే చెప్పేను నాలుక సైజు చాలా పెద్దదిగా ఉండవచ్చును మరికొందరిలో నాలుక చాలా పొడుగై కుక్క నాలికలాగా, ముందుకు సాగి ఉండవచ్చును వెనుక అంగిలిలోకి పోయేటంత పొడుగుగా ఉండవచ్చును ఈ స్థితిలో ఒక్కొక్కప్పుడు నాలుక శ్వాస నాళమునకు అడ్డుపడి ప్రాణాపాయం ఏర్పడవచ్చును కొందరిలో నాలుక పాము నాలుకలాగా రెండుగా చీలి ఉండవచ్చును ఇవన్నీ కూడా అత్యాధునిక శస్త్ర చికిత్సా విధానమువల్ల (Plastic Surgery) నివారింపదగ్గ వ్యాధులే ★



మహిళాలోకం

వేసవికాలం వచ్చింది. అప్పుడే ఎండలు మండిపోతున్నాయి. ఈ ఎండ వేడికి చెమటపట్టడం, వళ్లు పేలడం, సెగ్గడ్డలు రావడం చాలా చికాగ్గా ఉంటుంది. ఈ వేసవిలో దుస్తులు, ఆహారాది విషయములలో తగిన శ్రద్ధ తీసుకోవాలి. కాలానుగుణముగా దుస్తులు ధరించి, ఆహారము తీసుకుంటూ ఉంటే ఆరోగ్యముగా ఉండటమే కాకుండా అందంగా కూడా ఉంటాము.

ఈ కాలం వేడిచేసే పదార్థములు తినకూడదు. ఇది మామిడికాయుల కాలం. మామిడికాయలన్నా, పండ్లన్నా ఇష్టపడనివారుండరు. కొందరు మామికాయలు ముక్కలుకోసుకుని, చక్కగా ఉప్పు, కారం అద్దుకుని తింటూ ఉంటారు. ఇక మామిడి పళ్లసంగతి చెప్పనే అక్కరలేదు. వేళాపాళా లేకుండా ఎన్ని పళ్లయినా తినేస్తుంటారు. ఆపైన నీళ్లు త్రాగుతుంటారు. మామిడికాయలు గాని, పండ్లు గాని తినిన వెంటనే నీళ్లు త్రాగకూడదు. ఓ గంట, అరగంటా పోయాక త్రాగాలి. ఈ పండ్లు, కాయలు గాని పరగడుపున, మధ్యాహ్నం ఎండ మిటమిటలాడేవేళ అసలు తినకూడదు. వేళాపాళా లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు, రుచిగా ఉంటుందిగదా అని ఎక్కువగా తింటే వేడిచేసి సెగ్గడ్డలు లేస్తాయి. కొందరికి జ్వరం కూడా వస్తుంది. కాబట్టి మామిడిపళ్లు ఎండ చల్లబడినతర్వాత గాని, అన్నములో గాని తినాలి. మామిడిపళ్లు తినగానే మజ్జిగ త్రాగితే మంచిది. వేడి చేయదు.

ఇవి ఊరగాయలు పెట్టే రోజులు. క్రొత్త ఊరగాయ మంచి ఘాటుగా, రుచిగా ఉంటుందని ప్రొద్దస్తమానం అదే నంజుకుని తింటూ ఉంటారు కొందరు. ఈమాదిరి తిండ్లవల్లే ఒళ్లు పాడవుతుంది. అందువలన ఈ వేసవిలో చలువ చేసే ఆకుకూరలు, పండ్లు వగైరా విరివిగా వాడాలి. ఈ రోజులలో కాఫీ, టీలు మానివేయుటం మంచిది. వాటి బదులు మజ్జిగ, నిమ్మకాయ రసం, షర్బతులు ఎక్కువగా త్రాగాలి. కాఫీ, టీలు మానుకోలేనివారు కనీసం మధ్యాహ్నం ఎండవేళప్పుడు మజ్జిగ, షర్బత్‌లు త్రాగటం మంచిది. ఎండ వేడికి కాస్త హాయిగా ఉంటుంది.

ఈ వేసవి వెళ్లేవరకు మనం ధరించే దుస్తుల విషయంలో కూడ తగిన శ్రద్ధ అవసరము. ఈ కాలం సిల్కువి, పట్టువి. మందపాటి బట్టలు ధరించకూడదు. అలాంటివి ధరించుటవల్ల మరింత చెమటపోసి వళ్లు పేలుతుంది. అంతే కాకుండా ఈ బట్టల రాపిడికి వళ్లంతా మంట పుడుతుంది. అందువలన పిల్లలు, పెద్దలు కూడా సన్నవి, తేలికగా ఉండే నూలుదుస్తులు ధరించుట మంచిది. అంతే కాకుండా ఈ వేసవికాలం చెమట ఎక్కువగా పోసి, బట్టలు తొందరగా మాసిపోతుంటాయి. కాబట్టి రోజుకు కనీసం రెండుసార్లయినా బట్టలు మారుస్తూండాలి.

～～～～～～～～～～～～～

సి. రాధ

～～～～～～～～～～～～～

సాధారణముగా ఈ ఎండాకాలం ఎక్కువగా చెమట పోస్తుంది కొందరికి. చేతిగుడ్డ దగ్గరుంచుకుని ఎప్పటికప్పుడు ఈ చెమటను తుడుచుకుంటూ ఉండాలి. లేకపోతే చెమటకాయలు లేస్తాయి. అంతేకాకుండా స్నోలు, క్రీములు వాడకూడదు. చన్నీళ్లతో ముఖం కడుక్కుని పౌడరు అద్దుకోవాలి. రోజుకు రెండుసార్లయినా స్నానం చేయాలి. చన్నీళ్లు అలవాటు లేనివారు గోరువెచ్చని నీటితో స్నానం చేసి, శరీరానికి దూమెరుగ్గా పౌడరు రాసుకుని సన్నపాటి బట్టలు వేసుకుంటే హాయిగా ఉంటుంది. కొందరు మధ్యాహ్నం ఎండ వేడి భరించలేక చన్నీళ్లతో స్నానం చేస్తుంటారు. దీనివల్ల తాపం తగ్గకపోగా ఎక్కువవుతుంది. స్నానం చేస్తున్నంతసేపూ ప్రాణానికి హాయిగా ఉన్నా, స్నానంచేసి ఇవతలకు రాగానే శరీరములోనుంచి గుబగుబ మంటలు బయల్దేరి, చెమట కారుతుంది. కాబట్టి ఎండ చల్లబడిన తర్వాత స్నానం చెయ్యాలి గాని చెమట పోస్తుందిగదా అని ఎప్పుడు పడితే అప్పుడు స్నానం చేయకూడదు.

పిల్లలకు, పెద్దలకు కూడా ఈ కాలం ఒళ్లు పేలుతుంది. ఒళ్లు పేలినప్పుడు టాల్కమ్ పౌడరు ఎక్కువగా ఉపయోగిస్తూండాలి. చన్నీళ్లతో స్నానంచేసి పేలిన చోట పౌడరు అద్దాలి. రాత్రి పడుకోబోయేముందు మంచి గంధం అరగదీసి ఈ పేలిన చోటల్లా రాస్తే రెండు, మూడు రోజుల్లో తగ్గిపోతుంది. అంతేకాకుండా రోజూ రాత్రి పడుకోబోయే ముందు చన్నీళ్లతో ముఖం, చేతులు కడుక్కుని కోల్డు క్రీము గాని, పౌడరు గాని రాసుకుంటే ఈ పొక్కులు రావు. రాత్రుళ్లు బాగా గాలివచ్చేచోట పడుకోవాలి. కొందరు ఎంత ఉక్క పోస్తున్నా తలుపులు బిడాయించుకుని లోపల పడుకుంటారే గాని బయట పడుకోరు. కొందరు ఫ్యాన్ పెట్టుకుని పడుకుంటారు. ఇది ఎంతైనా కృత్రిమమైన గాలి. మొదట చల్లగా ఉన్నా తర్వాత గాలి వేడెక్కిపోతుంది. ఈ వేడిగాలి ఒంటికి మంచిదిగాదు. కాబట్టి గదుల్లోకి గాలి రాకపోతే వరండాల్లో గాని, ఆరుబయట గాని పడుకోవడం మంచిది. నిద్ర కూడా బాగా పడుతుంది. ఆరుబయట పడుకుంటే పడనివారు లోపల పడుకున్నా బాగా తలుపులు కిటికీలు తెరిచి గాలి వచ్చేచోట పడుకోవాలి.

వేసవి వెళ్లేవరకు వారానికి రెండు సార్లు తలంటుకోవడం మంచిది. చెమటకు, దుమ్ము పడి తల తొందరగా మాసిపోయి వాసనవస్తుంది. తలకు ఆముదం రాసి తలంటుకుంటే మాడు పోటు, కళ్ల మంటలు రావు. చలువ కూడాను. అభ్యంగనస్నాన మయ్యాక తలకు సాంబ్రాణిపొగ వేస్తే మంచి వాసన పట్టుకుంటుంది.

ఈ వేసవిలో మేకప్ ఎక్కువగా చేసుకోకూడదు. బయటికి వెళ్లేటప్పుడు జాగ్రత్త అవసరం. స్నోలు, క్రీములు రాసుకుంటే ఎక్కువ చెమట పోస్తుంది. స్నో లేకుండా ఉండలేనివారు కొద్దిగా రాసుకున్నా పౌడరు ఎక్కువగా రాసుకోవాలి. కళ్లకు కాటుక ఎక్కువగా పెట్టుకోకూడదు. చెమటకు కాటుక కరిగి ముఖమంతా అవుతుంది. కాబట్టి మనం చేసుకునే ఈ కృత్రిమ అలంకారాలను తగ్గించి ఈ కాలం ఎంత సింపుల్‌గా ఉంటే అంత హాయిగా ఉంటుంది. ఎంత శుభ్రంగా ఉంటే అంత ఆరోగ్యంగా, అందంగా ఉంటాము.

కాలానుగుణముగా స్నానపానాదుల విషయములో జాగ్రత్త తీసుకోవడం, దుస్తులు, ఆహారాది విషయములలో జాగ్రత్తగా ఉండటం ప్రతి ఒక్కరు నేర్చుకోవాలి. ప్రకృతికనుగుణంగా నడుచుకుంటూ ఉంటే మనిషి సుఖపడ గలుగుతాడు. మనజాగ్రత్తలో మన ముంటే ఏ కాలం వచ్చినా ఇబ్బంది ఉండదు. ఏమంటారూ ? ★



తల్లి కడుపులోనుంచి బయటపడిన మానవుడు తొలుత తల్లినే సంబోధించినాడు, అమ్మా అని ఎలుగెత్తి పిలిచి రోదించినాడు. తల్లినుంచి వేరు కావడాన్ని మానవుడు కోరుకొనలేదు, సహించలేక; ప్రాణమున్నంత కాలమూ తల్లికే తన బాధలు కష్టాలు నివేదించుకొని ఊరటచెందినాడు, సృష్టి క్రమానుగతంగా గత జీవుడైన తదుపరి తిరిగి ఆతల్లి ఒడిలోనే చేరి ఊరటజెంది శాశ్వతంగా నిదుర జెందినాడు. సృష్ట్యాదినుంచి నేటివరకు, ప్రపంచం నిలిచి ఉన్నంత కాలమూ మానవకోటిలో ప్రతి ఒక్కరి అనుభవంలోకి వచ్చేది ఇదే. ఈ కాల్పనిక జగతిలో శాశ్వతమైన ఊనత్వాన్ని మరొకసారి ఒకతల్లిమాటలలో తెలుసుకుందాము.

గృహిణిగా మారిన ప్రతి స్త్రీ తల్లి కావాలని కోరుకుంటుంది ఆ కోరిక అసమంజసం కాదు మాతృత్వం లభించని స్త్రీ జీవితం పరిపూర్ణత పొందని విజ్ఞానం వంటిది

స్త్రీత్వానికి చిహ్నమే మాతృత్వం వివాహమైన పడుచుకు మొదటిసారిగా వచ్చే ప్రశ్న,


"పిల్లలెందరు ?" అని సాధారణంగా కుశల ప్రశ్న చేసేటప్పుడు పెండ్లయిందా, పిల్లలెందరు

అని పెద్దవారు తప్పక అడుగుతారు పెళ్లయిన వారికి పిల్లలు లేకపోవడం ఏమిటో లోటని వారి ధోరణిలో స్ఫురిస్తుంది ఆ మాట ఆడవారికి ఎక్కువబాధ కలిగిస్తుంది, కూడ

స్త్రీ సృష్టి ప్రదాయిని తన జీవితం ఆధారంగా ఎన్నో జీవులను ఆమె సృష్టించి, రూపొ

మిస్తుంది ఆమె బింబానికి ప్రతిబింబాలు, ఆశలకు ఆధారాలువారు సంతానం స్త్రీకి పెట్టని ఆభరణాలు గంపెడు నగలు సింగారించినా, గలగలలాడే పట్టుచీర ధరించినా కనపడని అందం, నలుగురి పిల్లల మధ్య నలుగుతూ కూర్చుండే తల్లిముఖంలో కనబడుతుంది. "నా పిల్లలే నా హృదయం నగలు'' అనుకుని మురిసిపోతుంది ఆ తల్లి.

సంతానవతిగా స్త్రీకి సంఘంలో ఉన్న ప్రత్యేకత, గౌరవం సంతానహీనకు లేదు కడుపు పంట, చల్లని తల్లి అని మొదటి వారిని పేర్కొంటారు గొడ్రాలు, పిల్లలు లేనిదని రెండవవారిని ఈసడిస్తారు పుణ్యకార్యాలు కానీయండి, పెళ్ళిళ్ళు కానీయండి, పెద్ద ముత్తయిదువ వదిమంది



పిల్లల తల్లి అయిన భాగ్యజీవినే ముందు ఆహ్వానిస్తారు

భార్యాభర్తలు దాంపత్యజీవితంలో ఒకరి నొకరు విడిచి బ్రతకలేక పోవడానికి పిల్లలే కారణం

మాతృత్వం లేని స్త్రీ జీవితం ఒంటరితనమే పగలల్లా ఇంటి పనులతోనూ, సాయంత్రం పక్కింటివారి పురాణాలతోనూ, రాత్రి వారి సేవల తోను పొద్దు పుచ్చినా, ఆ స్త్రీ దినచర్యకు ఏదో వెలితిగానే ఉంటుంది అదే జీవితం నలుగురి పిల్లల తల్లికి క్షణం విరామంలేని ఉద్యోగం అందు లోనే తృప్తి, ఆనందం

దాంపత్యజీవితానికి పిల్లలు ప్రతిబంధకాలు అనుకోవడం కేవలం పొరపాటు భార్యాభర్తల పరస్పర అనురాగానికి, సహకారానికి ప్రతిఫల మయిన పిల్లలు, వారి వినోద విలాసాలకు ఆటంకం అని తలపోయడం అవివేకం పిల్లలు లేని ఇల్లాలికి భర్తపై కలిగే అనురాగంకంటె పిల్లల తల్లికే పదింతలు ఎక్కువగా ఉంటుంది "నాన్నగారు వస్తున్నారేమో చూడమ్మా" అని వాళ్లను హెచ్చరిస్తూ, పదేపదే తనే వారిని స్మరించుకుంటుంది

మాతృత్వం స్త్రీ జీవితం అనుభవించవలసినదే గాని, దాని అనుభూతు లిటువంటివని మనం వ్రాయలేము తొమ్మిది నెలలు మోసి భరించ రాని పురిటి నొప్పులు ధైర్యంతో దిగమ్రింగుకొని పుట్టబోయే ఆ ప్రాణి కోసం తహతహలాడే మాతృ హృదయం, పైవారికి బోధ చేసినా అర్థం గానిది ఏ శాస్త్రం చెప్పలేనిది

"అమ్మా" అని మనసారా పిలిపించుకుని ఆనందించే మాతృత్వం నిజంగా అమరత్వమే

స్త్రీలు తమ కర్తవ్యాన్ని విస్మరించక, ఆదర్శ గృహిణులుగా, ఆదర్శపత్నులుగా, ఆదర్శ మాతలుగా వ్యవహరిస్తారని నా నమ్మకం ★

ఇద్దరు వేదాంతులు రోడ్డు మీద పోతూ ఉండగా వారికి ఒక పెద్దపంది కనుపించింది. దాన్ని చూస్తూ ఆశ్చర్యంతో ఇద్దరూ తర్కించసాగారు.

మొ. వే. — చూశారా, ఆ ఎలక బలిసిపోయి ఎలా తయారయిందో!

రెం. వే. — అఘోరించినట్లు ఉంది. అది ఎలకకాదు. ఏనుగుచిక్కిపోయి అలా తయారయింది.

-యు. వి. సత్యనారాయణ(వాల్తేరు)

పాకశాల

నిమ్మకాయ షర్బత్

వేసవికాలం వచ్చేస్తోంది చల్లటి పానీయములు ఎంతైనా అవసరం అన్నిటిలోకీ నిమ్మకాయ షర్బత్ ముఖ్యమైనది ఒంటికి చాలా మంచిది

కావలసిన సామానులు —

నిమ్మకాయలు	2
మంచినీళ్లు	3 కప్పులు
పంచదార	3 టీస్పూన్లు.
మిఠాయి రంగు	
కొద్దిగా పప్పు సోడా	
బరఫ్ (ఐస్)	½ పౌను

చేయు విధానము —ఒక స్టీలుగిన్నెలో 3 కప్పుల నీళ్ళు పోసి 3 టీస్పూన్ల పంచదార వేసి కలియబెట్టాలి మంచ రసంగ‌ నిమ్మకాయలు రెండు అడ్డంగా తరిగి పంచదార నీళ్లలో పిండాలి మిఠాయి రంగు ఒక స్పూనులో రెండు చుక్కలు నీళ్ళు పోసి రంగరించి, పంచదార నీళ్లలో వేసి కలపాలి ఇప్పుడు దీనికి మంచిఆరంజి కలర్ వస్తుంది దీన్ని మరొక స్టీలుగిన్నెలోకి పల్చని గుడ్డ వేసి వడియకట్టాలి అప్పుడు గింజలు, ఇంకా ఏమైనా నలకలు ఉంటే వచ్చేస్తాయి ఇందులో ½ పౌను బరఫ్ వేసి కొన్ని నిమిషములపాటు ఉంచితే చల్ల బడుతుంది ఒకవేళ బరఫ్ దొరకని పక్షంలో ఐస్ క్రీమ్ (అర్ధణావి అమ్ముతారు అవి) రెండు లేక మూడు కొనివేస్తే కూడా బాగుంటుంది ఇప్పుడు ఇందులో పప్పు సోడా కొద్దిగా వేసి బాగా కలిపితే బుసబుస పొంగుతుంది ఇట్లా పొంగుతున్నప్పుడే స్టీలు గ్లాసులో గానీ, గాజు గ్లాసులో గానీ పోసుకొని తాగితే చాలా బాగుంటుంది ఇత్తడి గ్లాసులో మాత్రం పోయకండి ఎందుకంటే కిలమెక్కిపోతుంది ఈ షర్బత్ బయట అమ్మే కూల్ డ్రింకులకు ఏమాత్రం తీసిపోదు ఇంటికెవరైనా అతిథులు వచ్చినప్పుడు ఇవ్వటానికి కూడా బాగుంటుంది సులభంగా తక్కువ ఖర్చుతో కొద్దిసేపట్లోనే చెయ్యవచ్చు

ఆంగర హరిహరబి యమ్మ
(హైదరాబాదు).

కర్బూజపండ్ల షర్బత్

రాబోయేది మంచి ఎండాకాలము మరియు కర్బూజపండ్ల కాలమున్నూ కాబట్టి ఎండలకు చల్లగా తయారు చేసుకునే పానీయాలలో ఒకటయిన కర్బూజపండ్ల షర్బత్తును తెలియజేస్తూ ఉన్నాను సోదరీమణుల చేసి చూడండి

కావలసిన సామానులు —బాగా పండిన కర్బూజ పండు, ½ శేరు పంచదార, ½ శేరు మంచి పెరుగు, 2 నిమ్మపండ్లు, 2 అణాల ఎత్తు ఏలకుల పొడి, 2 అణాల ఎత్తు వేచిన సోపు గింజల పొడి, చిటికెడు శొంఠి పొడి, ½ శేరు రోజా వాటరు

తయారుచేయువిధము —కర్బూజపండు చర్మమున్ను విత్తులను తీసివేసి సన్న సన్న ముక్కలుగా కోసి (½ శేరు ముక్కలు) ఆ ముక్కలను రెండు శేర్ల నీళ్లలో 6 గంటల కాలం నానబెట్టి, ఆ ముక్కలను పిసుకకయే వడియగట్టుకుని, ½ శేరు పంచదారను వేరుగా నీళ్లలో కలిపి ½ శేరు మంచి పెరుగును నిమ్మపండ్ల రసమును, ఏలకుల పొడిని, వేచిన సోపు గింజల పొడిని, ½ శేరు రోజావాటరు మంచుగడ్డపై వడియబోసిన నీటిలో కలుపుకొని పుచ్చుకొన్న ఎడల చల్లగా ఉంటుంది

పాకు వనజ (కర్నూలు).

రసగుల్లా

15—3—61 వ తేదీ పత్రికలో సోదరి పెంటపాటి పార్వతమ్మగారు రసగుల్లా చేయుట తెల్పమన్నందుకు వ్రాయుచున్నాను దీనికి కావలసిన సామాన్లు

1¼ శేరు చెన్నా, 1½ పావు చక్కెర, 1 స్పూను సన్నటి (గోధుమ) రవ

చెన్నా చేయు విధము 1 శేరు పాలు (చిక్కని గేదెపాలు) వెడల్పాటి గిన్నెలో పోసి మరిగించాలి మీగడ కట్టకుండా కలుపుతూ ఉండాలి 2, 3 సార్లు పొంగాక దించెయ్యాలి కొంచెము చల్లారనివ్వాలి అంటే మనము చేయి పెట్టగలిగే వేడి ఉండాలి ఆ పాలలో చెన్నా నీళ్ళు పొయ్యాలి చెన్నా నీళ్లంటే ఏమిటో అని విస్తుపోకండి హోటల్‌లో చెన్నా నీళ్ళు అని అడిగితే ఇస్తారు దొరికుతే సరి లేని పక్షాన ఒక దినం ముందుగానే కొద్ది పాలలో నిమ్మరసం వేసి విరవాలి ఆ నీళ్లను (పాలు విరగగా వచ్చిన నీళ్లే చెన్నా నీళ్ళు) మరుసటి దినానికి ఉంచుకోవాలి వేడి పాలలో చెన్నా నీళ్ళు చుట్టూ తిప్పుతూ పోయగానే పాలన్నీ విరిగిపోతుంది పూర్తిగా చల్లారాక ఒక గుడ్డలో వడికట్టాలి నీళ్లన్నీ ఒడిసేదాకా గుడ్డలోనే ఉంచాలి తర్వాత ఒక పళ్లెంలోకి ఆ చెన్నానంతా (పాలు విరిగితే దాన్నే చెన్నా అంటారు) తీసుకొని ఒక స్పూను గోధుమ రవ్వ, 1 స్పూన్ చక్కెర వేసి బాగా కలపాలి ఎంత సైజు కావలిస్తే అంత సైజులో గుండ్రంగా ఉండలు చేసుకోవాలి జీడిపప్పు, కిస్మిస్ వేసుకోవాలనుకుంటే ఆ ఉండల మధ్య పెట్టుకొనవచ్చును వెడల్పాటి మూకుడు ఉండాలి పొయ్యిలో బాగా పెద్ద మంట వేసి మూకుడులో 1½ పావుల చక్కెర, 2½ పావుల నీళ్ళు పొయ్యిమీద పెట్టాలి కొద్దిగా పాకం వచ్చినాక ఈ ఉండలన్నీ అందులో వెయ్యాలి మంటలు మాత్రం పెద్దగా మండుతూ ఉండాలి ఆ పాకంలో ఉండలన్నీ క్రిందా మీదా ¾ గంటసేపు ఉడకాలి బాగా ఉడికితే పెద్దగా పొంగుతాయి అవి ఉడికేలోగా పంచదార పాకం ముదిరితే కొంచెం నీళ్ళు పోయాలి బాగా ఉడికిన పిమ్మట ½ గ్లాసు నీళ్ళు పోసి దింపాలి ఉడికిందీ లేనిదీ తెలియడానికి ఒక రసగుల్లాను తీసుకొని చల్లని నీళ్లలో వెయ్యాలి వెయ్యగానే గుండ్రంగా ఉండక మెత్తపడితే ఉడకలేదన్నమాట పూర్తిగా ఉడికితే నీళ్లలో వేసినా గుండ్రంగానే ఉంటుంది సోదరి పార్వతమ్మ రసగుల్లా చేసి ఎలా కుదిరిందీ తెలియజేస్తారని నమ్ముతున్నాను

జయలక్ష్మి (మద్రాసు)

ఔదార్యం

రైలుబండిలో ప్రయాణం చేస్తూన్న వృద్ధుడు తోడి ప్రయాణికుని "బాబూ! ఒక అగ్గిపుల్ల ఉంటే ఇస్తారా" అని అడిగాడు. ఆయన తన జేబులో అగ్గిపెట్టె తీసిఇచ్చాడు.

ఆ వృద్ధుడు ఒక అగ్గిపుల్ల గీసి త్రాపీగా చుట్ట వెలిగించుకొన్నాడు. అంతటితో సరిపెట్టక ఆపెట్టెలోంచి పది పుల్లలుతీసి జేబులో వేసుకొని అగ్గిపెట్టె తిరిగి ఇచ్చాడు.

అగ్గిపెట్టెగల ఆ సామీకి మండుకొచ్చింది. "ఏమయ్యా! చూస్తే పెద్దమనిషిలా ఉన్నావు. అగ్గిపుల్ల అడిగితే మర్యాదగా పెట్టె ఇచ్చాను. అడగకుండ మర్యాదలేకుండ నీ ఇష్టం వచ్చినట్లు పుల్లలు తీసుకొంటావా" అని కసిరాడు.

ఆ వృద్ధుడు నిదానంగా "బాబూ తొందర పడుచున్నారు ఒక్కపుల్ల ఇమ్మని అడిగాను నేను. ఏకంగా పెట్టె ఇచ్చేశారు మీరు. పెట్టెఅంతా తీసుకుంటే బాగా ఉండదని, అక్కర్లేదనడం మర్యాద కాదని ఏవో పదిపుల్లలుమాత్రం తీసుకొన్నాను సంతోషించక కోపం ఎందుకు బాబూ" అని చిరునవ్వు విసిరాడు, తన ఔదార్యానికి తానే మురిసిపోతూ.

వై. ఎస్. రాము (గోపాలపురం)



వనితా వాణి

స్త్రీ ధర్మం, స్వాతంత్ర్యం

22—3—61 తేదీ పత్రికలో వ్రాసిన "స్త్రీ ధర్మం, స్వాతంత్ర్యం" అన్న వ్యాసము చాలా బాగుంది స్త్రీలు చదువుకొన్నందువల్ల లాభమే గాని నష్టమేమిలేదని, నొక్కివక్కాణించగలను "మతుకుమల్లి సుశీల"గారు చెప్పినట్లు చదువుకొన్న భార్యలు, భర్తలతో రాజకీయాలు, ప్రపంచ విషయాలు చర్చిస్తూంటే భర్తకూ సంతోషంగా ఉంటుంది వీలుంటే భర్త ఆఫీసుపనిలో సహాయ పడవచ్చును అంతేగాని సుశీలగారు చెప్పినట్లు భర్తయింటికి రా గా నే బజ్జీలగురించి, వచ్చేళ్ళ గురించి చెప్పుతూవుంటే భర్తకేగాక, విన్న వాళ్ళకు కూడా అసహ్యంగా ఉంటుంది సుశీల గారికి పత్రిక ద్వారా అభివందన లర్పిస్తున్నాను

కుమారి కొండేపూడి ఆశాలత (ఏలూరు)

* * *

22—3—61 తేది ఆంధ్ర సచిత్ర వార పత్రికలో "మతుకుమల్లి సుశీల"గారు వ్రాసిన "స్త్రీధర్మం—స్వాతంత్ర్యం" లన్న వ్యాసము చాల బాగుంది ఆవిడ అన్నట్లు స్త్రీకి తగినంత స్వాతంత్ర్య మవసరము ఈ నవనాగరికతా ప్రపంచములో చాల మందికి చదువుకున్న స్త్రీలపైన ఒక విధమైన దురభిప్రాయమున్నది ఈవ్యాసము చదువుకున్న తర్వాత అయినా కొంతవరకుగల దురభిప్రాయమును పోగొట్టుకొనెదరని ఆశిస్తున్నాను స్త్రీలు విద్యావతులైన పక్షమున, వారు గృహ నిర్వహణలో శ్రద్ధ తీసికోరని చాలమంది అర్థం లేకుండా వాదించే వాళ్ళను నే నెరుగుదును సుశీల గారన్నట్లు విద్యావతులైన స్త్రీలు నలుగురితోకలిసి మెలిసి ఉండకపోవటానికీ, గృహనిర్వహణలో నేర్పరులు కాకపోవటానికి విద్యుక్త ధర్మ నిర్వహణలో పొరపాటు పడటానికీ విద్యా విధానం బాధ్యత ఎంతమాత్రమూలేదు మన మొకసారి కనులు తెరచి, ఈ విశాల ప్రపంచములోనికి తేరిపారచూచినట్లయితే తాము ఉద్యోగము చేస్తూ భర్తకు ఆర్థికంగా సహాయపడుతూ, గృహ నిర్వహణను అతి చాకచక్యంతో చేసికొంటు, తమ సంసారం ఆదర్శప్రాయంగా నడిపించుకొని పోవుచున్న నారీమణులను ఎంతో మందిని చూడగలము

ఎస్ లలితకుమారి (బద్వేలు)

* * *

అయినవారూ, కానివారూ

ఈమధ్య వార పత్రికలోని "వనితాలోకం" శీర్షిక చాలాఆకర్షణీయంగా వుంటోంది 15-3-61 వ తేదీ పత్రికలో "కపిల పద్మ" గారు వ్రాసిన "అయినవారూ, కానివారూ" అనే వ్యాసం ఎంతో బావుంది నాకు ఒకప్పుడు వారికి జరిగినటువంటి సంఘటనే. జరిగింది అయినా అంతటితో ఊరుకోక ఈ మధ్యనే అయినవారని భ్రమపడి ఎంతో ముఖ్యమైన విషయాలు గూడా వారితో సంప్రదించి, చివరకు పుటుక్కున కానివారుగా మారి పోయినపుడు ఎంతో బాధ పడడం జరిగింది కొంత మంది వున్నారు వారితో మనం ఎంత నిష్కల్మషంగా వున్నప్పటికీ మనలో అనుమానం తప్పు లెదకడానికి చూస్తూంటారు అటువంటి వాళ్ళతో ఎంతో క్లుప్తంగా వుంటేనే నెగ్గగల్గుతాం ఈ ప్రపంచంలో రచయిత్రి "కపిల పద్మ"గార్కి పత్రిక ద్వారా నా అభివందనములు తెలియజేయ గోరెదను

కుమారి పి వి సుబ్బలక్ష్మి (గుంటూరు)

* * *

ఊలుతో హాండ్ బాగ్

22—2—61 వ తేది ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురణమైన "ఊలుతో హాండ్ బాగ్"ను మేము వేసితిమి చాల బాగుగా వచ్చినది ఈ బాగ్‌ను వేయు విధానమును వణితావాణి ద్వారా తెలిపిన ఆచంట కృష్ణవేణికి నా ధన్య వాదములను అర్పించుచున్నాను

కుమారి ఎల్ ఇ దేవి (చిత్తూరు)

* * *

చిన్నపిల్లలకు స్వెట్టరు

సి కమలామూర్తిగారు వ్రాసిన స్వెట్టరు కుట్లాను చాలా బాగా కుదిరినది వారికి నా అభివందనలు తెలుపుచున్నాను. కాని, వారు ఇచ్చిన ప్రకారము వూలు సరిపోలేదు తెలుపు వూలు మూడు అవున్సులు ముదురు రంగు వూలు మూడున్నర అవున్సులు పట్టినది వారు ఇచ్చిన కొలతలు ప్రకారమే అల్లాను చేతులకు 25 రింగులు హెచ్చించుకొని, చెయ్యి పూర్తయిన తరువాత 25 రింగులు పూర్తి చేసుకోవాలన్నారు రెండేసి రింగులు ఒకసారి చొప్పున అల్లి 25 రింగులు తగ్గించుకోవాలని వ్రాసారు కాని నేను ఆవిధముగా అల్లితే చెయ్యి అతుకుటకు కుదరలేదు. అందువలన చెయ్యి పూర్తయిన తరువాత 25 రింగులని కాస్ట్ ఆఫ్ చేసుకున్నాను ఏమైనా మీ స్వెట్టరు చాలాసులువుగా, ఉపయోగముగా నున్నది

ఎం విష్ణుప్రియ (బందరు)

* * *

శిరోజాలంకరణ

మీరు ప్రచురించిన శిరోజాలంకరణ చిత్రాలు చాలా బాగున్నాయి కొన్నింటిని మా చెల్లాయికి. వేసి చూచినాను అందరూ మెచ్చుకున్నారు దేవిక గారికి నా ధన్యవాదాలు 2—5—7 ఆకారములు ఎలా వేయాలో ప్రయోగంవ్రాస్తే సంతోషిస్తాను

ఎం సుధ (మహబూబ్‌నగర్)

* * *

"తెలియనివి కావు"

వనితావాణికి వారం వారం పంపే వంటకాలు వినుగు పుట్టిస్తున్నాయి పాకశాల శీర్షికపై రోజూ ప్రతివారూ వారి వారి గృహములలో చేసుకొనే వంటకాలే రాస్తున్నారు ఇంకా కొన్ని రోజులుపోతే అన్నం ఎలా వండాలో కూడా మన వనితలు రాస్తారేమో. కనుక ఇకనుండైనా క్రొత్త వంటకాలు తెలిస్తే వ్రాయుమని వనితలకు ఒక చిన్న విజ్ఞప్తి

ర్యాలి వరాలమ్మ (పోతవరం) ★

'చిదంబర రహస్యం

వందసంవత్సరాలు నిండిన వృద్ధుని దగ్గరకు వెళ్లిన ఒక యువకుడు. మీ రిన్ని సంవత్సరాలు ఏవిధమైన అస్వస్థత లేకుండా ఉండడంలోనిరహస్యమేమిటి?" అని అడిగాడు. ఆయన అటూ ఇటూ చూసి అతని చెవిలో ఉదాడు. "ప్రతి రోజూ ఒక వెల్లుల్లిపాయ తింటాను!"

"కాని ర హ స్యన మంటా రేమిటి?" అని మళ్లీ అడిగాడా యువకుడు అవతలగా జరుగుతూ.

ప్రాచీన ఆంధ్ర వాస్తు విశేషం

(గతసంచిక తరువాయి)

ఇంతేగాక, నేడు లోకమంతటిని సమ్మోహింప జేయుచున్న అద్భుత ద్రావిడ దేవాలయ వాస్తు రూపమునకు మూలమయిన వాస్తురూపమును, ప్రాచీన ఆంధ్రశిల్పులు ఉండవల్లి గుహలందు మలిచి నిర్వచించిరి అయిదంతస్తులుగా నిర్మిత మయిన ఈ మహా వాస్తురూపము ఈనాడు అనంత శయనునికి అంకితమయి, పురాణ వైష్ణవాలయ ముగ కన్పడుచున్నది ఇందున్న శిల్పములన్ని క్రీస్తుకు తరువాత ఏడు, ఎనిమిది శతాబ్దములందు వైష్ణవ రూపములనందుకొన్నవని పండితాభిప్రాయ ము కాని అంతకుపూర్వము ఈ ఉండవల్లి గుహలు, బౌద్ధ ప్రాసాదములేనని, అంతకు దాదాపు రెండు మూడు శతాబ్దములకు పూర్వము ఆంధ్ర బౌద్ధ శిల్పులు ఈ గుహలను మలిచిరని కూడ పండితాభిప్రాయమే

దాదాపు ఆరవ శతాబ్దమందు, ఉండవల్లి గుహ లందు పరిపూర్ణమయిన అయిదంతస్తుల బౌద్ధ విహార రూపమును, ప్రాచీన ఆంధ్ర శిల్పులు నిర్వ చించిరి మనదేశమంచు అంతకుముందు బౌద్ధ శిల్పులు పూర్ణ విహారరూపమును కొండలందు మలచి ప్రదర్శించుటకు అనేకచోట్ల ప్రయత్నించి కృషి సల్పిరి ఒరిస్సాలో ఉదయగిరి ప్రాంతములో బౌద్ధ శిల్పులు కొండయందు మలిచిన రాణి కుమా రు గుహా చైత్యము రెండంతస్తుల విహారమే అయి దంతస్తుల పరిపూర్ణ విహారరూపమును శిలా గర్భమున ప్రథమమున ప్రదర్శింపగలిగి, ఉత్తీర్ణులయిన శిల్పులు ప్రాచీన ఆంధ్రులే ఇందేర్పడిన వాస్తు రూపము మొట్టమొదట, తర్వాత మహాబలిపురము వద్ద రథములను నిర్మించిన పల్లవులకు ఆధార రూపమయినది ప్రతి అంతస్తు, క్రిందివాని కన్న ఒకింత చిన్నదయి, ఒకింత వెనుకగా నేర్పడి చివర అంతస్థు శిరోభాగము గోళాకారమున ఏర్పడి ఉండవల్లి గుహాల వాస్తుక్రమము, పూర్తిగా పల్లవ విమాన నిర్మాణక్రమమును ప్రస్ఫుటించుచుం డును. నిజముగా ఉండవల్లి గుహలందు ప్రప్రథ మమున ప్రాచీన ఆంధ్రులు, పల్లవ దేవాలయ వాస్తుక్రమమును, రూపమును సంపూర్ణముగా నిర్వచించిరనుట కూడ పండిత వాక్యమే

ఈ దివ్య వాస్తురూపము, పల్లవులచే మహా బలిపుర రథములందు ప్రస్ఫుటితమైన తర్వాత, శతాబ్దముల పర్యంతము వికాసమునందికొని, క్రమ ముగా తొలి చాళుక్య, ఉత్తర చాళుక్య విజయ నగర వాస్తువులుగామారి, అనేక అత్యద్భుత ద్రావిడ దేవాలయముల సమూహామునకు మూలమయి

ఆమంచర్ల గోపాలరావు

నది ఇట్టి మహా వాస్తురూపమును ప్రథమ మున సృష్టించిన ప్రాచీనాంధ్ర స్థపతిని బ్రహ్మ సమానుడన్న అతిశయోక్తి అయిఉండదని నా అభి ప్రాయము

అనేక ఇతర దేశ శిల్పులకు ఆదర్శ రూపమయి, అనేక అత్యద్భుత వాస్తునిర్మాణములను ప్రేరే పించిన మరియొక దివ్య మూల వాస్తు రూప మును, ప్రాచీన ఆంధ్ర శిల్పులు ఘంటసాల స్థూపమునందు సృష్టించిరి ఈ దివ్య స్థూపము నకు చెందిన అపార శిల్పసంపద అంత నశించి పోయినప్పటికినీ, పురాతత్వశాఖవారి ప్రబల కృషి వలన, ఆస్థూపపు శిలాఖండములు కొన్ని నేడు మనకు లభ్యమయి ఉన్నవి క్రీస్తుకు తర్వాత రెండు మూడు శతాబ్దములకు నిర్మితమయిన ఈ ఆంధ్ర స్థూపపు పునాదులు సైతము, చిత్రపద్మ రూపము నందుకొన్న చక్రమే కాని భూమిపైన నిర్మితమయిన స్థూప భాగము, ఇతర సర్వ ఆంధ్ర స్థూపములను మించి, ఒక దివ్య వాస్తురూప మును నిర్వచించినది. మిగిలిన ఆ శిల్ప ఖండము లతో దీనిని అమూలాగ్రముగ పరిశీలించిన పండిత రేగారు, ఈ స్థూప వాస్తుక్రమమును పూర్తిగా వర్ణించిరి ఈ స్థూపమును చుట్టుకొని ఉన్న ప్రదక్షిణ పథము, నాలుగు వరుసలుగా ఒక దానిపై నింకొకటి ఏర్పడి, శిఖరము వరకూ దారి చేయుచూ, పిట్ట గోడలతో అలంకరించుకొని, ఆదినుంచి అంతము వరకూ చిన్న చిన్న మందిర ములతో విరాజిల్లు చుండెడిదని పండిత రే గారి వాక్యములు బహుశా, ఈ దివ్య ప్రదక్షిణ పథము స్థూపము నిర్మించిన తర్వాత, అయిదారు వందల ఏండ్లకు పూర్తి అయిఉండవచ్చునని, వారే తమ అభిప్రాయమును సూచించిరి


ఈ దివ్య వాస్తురూపము, క్రమము తర్వాత, జావా యందలి చొరచొదూరు స్థూప మందును, సింహళమందు పోలనూరు స్థూపమందును, కొన్ని యితర స్థూపములందును, బర్మాయందు మింగు స్థూప మందును వికసించి, ప్రస్ఫుటిత మయిన దని కూడ పండితాభిప్రాయమే కాని జావా యందలి చోరచొదూరు స్థూప వాస్తువు, కొంత వరకు, మహాబలిపుర పల్లవ వాస్తువును కూడ ఆధారముగ చేసుకొన్న కారణమున చతురస్రమయి పరిపూర్ణముగా వర్తులాకారమున నిర్మితమయిన ఘంటసాల స్థూపమును పోలలేదు అయినప్పటి కినీ, పశ్చిమమున ప్రాచీనాంధ్రులు తొలిన కన్హారీ గుహలను మలిచి పాశ్చాత్యదేశ శిల్పులకు ఒక ఆదర్శ వాస్తురూపమును ప్రసాదించిన రీతి, తరువాత కొన్ని శతాబ్దములకు తూర్పున, ఆంధ్ర గర్భమున ఘంటసాల స్థూపమును నిర్మించి ప్రాగ్దేశములు కూడ ఒక దివ్య ఆదర్శ వాస్తు రూపమును ప్రసాదించినవి

పండిత మెకన్జీగారు అమరావతీ శిధిలములను పరిశీలించుచూ, చిత్రస్తంభ రూపము నొకదానిని గమనించిరి ఆ శిధిలములందు వార్య

ఇట్టి స్తంభ రూపములను అరికట్టి శిల్ప సౌష్ఠవ శీర్ష భాగమున ఒక సింహాసనమును మలచి, దానిపై నొక పేటికను నిర్మించి, స్తంభ శిరోభాగమున ఒక ధర్మచక్రమును శిల్పులు నిలిపిరి ఈ స్తంభ అగ్రము గుండ్రనయి, అనేక కూష్మాండ రూపములను ఒకదానిపై నొకటిగా పేర్చుకొని, నాట్యమాడు కుబ్జులతో, ఇతర జీవులతో అలంకారమయమై ఉన్నది దీని ననుసరించి శిల్పులు మలచిన స్తంభ ఖండములు కూడ ఒకటి రెండు ఆ శిథిలములందు దొరికినవి ఈ కుబ్జులు, ఇతర రూపములు ఈ స్తంభమునందు వాస్తు ప్రకృతభాగములు కాక, విడి శిల్ప రూపములుగా కన్పడును కూష్మాండ రూపములతో అనేక ఖండములయి, అనేక అంతస్థులుగా విర్పడి, ఏకాకృతిని కోల్పోయిన ఈ స్తంభ రూపము ఏకత్వమును సామూహిక తత్వమును, ఏమాత్రము స్పందించనట్టి నాటి సంఘమందు మించి దోషముగా పరిణమించిన వ్యక్తిత్వ భావమును స్పష్టముగా ధ్వనించుచున్నది ఇంతేగాక, ఇందలి వినోద భావము నయితము, వాస్తువు నతిక్రమించి ఒకింత నిరాశ భావమును కూడ వ్యక్తపరచుచున్నది బహుశ ఈ స్తంభ రూపము కల్పన అయిన నాటికి ఆంధ్ర సామ్రాజ్యమంతరించి ఉండవచ్చును

అయినను ఇందు ప్రకటితమయిన వాస్తు విశేషములు వ్యర్థముగా పోలేదు. తర్వాత అనేక శతాబ్దములకు ఉత్తరమున రూపొందిన ప్రబలమైన వాస్తు రూపములందు కొన్నింటికి భావ నాంకురములు, ఇందు కొంతవరకు సూచింపబడు చున్నవి బహుశ పురాతత్వ శాఖ వారి కృషివలన నేటి వరకు భూగర్భమున మరుగుపడిఉన్న ప్రాచీన ఆంధ్రశిల్ప శిలాఖండములు, ఇంకను మరికొన్ని దొరికిన తర్వాత, జైన వాస్తు రూపములకు, మూలరూప మనదగు అనేక వాస్తు విశేషములు మనకు లభ్యము కాగలవను అనను ఈ చిత్ర స్తంభము కలుగజేయుచున్నమాట వాస్తవము

ప్రాచీన ఆంధ్ర శిల్పులు, ప్రతిభచే మించి ప్రబలముగా కృషిచేసి, భారతదేశమందు ఇతర ప్రాంత శిల్పులకే గాక, ప్రాక్పశ్చిమ దేశ శిల్పులకు కూడ అనేక నవ్య వాస్తు రూపములను ప్రసాదించిన మాట నిజము అయినను వీరు ఇతర వాస్తు రూపములను గాని గ్రహింపలేదని చెప్పుట పొరబాటు ఏలనన ఆంధ్రశిల్ప చరిత్ర యందు కూడ ప్రాచీన ఆంధ్ర శిల్పులు ఇతర శిల్పరూపములను గ్రహించి, తమ వాస్తుకళను శిల్పమును పెంపొందించుకున్న మాట కూడ స్పష్టముగనే కన్పించుచున్నది ఏ జాతి యయినను ముందడుగు వేయదలచిన, నాటి వరకు లోకమున వర్ధిల్లుచున్న జ్ఞాన విజ్ఞానములను సర్వింటిని పరిగ్రహించి కృషిచేయవలసియే ఉన్నది. అట్లు చేసిననే గాని లోకమునకు నూత్న పథముల చూపగలుగు భాగ్యము, ఆ జాతికి కలుగుట దుర్లభము చరిత్రయందు ఆంధ్రులు ప్రజ్వరిల్లి, లోకమునకు దీప మయిననాడు ఆంధ్రజాతి చరిత్ర కూడ ఆ రీతిగనే నడచినది. ఈనాడు సంయుక్తమ్ము ఆంధ్రులు లోకదర్శకులు కాగలరు కాని అంతకు ముందు లోకమందలి నేటి విజ్ఞాన మంతటిని ఆంధ్రులు పరిపూర్ణముగ గ్రహింపవలసిన విధి కూడ వారిమీదనే ఉన్నది. ★




అమరావతి శిథిలములం దొరకిన స్తంభరూపము

లక్ష్మీప్రసన్నం

వి. వరలక్ష్మి

ఆరోజు రాత్రి మా నాయనమ్మ మమ్మల్ని పడుకోబెడుతూ "త్వరగా నిద్రపోండి కథలంటూ వేధించక. రేపు శుక్రవారం తెలుసా? పెందరాళే లేవాలి" అన్నది. శుక్రవారం పెందరాళే లేచి పనులన్నీ చేసుకోవాలంటూ రెందుకు నాయనమ్మా అని మా అక్కయ్య లేచి కూచుంది. "అదో పెద్దకథలే, చెబితే చాలా సేపవుతుంది. మరోనాడు చెబుతానులే. పడుకోండి" అన్నది మా నాయనమ్మ. "అదెందుకో తెలియకుండా పెందరాళే లేవాలంటే ఎట్లా లేస్తాం" అని చిన్నతమ్ముడు కొంటె ప్రశ్న వేశాడు. ఈ ఒక్క కథా చెప్పమని మేమంతా పట్టుబట్టటంతో గత్యంతరం లేక నాయనమ్మ ఇట్లా చెప్పింది.

"కొన్ని సంవత్సరాల క్రితం ఒక పల్లెటూరులో మంచివాడు, వేద పండితుడు, కుటుంబీకుడు అయిన ఒక బ్రాహ్మణుడుండేవాడు. ఆయన పేరు వెంకటరమణయ్య. ఆయన భార్య పార్వతమ్మ వాళ్లకు అయిదుగురు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు వున్నారు. ఆయన ఆ వూళ్లో ఉపాదానం చేస్తూ, తీరిక సమయములో పురాణ కాలక్షేపము చేస్తూ, ఆ వచ్చే ధనముతో సంసార యాత్ర సాగించేవాడు. అల్పసంతోషి, సాత్వికుడు, జ్ఞాని అయిన ఆ విప్రునికి పార్వతమ్మ అన్ని విధాలా తగిన ఇల్లాలని పించుకున్నది. ఉదారస్వభావము కలదై, ఇరుగు పొరుగులతో కలసిమెలసి వుండేది. కొడుకులందరికీ వేదాధ్యయనము, సంస్కృతభాష నేర్పాడు. కొద్దికాలములో కూతుళ్లకు పెళ్లిళ్లు చేసి అత్తవారిండ్లకు పంపాడు. అందరు కుమారులకు భార్యలు కాపురాలకు వచ్చారు. ఆ తర్వాత



కొద్దిరోజుల్లోనే రమణయ్య, పార్వతమ్మ లిద్దరూ పరమపదించారు.

వెంకటరమణయ్య కొడుకులలో నలుగురికి సంతానము కల్గినది. అయిదవ కుమారునికి ఇంకా వంశోద్ధారకుడు కలుగలేదు. కాని అప్పటికే ఇంట్లో పెద్దదిక్కంటూ లేకపోవడమువలన అసూయలు, కలహాలు బయలుదేరినవి. ముఖ్యంగా తోడికోడళ్లలో ఒకరిపొడ ఒకళ్లకు గిట్టక తొందరలోనే తమ భర్తలచేత విడివిడి కాపురాలు పెట్టించారు. పంచుకోడానికి ఆస్తిపాస్తులయితే లేవుగాని అసూయలు, అంతఃకలహాలు మిగిలాయి."

ఇప్పటికే మాలో కొందరము ఊఁ కొట్టడం మానివేశామని గ్రహించిందేమో మా నాయనమ్మ "అదేమిట్రా! అసలు కథ ముందుంటే అప్పుడే ఏరుదాటుతున్నారే! మీకు నిద్రవస్తున్నట్లయితే నేనూ పడుకుంటా" అన్నది. వెంటనే మేమంతా ఒక్కపెట్టున లేచి కూర్చుని తర్వాత ఏమయిందో చెప్పమని వేడుకున్నాం. నాయనమ్మ మళ్లీ ప్రారంభించింది.



లక్ష్మీప్రసన్నం

"ఆ బ్రాహ్మణుడి పెద్దకోడలుంది చూశారూ, సుబ్బమ్మ, అది చాలా సోమరి. రోజంతటికీ ఒకేసారి వండేస్తుంది. అదే అందరూ కావలసినప్పుడల్లా పెట్టుకు తింటూవుంటారు. ఇక రెండోకోడలు పుల్లమ్మకు ఎంత సేపటికీ తల దువ్వుకోడం పేలు తీసి చంపడంతోనే సరిపోతుంది. సమయా సమయాలంటూ లేవు. మూడవ కోడలి పేరు ఎల్లమ్మ. ఆమెకు ఎప్పుడూ తినటానికి చాలదు. బట్టలు సరిగా వుండవు అందుకని ఎప్పుడు చూసినా చింపుల బట్టలు ముందు వేసుకుని కుట్టుకుంటూ వుంటుంది. ఇకపోతే నాలుగవ కోడలు వెంకమ్మ భర్త చుట్టుపక్కల పల్లెటూళ్లకు వెళ్లి పంటల సమయములో ఆసాములను అడిగి ధాన్యం తెచ్చేవాడు. ఆ తెచ్చిన ధాన్యం దంచుతూ వుండటమే వెంకమ్మపని. అయిదవకోడలైన మహాలక్ష్మి పేరుకు తగిన ఇల్లాలు. ఎప్పుడూ నవ్వుతో లక్ష్మీదేవివలె కళకళలాడుతూ పెనిమిటికి ఉపచారాలు చేస్తూ పతియే దైవముగా చూచుకుంటూ అత్తగారి పేరు నిలబెట్టింది. ఆమెభర్త కూడ తనతండ్రివలె సదాచారము గలవాడు. చీకటితోనే నిద్రలేచి కాలకృత్యాలు, అనుష్ఠానాలు ముగించుకుని ఊళ్ళోకి వెళ్ళి ఉపాదానం తెచ్చి రోజుగడిపేవాడు. వారికి పిల్లలు లేరు. ఆమె ఎప్పుడూ యిల్లు శుభ్రముగా వుంచి తనుగూడ శుచిగా వుండేది.

"ఇంతలో ఒక శుక్రవారం వేకువజామున వైకుంఠవాసియైన లక్ష్మీదేవి భకులను ఆదరించే ఉద్దేశ్యంతో ఆగ్రామానికి బయలుదేరింది. దారిలో పెద్దకోడలు సుబ్బమ్మయిల్లు కనబడితే తొంగిచూసింది. ఆయింటి ముందుముగ్గు లేదు సరికదా సుబ్బమ్మ పాచి పక్కలైనా ఎత్తకుండా ఇల్లు శుభ్రము చేయకుండానే కంచములో అన్నం పెట్టుకుని పిల్లలకు పెడుతూ తాను తింటూ వున్నది. అదిచూసిన లక్ష్మీదేవి ఇక అక్కడ నిలువక కొద్ది దూరంలో వున్న రెండో కోడలింటికి వెళ్ళింది. అక్కడ పుల్లమ్మ ఇల్లూ వాకిలీ బాగు చేయకుండా పని అంతా అట్లాగేవుంచి ముందు పిల్లలకు తల దువ్వుతూ పేలు తీస్తున్నది. లక్ష్మీదేవి చిరాకుతో అక్కడినుంచి వెళ్లి మూడో కోడలు గుమ్మంలో కాలు పెట్టింది. ఎల్లమ్మ ముఖమయినా కడగకుండా ప్రొద్దున్నే ఇన్ని చిరిగిన బట్టలు ముందువేసుకుని కుట్టుతూ కూర్చుంది. లక్ష్మీదేవి వెనక్కు తిరిగి విచారముగా వెళ్ళిపోతూ నాలుగో కోడలింటికి వెళ్ళింది. వెంకమ్మగూడ ఇతర కోడళ్లకువలెనే అశుభ్రముగావుండి నట్టింట వడ్లుపోసి దంచుతున్నది. లక్ష్మీదేవికి ఆ యింటి కోడళ్ళమీద చాలా అసహ్యం కలిగింది. అయితే అయిదోకోడలిని చూడలేదు కదా అని మహాలక్ష్మి యింటికి వెళ్ళింది. అప్పటికే మహాలక్ష్మి వాకిటిముందు పెద్ద ముగ్గులు పెట్టి ఇంటి పనులన్నీ పూర్తి జేసుకున్నది. తాను తలంటిపోసుకుని తలదువ్వుకుని బొట్టుపెట్టుకుని భర్త ఉపాదానంచేసి వస్తున్నాడేమో చూద్దామని వాకిట్లోకి వచ్చింది. గుమ్మంలో నుంచుని ఈ ఉత్తమ ఇల్లాలిని చూసి ఆనందిస్తున్న లక్ష్మీదేవిని మహాలక్ష్మి లోపలికి పిలుచుకువెళ్లి పీటవేసి కూర్చోబెట్టింది. లక్ష్మీదేవి ఇల్లంతా ఒక్కసారి కలయజూసింది. ఎక్కడ చూసినా అలికి ముగ్గులుపెట్టి వున్నది. గడపలకు పసుపుకుంకుమలతో చూడముచ్చటగా వున్నది. అంతా చూసినతర్వాత లక్ష్మీదేవి వెళ్లివస్తానని లేచింది. మహాలక్ష్మి ఆమెను వెళ్లనిస్తేనా? ఆమెకు ముత్తయిదువలంటే చాలా గౌరవం. అందులోనూ శుక్రవారం ఉదయం వచ్చిన ముత్తయిదువ సాక్షాత్తు శ్రీ మహాలక్ష్మి అని ఆమెభావన. అందువల్ల మహాలక్ష్మి ఆమెను భోజనముచేసి వెళ్ళమన్నది. మహాలక్ష్మిమాటను తీసివేయటం ఇష్టములేక లక్ష్మీదేవి అందుకు అంగీకరించినది. అయితే ఆకలికి చాల ప్రొద్దుపోయేదాకా ఆగలేనని చెప్పింది.

త్వరగా వంట చేద్దామంటే ఇంట్లో బియ్యం వగైరా లేవయ్యె. నిత్యం భర్త ఉపాదానం తేవాలి, పొయ్యిలో పిల్లి లేవాలి. కాని శ్రీ మహాలక్ష్మి అడుగు పెట్టిన ఇంట్లో లోటు ఎక్కడ వుంటుంది? ఆనాడు మహాలక్ష్మి భర్తకు రెండు మూడిండ్లలోనే పూర్తి ఉపాదానం లభించింది. వెంటనే ఆయన ఇంటికివచ్చి తెచ్చిన వస్తువులు భార్య కందించాడు. తమయింటికి

ఒకడు తన కుమారుని బడిలో చేర్పించి పంతులు గారితో ఇలా అన్నాడు:

"పంతులుగారు! మా అబ్బాయిని ఒక కంటితో చూడండి."

పంతులు: నాకు వున్నది ఒక కన్నేనండి.

షేక్ మాలాసాహెబ్ (గిద్దలూరు)

వచ్చిన శుక్రవారం ముత్తైదువ సంగతి తెలుసుకుని చాలా ఆనందించాడు. మహాలక్ష్మి వంటచేసే లోగా ఆయన అనుష్ఠానాలు పూర్తి జేసుకున్నాడు. దంపతులిద్దరు శ్రద్ధతో లక్ష్మిదేవికి ఆతిధ్యం ఇచ్చారు. భోజనం చేసిన తర్వాత కొంతసేపు విశ్రాంతి తీసుకున్నది. ఇంతలో మహాలక్ష్మి యింటిపనులు ముగించుకుని వచ్చింది. కొంతసేపు అవి ఇవీ ముచ్చటించుకున్న మీదట యిక వెళ్ళివస్తానని లక్ష్మిదేవి లేచింది. అయితే దంపతులిద్దరూ గూడ ఆమెను వెళ్ళనియ్యక రాత్రి కూడ భోజనం చేయడానికి వుండమని బ్రతిమాలారు.

రాత్రి భోజనాలయ్యాక లక్ష్మిదేవి మహాలక్ష్మి ఒకేచోట పడుకున్నారు. అయితే కొంతనిద్రపోయి లేచి చూసేసరికి లక్ష్మిదేవి ఆగదికి మరోమూలగా పడుకుని ఉన్నది. ఇంకా కొంతరాత్రికి మరొక మూలగా కనుపించింది. ఈ విధంగా నాలుగు మూలలు ముగించిన తర్వాత నట్టింట్లో పడుకుని తెల్లవారకపూర్వమే లేచి మహాలక్ష్మిని లేపి 'ఇక నేను వెళ్లివస్తా'నన్నది. పూర్తిగా తెల్లవారిన తర్వాత పొమ్మంటున్నా వినక త్వరత్వరగా వెళ్లి పోయింది. ఆ దంపతులామెను ఊరి అవతలదాకా సాగనంపారు. అక్కడ తంగేడుచెట్ల చాటుకువెళ్లి లక్ష్మిదేవి అంతర్ధానమైంది.

ఇంటికి తిరిగివచ్చి మహాలక్ష్మి యింటిపనులు ప్రారంభించబోయేసరికి ఆమెకు లక్ష్మి వరప్రసాదం లభించింది. లక్ష్మిదేవి పడుకున్న ప్రతిచోటా బంగారం కణికలు పడి వున్నాయి.

ఇరుగు పొరుగువారందరికీ ఈ వింత తెలిసింది. మహాలక్ష్మి తోడికోడళ్లుగూడా వచ్చి ఇదెట్లా జరిగిందని అడిగారు. మహాలక్ష్మి వున్నదున్నట్లుగా చెప్పింది. 'అరే! నిన్న మాయింట్లోకి గూడా తొంగి చూసి పోయింది. కాని ఎవరో అనుకున్నాము. మహాలక్ష్మి అదృష్టవంతురాలు అన్నా'రందరూ. వారిలో పండు ముత్తయిదువ ఒకావిడ "మనముగూడా మహాలక్ష్మివలె యిల్లు, వాకిలి శుభ్రంగా వుంచుకొని, మంచిగుణాలు అలవాటు చేసుకుంటే మనయిండ్లకూ వస్తుంది శ్రీమహాలక్ష్మి" అన్నది. ఆనాటినుంచి అందరూ మహాలక్ష్మి అడుగుజాడలలో నడుచుకోవడం ప్రారంభించారు.

నాయనమ్మ కథ ముగించేలోపల చిన్నతమ్ముడు నిద్రపోయినాడు. మేముమట్టుకు వారానికి ఒక్కసారి, కనీసం శుక్రవారంరోజునైనా, పెందరాళే నిద్రలేస్తామని శపథం చేసి ఆరాత్రి పవళించాము. ★

రోగి - డాక్టరుగారూ, నా ఆపరేషన్ ఖర్చులో ఈ ఆఖరి అంశం ఏమిటో బోధపడడం లేదండి.

డాక్టర్ - అదా? కళ్ళజోడు ఖరీదు. మీకు ఆపరేషన్ చేస్తూ ఉండగా నా కళ్ళజోడు కనుపించకుండా పోయింది!

—దేవులపల్లి రామనరసింగరావు
(చక్రధర పూర్)

బొమ్మల కొలువు

గంధం పరిమళ

అమ్మా! చూడవే
అందాల బొమ్మలు
ముద్దు లొలికే రంగు
మురిపాల బొమ్మలు
పొరిగింటి కంటెను
మెరుగైన బొమ్మలు
నిరుటికంటే మేలు
తరహాల బొమ్మలు
చిలిపికృష్ణుని బొమ్మ
చూడవే బాగుంది!
నాన్నగారే మొన్న
వచ్చి, మరి తెచ్చిందిll
వేణువును తనచేత
వేడుకకు బట్టితా
వేధించె గోపికల
వీణానాదముతోడ
పోరు బందరు 'తాత'
బొమ్మలోనే శాంతి
ఉట్టిపడుతూ వుంది
ఎట్టులో గనవమ్మ
బోసుబాబు నెటుల
చేసినాడోయమ్మ!
చేతిలో ఖడ్గమ్ము
ఛాతిలో ధైర్యమ్ము
జట్టిగా పోరినా
పొట్టి శ్రీరాములూ
బొమ్మ గాంచగ దేశ
భక్తి దెలియును కాదె?
కనిపెట్టి యుండవే
కదలిపోవునో యేమొ
పేరంట - మందరిని
పిలుచుకొని వస్తాను

హరి వంశము

సాందీపని పర్వం - 9

పదునారు రోజుల పండుగ యగువరకు వసుదేవుడు బంధువులను ఎవ్వరిని కదలనీయలేదు. కారూషుడైన వృద్ధశర్మయు, కేకయుడైన ధృష్టకేతుడును, రాజాధిదేవిని పెండ్లియాడిన జయత్సేనుడును, చైద్యుడైన దమఘోషుడును 'తమకు పనులున్నవి' పోయెదము. అనిరి గాని, వారు గూడ వసుదేవుని మాటను తీసివేయలేక పోయిరి. 'మీరు నా చెల్లెండ్రకు భర్తలు. నా ఇంటిలో నింత కార్యము ఇన్నినాళ్లకు జరుగగా, పదునారు రోజుల పండుగకు ముందే పోవుట తగునా! నా యింటి ఆడుబిడ్డలు లేక నేను కులదేవతాదిపూజనములను సాగించుటెట్లు' అని వసుదేవుడు వారిని ఆపినాడు. సామంతుల విషయము మరి అట్లుల కాదు వారిని ఉగ్రసేనుడు ఉచిత విధమున సన్మానించి ఆమంత్రణ మర్యాదలు నెరపినాడు. శ్రుతదేవయు, శ్రుతశ్రవయు అన్నగారి మాట తీసివేయలేక పోయిరి. కాని వారికి అంతయు ముండ్లమీద నున్నట్లు ఉన్నది. వసుదేవుని యింట ఉండరాదని వారిభావము కాదు. మరి తమ బిడ్డలు సరియైనవారు కాదు. దంతవక్త్రుని శ్రుతదేవయు, శిశుపాలుని శ్రుతశ్రవయు అవుట యెట్లు? వారు తల్లులయందు చేసెడి భక్తి విచిత్రమైనది తల్లులమాట వారు వినరని లేదు. విందురనియు లేదు. ముఖ్యముగా శ్రీకృష్ణ బలరాముల యెడల వారి మాత్సర్యమును, ఆ తల్లులుగాని, ఆ తండ్రులు గాని పట్టలేక పోవుచుండిరి. బాలురమధ్య ఈ వైరము ఏమగునో యని వారికి భయమైనది. వారి భయమును చూడగా భగవంతునకు నవ్వైనది. ఒక్కరోజున భగవంతుడు, తన మేనయత్తలు, శ్రుతదేవ, శ్రుతశ్రవలను చూచి యిటుల అనినాడు. 'అత్త! శ్రుతదేవ! అత్త! శ్రుతశ్రవ! మీకు ఈ భయము దేనికి! నేను ఎవ్వడిని మ్రింగెడివాడను కాదే. శిశుపాల దంతవక్త్రులతో నాకు వైరము అని మీ భావము. అదికాదు నాకు వారన్నచో ప్రేమ. మేనయత్త బిడ్డలతో ఎవ్వరు వైరమును చేసెదరు. పెద్ద యత్త కుంతియు, ఆమె బిడ్డలును వచ్చినచో ఎంతయో ముచ్చటగా నుండెడిది. మరి వారు రాలేదు మీరు వచ్చియు పుట్టినింటి సుఖములను పొందలేక పోవుచున్నారు." శ్రుతదేవయు, శ్రుతశ్రవయు ఏమియు అనలేదు. శ్రీకృష్ణదేవునివంక దీనముగా చూచుచు ఊరకే ఉండిపోయినారు. భగవంతునకు ఏమియు తోచలేదు. ఆయన ఆలోచనలో పడిపోయినాడు. తనకు ఇది ఒక్కటే ఆలోచనయా? యశోద ఇన్నినాళ్లవలె ఉండటములేదు. దేవకీదేవి నగరులకుగాని, రోహిణిదేవి నగరులకు గాని రావడము లేదు. నీల జాడ గూడా తనకు తెలియుటలేదు. అది తన్ను తప్పించుకు తిరుగుచున్నది. ఎప్పుడైనను కన్పించినచో అది ముందు సిగ్గుపడి, తరువాత హ్రీవిచ్యుతిని పొంది "నీవు బ్రహ్మచారివి" అనుచున్నది. "మరి నేను స్వామీ! ఆజన్మము బ్రహ్మచారిణిని" అనుచున్నది.

బంధువులలో అందరికిని నీల యన్న అనురాగ మధికముగా నున్నది. అది భగవంతునికి కన్పించుటలేదు గాని, రోహిణి నగరున, దేవకి నగరున, వసుదేవుని దేవేరుల అందరిని నగరుల, ఉన్నది ఉన్నయట్లు పనులు చేయుచున్నది. అందరికిని అది తలలోని నాలుక దేవకికి అది అన్న మరియు ప్రేమ అయినది. "నీల! నేను తండ్రికి విచిత్రమైన తల్లిని. నీవు విచిత్రమైన భార్యవు" అని దేవకి ఒకరోజున అనగా "తల్లీ! మీరును నేనును ఒక్కటియు ఈ విచిత్రత మనయందు లేదు. స్వామియందు ఉన్నది" అన్నది.

యశోదకు నీల ఇంటిలో లేకపోయిన తోచుటలేదు. మరి ఆ నీల ఎప్పుడు ఇంటిలో ఉండదు. ఉన్నచో రాచనగరులలో నుండును. లేదా కుబ్జ యింటికి పోవును ఒకరోజున యశోద నందునితో అన్నది: స్వామి! తండ్రి మన యింటికి వచ్చుటలేదు. నీలయు ఇంటిలో ఉండుటలేదు. నా జీవితమువలె దాని జీవితమును వట్టిది యగుచున్నది. లేని సంతోషమును తెచ్చుకొని అది తిరుగుచున్నది. నేను తిరుగుటలేదు. నందుడు ఏమియు మాటలాడలేదు. యశోద మరల అన్నది. "స్వామి! మీకు నాకు ఉన్నంత కష్టముగా ఎప్పుడును ఉండదు తండ్రిమీద ప్రాణము లన్నియు పెట్టి ఇంతదనుక బ్రతికి నాను ఇకముందెట్లు బ్రతుకగలను" నందుడుమాట లేదు. మాటాడుట ఏమియు లేదు. ఆమెను తాను ఓదార్చలేడు. ఆమె స్త్రీ కనుక బయట పడుచున్నది. తాను పురుషుడు, లోపల కుమిలిపోవుచున్నాడు. యశోద మరల అన్నది: "స్వామీ! నీల రెండు దినములుగా ఇంటికి వచ్చుటలేదు. ఎచ్చటకు పోయినదో తెలియదు. కుబ్జ, ఒకటి, రెండు సార్లు వచ్చి, 'అక్క మా యింటికి వచ్చిపోయినది' అని చెప్పినది. ఈ కుబ్జతో దీనికి ఈ సహవాస మేమి!" నందుడు అందుకును మాటాడలేదు. యశోద మరల అన్నది: "అవును! అవును! ఆ కుబ్జ మనకన్న నయము. తండ్రి దాని మువ్వంకలను తీరువు చేసిపెట్టినాడు నాకు దు:ఖమును వ్రాసిపెట్టినాడు." నందుడు మాటాడలేదు. యశోదకు ఇది భరించరానిదిగా నున్నది. "స్వామీ! మాటాడరేమి! నేను ఏమి పాపము చేసినానని తండ్రి నాకీ శిక్షను విధించుచున్నాడు. నన్ను గూడ మధురలో నుండమనరాదా? నన్ను ఏల బృందకు పొమ్మనుచున్నాడు? తండ్రిని వదిలి నేను ఎట్లుండగలను. ప్రాణకంటకములయిన లీలలతో అప్పుడు ఏడ్పించినాడు. ఇప్పుడు ఇటుల ఏడ్పించుచున్నాడు. నేను ఏమి చేసుకున్నాను. స్వామి! నేను ఏమి చేసుకున్నాను"

నందుడు ఆగలేక పోయినాడు. అతనికి దు:ఖము పొర్లుకొని వచ్చినది. "అమ్మా! నీకు ఉన్న దుఃఖము నాకును ఉన్నది. నన్ను ఏమి చేయమందువు. తెలిసి నేను, తెలియక నీవు దుఃఖించుచున్నాము. తండ్రి ఎవరని? నారదులవారు నాకు చెప్పినారు. తండ్రి సాక్షాద్విష్ణువు భూభారావతరణార్థం అవతరించినవాడు. ఆయనకు నిన్నును, నన్నును కనిపెట్టుకుని కూరుచున్న సరిపోవునా! ఓసి! యశోద! నీవు పేదగుండియ దానవు. తల్లి నీలను చూడు. దానికి తండ్రి సంగతి తెలియును. తెలిసి ఏమి చేయుచున్నది. దుఃఖమును మ్రింగుచున్నది. పరమశివుడు విషమును మ్రింగినాడట! నా తల్లి నీల అంతకన్న యెక్కుడు విషమును మ్రింగుచున్నది. ఆ దుఃఖమను విషమును అది అమృతముగా మార్చుకొనుచున్నది. దానికి ఆ దు:ఖమే ఆనందమునకు కారణ మగుచున్నది. తండ్రి ముఖమును చూడు. అది ఎప్పుడును నవ్వుచున్నట్లే ఉండును. నీల ముఖమును చూడు. అదియు ఎప్పుడును నవ్వుచున్నట్లే యుండును యశోద! నీకొక రహస్యమును చెప్పుచున్నాను నీలయు, శ్రీకృష్ణుడును ఎవరని? ఆ ఇద్దరు ఒక్కరే. రెండు రూపములు తండ్రి నీయందు కరుణచేసి నీలను నీవద్ద వదులుచున్నాడు."

హారిత శివాశర్మ

మరి ఆ దంపతులు ఈ విషయమును గూర్చి మరల మాటాడుకొన లేదు ఆరోజున నీల ఇంటికి వచ్చినది. యశోదకు సాక్షాత్తుగా దానిని చూసి శ్రీకృష్ణదేవుని చూచినట్లు ఉన్నది "తల్లి! ఎచ్చటనుండి రాక?" అన్నది యశోద నీలకు నవ్వును వచ్చినది దుఃఖమును కల్గినది. "తల్లీ! స్వామిని చూచుకొని వచ్చుచున్నాను" అన్నది నీల. "రేపు పదునారు రోజుల పండుగ. ఎల్లుండి మన ప్రయాణము. నేను మధురలోని స్నేహితుల అందరి ఇళ్లకును పోయి చెప్పివచ్చినాను. అత్త! కుబ్జను చూచినావా! దానికి స్వామి అన్న ఎంత ప్రేమనుకున్నావు? నేను చెప్పుచున్నాను, విను. గోపికల వలలో స్వామి పడలేదు. నేను సరేసరి! వట్టి బైరాగిదానను. మరి కుబ్జ అట్లు కాదు. అది స్వామిని వలలో వేసుకొని తీరును. అది స్వామిని భోగిని తల్లీ! అది స్వామికి భోగిని" నీల ఆ చెప్పుటలో దుఃఖము లేదు మాత్సర్యము లేదు. ఆనందమును లేదు. సత్యమును చెప్పుచున్నది వలె, ఆ మాటలలో ఏమి భావమును లేదు. యశోద దానిని నివ్వెరపడి చూచినది నందుడు తల యెత్తలేదు. మాటాడలేదు. నీల మరల నవ్వినది. మరల ఇటులన్నది. "అత్త! స్వామి మధురకు బయలుదేరిన దినము నీకు గుర్తునందు ఉన్నదా! ఆరోజున గోపిక లందరును దోదూయమానలై, అక్రూరుని రథమును వెంబడించినారు. మరిచిపోయినాను. నేను అక్రూరుని ఇంటికి గూడ వెళ్లి వచ్చినాను. ఆయన నన్ను చూచి స్వామి అని అనుకొనును నేను కనుపించక నవ్వినచో, స్వామి నవ్వినట్లు ఉండునట. మాట్లాడినచో స్వామి మాట్లాడినట్లు ఉండునట. నేను అన్నాను. అక్రూర! అది యెట్లు అని ఆయన అది యేమో నన్నాడు నేను అన్నాను అక్రూర! నేను స్త్రీని స్వామి పురుషుడు. నా కంఠమునకు స్వామి కంఠమునకు పోలిక యేమి అని. అక్రూరుడు అది యేమో నన్నాడు." నీల ఇంకను ఏమియో చెప్పబోవు చున్నది. నందుడు తల యెత్తినాడు. "నీల! ఆయన అక్రూరులు శ్వఫల్కుని పుత్రులు. ఆయనను నిరుపపదముగా మాట్లాడెదవేమి!" అన్నాడు నీల తెల్లబోయినది. "మామ! అక్రూరుడు నన్ను అటులనే అనమనినాడు నేను కాదంటిని. ఆయన నన్ను కాదనెను. స్వామి నన్ను అక్రూరుడనియే అనును నీవును అటులనే అనవలెను—అన్నాడు నన్ను ఏమి చేయమందువు!" అన్నది నీల. నందుడు దానిని నిదానించి చూచినాడు. నీల నవ్వినది. యశోద అన్నది "తల్లి! తరువాత నవ్వెదువు గాని, గోపికలు తండ్రి రథమున వెంబడించినారు. తరువాత నేమైనది?" నీల అన్నది: "ఏమైనది మరిచిపోయి నాను మధ్యను అక్రూరుడు వచ్చినాడు స్వామి రథము పోవుచున్నది. గోపికలు తమ హృదయములను ఆ రథము పోవు మార్గము ఎంత, అంత వట్టును పరచినారు. వారికి భయమైనది. స్వామి మధురకు పోవును. తమ్ము మరచిపోవును. వారు నాతో గోల పెట్టినారు నేను ఏమి చేయుగలమ స్వామి నేను ఆగమనిన ఆగునా! వారు విధిని దూరినారు మదనతాపాయత్త చిత్తలైనారు. గోప వృద్ధులను అందరిని నిందించినారు స్వామిని ఆడి పోసినారు నేను ఏమని వారిని నివారించను వారి హృదయం రాగాయత్తం అయిపోయింది. నాతో ఇట్లా అన్నారు:

"రమ్మని చీరినంతన
పురంబున కేగెడు గాని,
నన్ను నీ కొమ్మలు నమ్మినారు
మరుకోలల కగ్గము చేసిపోవగా
ముమ్మరమైన తాపమున క్రుగ్గుదురో
అన డంబుజాక్షుడు
ఆ యమ్మల గోపవృద్ధులు
ప్రయాణము వల్లనరైరి చెల్లరే!
అక్రూరుండని పేరు పెట్టుకొని
నే డస్మన్మనో వల్లభుం
జక్రిన్, మాకడ బాపి కొంచు
నరుగం చర్చించి యేతెంచినా
డక్రూరుండట, క్రూరు డీతడు
నిజం బక్రూరుడా నేని
నిర్వక్రత్వంబున కృష్ణు బెట్టి
తన క్రోవం బో విచారింపడే.
పుల్ల సరోజలోచనలు
పూర్ణ సుధాంసు ముఖుల్
పురాంగనల్
మెల్లనె యెల్లి పట్టణము మేడలనుండి
సువర్ణ లాజముల్ చల్లగ
వారిజూచి హరి సంగతి సేయ దలంచుగాక
ప్రేపల్లె వసించు ముద్దియలపై బడనేల
తలంచు నక్కటా!"

నీలయు ఇప్పుడు వారి మాటలను పాటలుగా నప్పగించినది. దానికి దుఃఖము కల్గినది. "తల్లీ! నేను నన్ను చూచికొని విచారించుటలేదు. ఆ గోపికలను తలచి, తలచి కుమిలిపోవుచున్నాను. వారు అనిన మాటల అర్థము చెడుటకు వీలులేనిది. ఈ మధుర అంతయు చూచినాను. తల్లి! స్వామిని చూచి మోహమును పొందని వనిత ఎవ్వరొక్కయు నాకు కన్పించ లేదు. ఇంతమందిలో నేను ఒక్కర్తెకను. తల్లి! స్వామి సముద్రుని అంతటి వాడు. నేను ఒక నీటి బిందువను."

ఆ రాత్రి వారు కలిసి ఉండియు ఒంటరులై కాలమును వెళ్లబుచ్చిరి. ఒక్కరికిని నిద్దుర పట్టలేదు. మరునాడు రేపాడి రోహిణియు, దేవకియు, వసుదేవుడును ఒక్క రథముపై వాకిటిలో దిగిరి. వసుదేవుడు వాకిటిలో నుండియే "నందా! నంద! నీవు ఏమైపోయితివి. ఈ పదునేను దినముల నీ అయిపే అందలేదు. చుట్టములతో పడలేక నేను ఇల్లు కదలలేదు. నేడు పదునారు రోజుల పండుగ నిన్నును, యశోదను తీసికొనిపోగా వచ్చినాను." అనినాడు లోపలికి పోగా నీల కనుపించినది. అది వచ్చిన ముగ్గురకును కాళ్లు కడుగుకో నీళ్లు యిచ్చినది. కూర్చుండుటకు పీటలు వేసినది. "రోహిణి తల్లి! మా యింటిలో మహాస్తరణములు ఉండవు. మేము మీకు వలె ఉన్నవారము కాదుకదా! అందువలన పీటలే వేసితిమి" అన్నది. రోహిణికి నవ్వు ఆగలేదు. వసుదేవుడు గల్లున నవ్వినాడు. దేవకి నీలను చేతులలోనికి తీసుకున్నది, రోహిణి అన్నది · "నీల! మాకు ఎందుకే మర్యాదలు. వారుగో మామగారు. వారికి చేయి నీ మర్యాదలన్నియు" నన్నది. దేవకి యశోద ముఖమున బొట్టు పెట్టినది. "యశోద! నీవు తండ్రికి తల్లివి. వాని మాతృభావ మంతయు నీ యంద. నేను వానిని కనుటకు మాత్రము తల్లిని. నీవు వానిని పెంచిన దానివి. పెద్దవానిని చేసిన దానివి. నీవు నేడు మా యిండ్లకు రావలెను. నిన్ను తీసుకొనిపోగా వచ్చితిమి" అన్నది. యశోద మాట్లాడలేదు నందుడు తొందర చేసినాడు యశోద బయలుదేరినది. వచ్చిన రథముపై రోహిణియు, దేవకియు, యశోదయు, నీలయు బయలు దేరిరి. వసుదేవుడు నందునితో మాటాడు నెపమున మిగిలిపోయెను రథము వేగముగా, వసుదేవుని మందిరములకు పోవుచుండగా నీల అన్నది. "సారథి! రథమును కుబ్జ యింటిమీదుగా తోలుకొని పో! సారథి ఆశ్చర్యదృక్కుల దేవకీదేవి దిక్కు చూచినాడు. రోహిణి దిక్కు చూచినాడు. రోహిణి అన్నది: "సారథి! నీల చెప్పిన మాట విన్పించినదా?" రథము కుబ్జ యింటి వైపునకు మళ్లింపబడినది. వాకిటిలో రథము ఆగగా కుబ్జకు ఆశ్చర్యమైనది. తన యింటికి రాధారూఢులై వచ్చెడివా రెవ్వరు? భగవంతుడు రాలేదుగద! కుబ్జ వాకిటిలోనికి వచ్చినది నీల అన్నది. 'కుబ్జ! రా! రథము ఎక్కు. నేడు పదునారు రోజుల పండుగ స్వామిని అలంకరింప వలయును'. కుబ్జ ఇంటిలోనికి పోయి కలపములతో, పూవులతో వచ్చినది. తలుపులు బంధించి, రథము దగ్గరకు వచ్చినది. దానికి సిగ్గయినది. బెరుకు కల్గినది "అక్క! నేను ఎవ్వరి దానను! రథమును ఎక్కవచ్చునా! నేను నడిచి వచ్చెదను" అన్నది. రోహిణి అన్నది "ఓసి! కుబ్జ! రథము ఎక్కు" అది ఆజ్ఞ. కుబ్జ రథము నెక్కినది

ఆరోజున కుబ్జయు, నీలయు శ్రీకృష్ణదేవునకు తలయంటి పోసిరి. పన్నీటిజలముతో జలక మాడించిరి. నీల అన్నది · "కుబ్జ! స్వామి మరల నాకు ఎప్పుడు కనపడునో. నీవు ఆయనను కనిపెట్టి ఉండవలయును సుమా!". శ్రీకృష్ణ దేవుడు గల్లున నవ్వినాడు. "నీల! కుబ్జ నన్ను ఏల కనిపెట్టుకుని ఉండవలయును?" నీల శ్రీకృష్ణదేవుని వంక చూచినది. ఆ చూపులలో ఏమి ఉన్నదో భగవంతునకే తెలియును. నీలకు తెలియును. నీల అన్నది. "స్వామీ! తాము భుజంగులు" కుబ్జకు గూడ ఆ మాట వినగా నవ్వు వచ్చినది. "అక్క! స్వామి భుజంగ భుజంగుడు కదా!"

హరి వంశము

అన్నది. లోపలనుండి రోహిణి కేకవేసినది : ఏమే ! పిల్లలు ! కుర్రవానిని ఏమో ఆరడిపెట్టుచున్నట్లున్నారు. త్వరగా తెమలెదరా, లేదా ! కుల దేవత పూజకు వేళ యగుచున్నది. స్వామిని జలకమాడించుట అప్పటికిగాని పూర్తికాలేదు. ఆ తరువాత కుబ్జ స్వామిని అలంకరించినది. నీల చెప్పుట, ఆమె అలంకరించుట. అంతలో తక్కిన వటువులు గూడా అలంకృతులై వచ్చిరి. అందరిని పీటలమీద కూర్చుండబెట్టి మంగళారతులు పాడిరి. పెద్ద ముత్తయిదువులు వటువులను దీవించిరి. వసుదేవుడు తిరిగి బిడ్డలచేత అగ్ని కర్మ చేయించెను. వడుగునాడు నవధాన్యములతో నింపిన పాలికలు అంకురములై, మోచేతి ఎత్తు మొక్కలుగా తలలెత్తినవి. రోహిణియు, దేవకియు, ఇతర వటువుల తల్లులును కూరుచుండి, యదువులకులదేవతకు, కౌశికికి పూజలు చేసిరి. యశోదయు అప్పుడు అచ్చటనే యుండెను. దేవకి అన్నది : "యశోద ! నీవు మా కులదేవతకును తల్లివి. తల్లి కౌశికి నీ కడుపున గదా పుట్టినది. ఆమెయే మా వంశమును ఉద్ధరించినది."

పూజలు, భోజనములు అయిన తరువాత నందుడు తాను పోయివచ్చెద నన్నాడు. యశోదను బయలుదేర దీసినాడు. నీలయు వారితో బయలుదేరినది. "రేపు పోవుదువు గాని" అన్నాడు వసుదేవుడు. రోహిణియు, దేవకియు గూడ వారిని బలవంతపెట్టిరి. వారు వినలేదు. వసుదేవుడు వారికి అప్పుడు బట్టలు పెట్టెను. రథముపై తీసుకొనిపోయి వారి యింటివద్ద దిగబెట్టి వచ్చెను. "స్వామి ! వసుదేవ ! రేపు మేము బృందకు పోయెదము." అని నందుడు అనగా, వసుదేవుడు ఏమియు మాటలాడలేక పోయెను. అప్పుడు ఆయన మనస్సులో ఏమి ఆడినదో నందునకు తెలియును. నందుని మనస్సు ఎట్టులున్నదియు వసుదేవునకు తెలియును.

మరునాడు తెల్లవారకముందే రోహిణియు, దేవకియు, వసుదేవుని ఇతర భార్యలును నందుని ఇంటికి వచ్చినారు. అక్రూరుడు గూడ వచ్చినాడు. కుబ్జ వచ్చినది. బలరామకృష్ణులు వచ్చినారు. ఇంతమంది రాగా, యశోదకు ఏమియు అనిపించలేదు. ఇది ఆమె జీవితములో మరచిపోలేని దినము. శ్రీకృష్ణుడు ఇక తనతో రాడు. తన యింటిలో ఆడుకొనడు. బృందావనములో గోవులను చూడడు. సాయంతనముకాగా గోధూళి ధూసరితదేహుడై, కోమల గోపవేషుడై ఇంటికి రాడు. గోపాలబాలక శతము వెంట నంటిరాగా పశువులను ప్రతియింటికిపోయి, దొడ్లలో కట్టి రాడు. బృందకు, శ్రీకృష్ణునకు సంబంధము తీరిపోయినది. తాను మాత్రము ఎండి కుదలలో మిగిర్చిన తులసి వృక్షము విధముగా బృందలో వుండిపోవలెను. రామకృష్ణులు రాగా, యశోద ఆగుబ్బుగా దుఃఖించినది. "తండ్రులు ! నేను ఏమై పోతాను. మీరులేని బృందము, బృందమా ! తండ్రి ! దేవకీ నందన ! నేను యశోదనా ! నీవులేక నా బ్రతుకు బృందములో ఏమైపోతుంది. నిన్ను నేను మళ్ళీ ఎప్పుడు చూచుకుంటాను. పూతనకు పాలు కుడువబెట్ట వదిలినా నని, శకటము క్రింద పరుండబెట్టినానని, దామెనత్రాటితో రోటికి కట్టినానని, కాళింది మడుగులో దూకనిచ్చినానని నాకు ఈ శిక్ష విధిస్తున్నావా ! తల్లి ! దేవకి ! నేను బిడ్డను ఎప్పుడు సరిగా పెంచినాను ! తండ్రి పుట్టినది మొదలు గండములే గదా ! ఆ గండములను చూచి దుఃఖిస్తూ గండములు గడువగా ఆనందిస్తూ, ఇన్ని రోజులు బ్రతికినాను. ఇప్పుడు నేను ఎట్లా బ్రతకను ? రోహిణి తల్లి ! నేను తండ్రికి ఏమి చేసినానని నాకు యీ శిక్ష విధిస్తున్నాడు ? గోపికల ఇండ్లలో వెన్న దొంగిలి రాగా, నేను తండ్రిపై కుహనాకోపం చేసినాను. తల్లి ! అందుకు తండ్రి అలిగినా డంటారా ? ఏ బృంద నాకు ఇంతవరకు ఆనందధామమో, ఇప్పుడు అట్లా కాకుండా పోతున్నదే !"

దేవకి ఆమెను పట్టుకొన్నది. రోహిణి ఓదార్ప ప్రయత్నించినది. నందుడు దుఃఖ వివశుడైనాడు. నీల శ్రీ కృష్ణదేవుని వంక చూచుచూ నిలుచున్నది. వాకిటిలో పాటబండికి కట్టిన ఎద్దులు వేళయగుచున్నదని హెచ్చరించుచున్నట్లు మెడలు కదిల్చి, గంటలతో మ్రోత చేయుచున్నవి. శ్రీ కృష్ణదేవుడు "యశోద !" అనినాడు. "నంద !" అని సంబోధించినాడు. ఆయనలో అప్పుడు ఎట్టి విచారమును, ఎట్టి నిర్వేదమును లేవు. సంతోషమును లేదు. కాని ఆ ముఖమున మందహాసము నిత్యమైన ఆకాశమున చంద్రకాంతిని పోలి వెల్లు లొలుకుతున్నది. యశోదయు, నందుడును శ్రీ కృష్ణదేవుని దిక్కై చూచినారు. తక్కిన బంధువులును చూచినారు. భగవంతుడు యిట్లా అన్నాడు : యశోద, నంద ! మేము చిన్నప్పటినుండియు తల్లిని ! తండ్రిని చూచినవారము గాము. రాముడే కొంత నయేము. రోహిణితల్లి మాతోగూడా అరణ్యవాసమును, అజ్ఞాతవాసమును చేసినది. నే నేమియో, యశోదాదేవి నా తల్లి, నందుడు నా తండ్రి అనుకొని పెరిగినాను. మరి మీరు నన్ను పెంచినట్లు ఏ తల్లిదండ్రులు, ఎప్పుడు ఏ బిడ్డలను పెంచినారు. మీ ఇద్దరి సౌజన్యంవలనను మేము ఇద్దరము ఇంతటి వారమైనాము. ఇప్పుడు ఇక్కడి బంధుజనులు ఉన్నారు. వీరికి సౌఖ్యము చేయడము ఉన్నది. అది అతిభారమైన కార్యము. యశోద ! ఆ కార్యాన్ని నన్ను నిర్వహించవద్దని నీవు అంటావా ? నీ సంగతి నాకు తెలియనిది ఏమి ఉన్నది ? నీవు ఎప్పుడూ అట్లా అనవు. మరి ఇక్కడి కార్యభారము తీరిన తరువాత నేను బృందకు కాక మరి ఎక్కడికి వస్తాను. బృందలో మదీయులు చాలమంది ఉన్నారు. వారి నా మాటగా, నంద ! యశోద ! మీరు ఇట్లా చెప్పండి : "ఈ కృష్ణుడు అనేవాడు ఎక్కడ ఉంటే ఏమి ? ఆ కృష్ణుని మనస్సు ఎప్పుడూ మీయందే ఉంటుంది. ఆ కృష్ణునియందు మక్కువతో మీరు చేసే క్రియావిశేషాలన్నీ, వాని మదిని ఎప్పుడు వదిలిపోవు" అని. "యశోద ! ఇది మరిచిపోవద్దు. కృష్ణుడు ఎక్కడ ఉన్నా, వాడు నీ బిడ్డ. ఈ నన్ను, కృష్ణుణ్ణి, అంతా, ఒక్క దేవకీ నందనుడే కాదు, యశోదానందనుడని, నంద నందనుడని, కూడ మర్యాద చేస్తూవుంటారు. నాపేరు ఎంత వట్టునిలుస్తుంది, మీరు అంత వట్టు నిలుస్తారు."

నందుడు ప్రణయవివ్వలుడైనాడు. యశోద హృదయమును ఆపుకోలేక పోయినది. "తండ్రి ! యశోదానందనా !" అన్నది. "నందనందనా ! నా అన్నా ! మళ్ళీ బృందకు వస్తానన్నావు. అది నాకు చాలు" అన్నది.

వాకిట్లో పాటబండిఎద్దులు శిరఃకంపనవేగసంఘటితఘంటాకుణకుణుక్వణనంగా ప్రయాణ తూర్యములను మ్రోసినవి. శ్రీ కృష్ణుడును నందునకు, యశోదకు వస్త్ర భూషణాదులను ఒసంగి, సాదరంతో కౌగిలించుకున్నాడు. యశోదను చేయి పట్టుకుని వచ్చి పాటబండిని ఎక్కించాడు. నీల వచ్చి, శ్రీ కృష్ణ శరీరస్పర్శామర్యాదంగా బండిలోనికి ఎక్కి కూర్చున్నది. నందుడు పొలులోనికి చక్రము మీదుగా ఎక్కి కూర్చుండినాడు. బండి కదిలినది.

"యశోదే ! నీల జాగ్రత్తసుమా ! అది ఆరణ్యక" అన్నాడు శ్రీ కృష్ణుడు.

యశోద నీలను ఒడిలోనికి తీసుకొన్నది.

నందుడు ఎద్దును అదలించినాడు. శ్రీ కృష్ణదేవుని ఆరణ్యక జీవితమును పోలి, బండి మధురను వదిలి, బృందారణ్యప్రత్యంత ధారిత్రిలో పరువులు పెట్టినది. ★

సినిమా

స	రి	గ	మ	లు

అయస్కాంతారావు

సద్రూపమూ, నటనాభినివేశమూ వుంటే సినిమానటుడు కావడానికి అవకాశం ఒక్కటే తక్కువంటారు జనం. అవకాశం మాత్రం దొరికితే అవి లేందా మరేం ఫరవాలేదని కూడా వారిలో కొంద రంటారు.

ఈ మూడూ ఉన్న వారిలో సినీనటుడు కాంతారావు ఒకరు. శోభనాచలవారి 'ప్రతిజ్ఞ' లో కొంత ప్రజ్ఞ ప్రదర్శించి తరువాత తన ఉన్నజ్ఞ ద్వారా 'దాదా చిత్రాల మీదుగా నేటికి ఒక స్థాయిని చేరుకున్న కాంతారావు సహజ నటుడు. కృత్రిమతను తప్పనిస్తే సహజత్వం ప్రదర్శించడం నటన. అది ఉత్కృష్టమైన కళ. అందులో కాంతారావు కృతకృత్యు డయినాడు. 'కన్యాదానం', 'శాంతినివాసం', 'రమాసుందరి', 'మాంగల్యం' చిత్రాలలో అతని నటన విభిన్నతతో రాణించింది. ప్రేక్షకులను అతను అయస్కాంతంలా ఆకర్షించాడు కూడా. 'భక్త రఘునాథ్' వంటి చిత్రాలలో భక్తిరసం, 'సీతారామ కళ్యాణం' లో నారదుని నాటకీయత చక్కగా పలికించిన కాంతారావును 'అయస్కాంతారావు' అనడంలో ఆశ్చర్యం ఉండదు.

సూర్యకుమారి

ఆంధ్రుల అందాల రాణి అని వాసిగాంచిన నటి, గాయకురాలు టంగుటూరి సూర్యకుమారి ఈమధ్య తెరమరుగు అయిందనుకుంటే రైటు కావచ్చు కాని ఖచ్చిం దనుకుంటే పొరబాటవు తుందని తెలుస్తోంది (58వ పేజీలో)



శాంతికళా ఫిలిమ్స్ వారి "శాంత" లో ఎస్. టి. రామారావు, ఫ్లారిడి.



ప్రణయ కథా విపంచి
భార్యాభర్తలు

స్థూలంగా ప్రజలను పండితులు, పామరులు అను రెండు తెగలుగా విభజించి; పామరులు మెచ్చినది రాణించదని, డబ్బు రాదని సిద్ధాంతీకరించి; కేవలం పామరులకోసం మాత్రమే రంజింపజేసే చిత్రాలు నిర్మించాలనే వాదం ప్రచారంలోనికి వచ్చిన పిదపకాలమిది. పట్టు అయిన కథలు, విజ్ఞాన రేకెత్తించే సమస్యలు పండితులకొరకే ప్రత్యేకించబడినకారణంచేత వాటిని చిత్రీకరించడం దుస్సాహసమని, బహుళ ప్రజాదరణానికి ప్రతిబంధకమని, నష్టదాయకమని ప్రవాదం పుట్టినది. వంగని ప్రమాను అయి కూర్చున్నది. గుణగ్రహణపారీణులు, రసజ్ఞులు పండితులలోను, పామరులలోను కూడా ఉన్నారని, దీనికి విద్యతో నిమిత్తం లేదని, సంస్కారం ప్రధానమని విజ్ఞులు అంగీకరించగలరు

సాంఘికాలకు మళ్ళీ మంచికాలం వచ్చినది, మంచి సాంఘికాలూ మళ్ళీ వస్తున్నవి; ఇంకా మంచి సాంఘికాలు రాగలవనే ఆశాభావమూ అధికమైనది. నాటి వాదాలు, ప్రవాదాలు ఖండించి, తెలుగు చిత్రలోకానికి ఉజ్జ్వలమైన భవితవ్యం ఉన్నదని నిరూపించి, పండితులను, పామరులను కూడా ఆనందింపజేయగల ఉత్తమ సాంఘిక చిత్రం ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌వారి 'భార్యాభర్తలు'. ఈ నెల ఆఖరిని విడుదల అవుతుంది.

శాస్త్రానికి సన్నిహితమైన పట్టు అయిన కథ; విజ్ఞాన రేకెత్తించే సమస్య, చక్కని కథాసంవిధానం; పటిష్టమైన పాత్రపోషణం; హృదయంగమమైన సంగీతం, నటనా కౌశలం; శ్రుతిమించని హాస్యం, ఈ చిత్రానికి వన్నె తెచ్చిన సొమ్ములు. దర్శకుని ప్రతిభ, వ్యుత్పన్నత అడుగడుగునా ద్యోతకమయ్యే చిత్ర మిది

డాక్టర్ లక్ష్మి (శ్రీమతి త్రిపురసుందరి) తమిళంలో వ్రాసిన 'పెణ్ మనం' అన్న నవల ఈ చిత్రానికి ఆధారం

శైలావస్థను ప్రాయంలో యౌవన సహజమైన కామోద్రేకానికి పుష్కలమైన డబ్బు, విలాసభూయిష్టమైన జీవిత విధానం, క్షణికమైన భోగలాలసత్వం తోడు కాగా పెడదారి పట్టి చెడినవాడు ఆనంద్ (నాగేశ్వరరావు) కలవారి బిడ్డ. ప్రేమించి సర్వస్వమూ అర్పణం చేసుకొన్న హేమలత (గిరిజ) పెండ్లి చేసుకోమని కోరినది. స్వేచ్ఛా ప్రణయోపాసకుడు ఆనంద్ వివాహమనే సంకెళ్ళతో తన స్వాతంత్ర్యం అరికట్టుకొనడానికి అంగీకరించలేదు. ఆమె కోరిక నిరాకరించాడు. వగ బూనిన హేమ తనకు ఆనంద్‌తో ఉన్న అనుభవం గురించి అతని తండ్రికి తెలియబరచినది. డబ్బు యిచ్చి ఆమె పీడద వదిలించుకున్నాడు తండ్రి. దానితో కుమారుని చదువు మాన్పించి స్వగ్రామానికి రప్పించి తన బావమరది సంస్థలో ఉద్యోగం యిప్పించాడు. ఆయనా అదే వూరిలో ప్లీడరు గుమాస్తాగా ఉన్న శివకామయ్య (రమణారెడ్డి) కుమార్తె శారద (కృష్ణకుమారి) పరిస్థితుల ప్రోద్బలంవల్ల బాలికల పాఠశాలలో ఉపాధ్యాయినిగా చేరినది. నిరంతరాయంగా అందమైన అమ్మాయిల వేట వ్యావృత్తిగా ఒక కళగా, ఉద్యోగంగా ఉపాసిస్తున్న ఆనంద్ ఆమెను చూచి ఆకర్షింపబడి, వెంటబడతాడు

శారద పనిచేసే పాఠశాలలోనే చదువుకొంటున్న ఆనంద్ చెల్లెలు చదువులో వెనకబడింది. శారదను ఆమెకు చదువు చెప్పడానికి వినియోగించారు తల్లిదండ్రులు. శారదను వేధించడానికి మరింత అవకాశం లభించింది ఆనంద్‌కు. అతడు దానిని సంపూర్ణంగా వినియోగించుకొన్నాడు

చూచిన మొదటి క్షణంనుంచి ఆనంద్ మరులు, వికారచేష్టలు సహించలేక వైముఖ్యంతో, జుగుప్సతో పరాఙ్ముఖి అయిన శారదకు ఇది దుస్సహమైన యాతనగా పరిణమించినది. ఏమైనా ఆమెను పొందాలనే పట్టుదల ఆనంద్‌లో పట్టు రానిదే అయినది

ఒకనాడు ఎవరూ లేని సమయంలో దొంగ సాకుతో శారదను ఇంటికి తెచ్చి నిర్బంధించ యత్నించాడు ఆనంద్

పరాభవం పొందాడు. శారద పలుకులు, ములుకులు కాగా ఏమైనా, ఎప్పటికి అయినా ఆమెనే వివాహం చేసుకుంటానని శపథం చేశాడు

ఏకాంతంగా ఆనంద్‌తో చాలాకాలం గడిపిన శారదను సవతితల్లి ఆడిపోసినది. ఈ వ్యవహారం పలుగురి నోళ్లపడినది. సహ ఉపాధ్యాయినుల మూటపోటి మాటలకు గురి అయినది. శారదకు పాఠశాలలో ఉద్యోగం ఊడినది



భరణీవారి 'చాటపారి' లో భానుమతి, లింగమూర్తి.

తుమ్రాలు

చిత్రరచయితలు చాలామంది పండితులు సర్వ కావ్యమాధుర్యాలు కూలంకషంగా ఎరిగినవారు కావాలంటే వీరి తెచ్చుకొని కావలసిన చోట పాటు గాని దీటుగా కలం నడిపించగలవారే

ఇంకా కొందరున్నారు వీరూ పండితులే—అయితే వేరు వక్కు పాండిత్యంతో పండినవారు కాదు శ్రుత పండితులు అంటే వినికిడివళ్ళ విండిన పాండితి గలవారు

ఈ యిద్దరికీ అవరజాలు అనదగినవారు ఆ రెండూ కానివారు అంటే పుడుతూనే పూవులా పరిమళించిన వారు (అది స్వయం పరిమళమా కాదా అనేది అనవసరం) మంచి చదువరులు కాక పోయినా, శ్రుత పాండితి అయినా లేక పోయినా, స్వయం సాహసించి వ్రాసి కొనసాగింపు కున్నవారు వీరు

అలనాటి నాటక రంగస్థలంమీద కూడా దాదాపు ఇటువంటి రచయితలు ఉండేవారు వారు రాణిం చారు అయితే ఆ కాలం వేరు అప్పటికాలం ఇప్పుడు కొంత లేతపడింది అప్పటి గ్రాంధికం ఇప్పుడు వ్యావహారికం అయింది అప్పటి పద్యం ఇప్పుడు పదం అయింది పాటయింది అక్షర లక్షల ప్రత్య క్ష(ర) కథనం, వాదనంపోయి హావభావాల అలరిం పులు వచ్చాయి సాంకేతిక విలువల వలువల ముస్తాబు ముమ్మరంగా వచ్చింది నాటి నాటకం నాటుదై పోయింది స్వరవిస్తరణ్రావ పద్య గద్య పఠనం నటనం కాకుండా పోయింది విడుపుగాని, నట్టుగాని, పోస్యం గాని, రహస్యంగాని పాట వరిపాటి అయింది ఆ పాటలో మాటలు ఎటువంటివయినా, ఎన్ని అయినా వాటిని కమ్ముకుని వచ్చి కమ్మగా వినిపించే వాద్యాలు వచ్చాయి హార్మోనియం నాటకంతో బాటు వెనక్కిపోయింది పియానో, వయోలా, శాక్సో ఫోన్, సితార్, బుల్‌బుల్, ఎకార్డియన్ ఇవాటన్నీ వచ్చాయి కొత్తవన్నీ కావడంతో కొత్తదనం ఆ పాట లకూ వచ్చింది వచ్చింది తదనుగుణంగా జనం మెచ్చింది

ఇన్ని హంగు రంగులతో పొంగులు వ్రాయడం 'పెద్ద విద్య' వినిటనే ఎద్దేవాలా ఉన్నాయి వాటి చూసే మలుపుల్లో వాటి పాటే తిరగడం 'పెద్ద విద్య' అనే ముద్దతులా ఉన్నాయి

గాత్రధారులతోపాటు, అంతకు ఎక్కువగా కూడా గాత్రహీనులయిన వాద్యాలూ పాటలో పాల్గొం టాయి. సంగీతంపాలు ఎక్కువ సాహిత్యప్పాలు తక్కువ గప్పాలు మాత్రం అటూ యిటూ కూడా ఎక్కువే

ఇన్నయినా ఇంతవుతున్నా తెలుగు సినిమా పాట అంటే చెవులు కుడిఎడమ భేదం లేకుండా తెగ్గోసు కుంటున్న ప్రేక్షకులున్నారు ఆనందిస్తున్నారు

పబదే !

ఎందుకంటే వాద్యం యిరుకు సందుల్లో వాద్యాల అనె గొందుల్లోనడి మలుపులు తిరిగినా

గాంతరు కలం బలంగానే ముందుకు సాగిస్తున్నారు. ఆ పరిమితులలోనే ప్రతిభావంతంగా పాటలూ,పదాలూ అల్లుతున్నారు తెరగిరాకీలో వెల్లుతున్నారు

వారి ప్రతిభా కుసుమ సౌరభం, మూడూవి, వారి కవితారస ప్రసారం నాడూవి ఆనందించే ప్రేక్షకులు సహృదయులే

'దేవత' నాటి 'జాగేలా వెరపేలా రాగుము రాగ సుధా రసము' అనే పాట ఎంతమంది మరచిపోయారు! ఆ పాటను అంతగా అందరూ మన్నించి మన్నేలా ఉంచారంటే కారణం కేవలం బాణీకాదు వింత వాద్యాల సంతరణమూకాదు ఆ పాట వ్రాసిన కలం సిరాలో జిగి, బిగి ఒక్కటే కారణం రంగస్థలంమీద పాట లి నాటికీ నేటికి స్వస్తి చెప్పి గాలికిపోని కారణమూ అదే 'కదలిరావిది దూరమా భారమా హా దైవమా' 'పరాకా కరుణా సాగరా పల్కులే వినవేరా' 'రంగా రంగా' వంటి పక్కాబాయి పాటలు, 'మీరజాల గలడా (న) 'నాయూనతి' వంటి సత్యభామా ప్రలాపాలు ఇప్పటికీ అంతరంజగామూ వుంజుకునే ఉన్నాయి

ఆనాటి సినట్న కాంతయ్య, దైత గోపాలం గార్ల పేర్లూ ఆ పాటలతో పాటే పాత పడినా వీగిపోలేదు 'వందే మాతరం', 'దేవత'ల నాటి 'సముద్రాల' గారు ద్విగుణీకృతమై నేటికీ వినిపిస్తూనే

ఈ పాటలు...

ఉంది ప్రేక్షక సముద్రాలకు 'సముద్రాల' పుష్యమి నాటి చంద్రుడయినారు

'రవ్వలాటిదాన్ని మళ్ళీ పువ్వులాటి చిన్నదాన్ని
రవ్వలేం కొనుక్కోకురో రాయుడా
రవ్వలొద్దురా దొరా
నవ్వు నవ్వరా దొర నవ్వు నవ్వరా'


అనే 'రేచుక్క' పాట ప్రేక్షకుల హృదయాకంలో వేగుచుక్కలా వెలుగుతుంది ఇందు గల వి ఎందరికి తెలీదు ?

సన్నివేశం—సందర్భం రెంటికీ అనుగుణంగా పాటలు పలుకుతేనె లొలికే పాటలు ఎన్నో మన తెలుగు సినిమా కవులు గిలికారు ఇవన్నీ ఉత్తమ పాటలు మహాతి మున్వరాలే — వరాలే 'కాదన్న కే మాదన్న—'దేనికి లేరు ? దీనికి ఉంటారు ప్రస్తుతమే అయినా అప్రస్తుతం

కవ్యాత్మల పరిభాషలను కవులు భాషలో చూసి కోపవచ్చి పడిపోయిన వారుండవచ్చు 'A thi

'కృ'
...ారు.
గుండె'

★



లలితకళా నికేతన్ వారి "భక్తజయదేవ" లో అంజలి, నాగేశ్వరరావు, మిక్కిలినేని.

ధరలు పెరుగుతాయి" అని మంత్రిపుంగవులు గారి కబుర్లు చెబుతున్నారు. మాటవరుసకు 1947 లో నిర్ణయింపబడిన జీతాలు పుచ్చుకుంటున్న ఉద్యోగులనే తీసుకుందాం. ఇలాంటివారు అసంఖ్యాకంగా ఉన్నా, అందరినీ సమైక్యపరిచే సంస్థ ఒకటి లేకపోయినందున ఎంతో కొంత గెలిచేసే అవకాశం వీరికి లేదు. ఇళ్ళ అద్దెలవల్ల వస్తున్న ఆదాయాన్ని పరిశీలిస్తే ఈ విషయం మరింత బోధపడుతుంది కేవలం ఇళ్ళ అద్దెలే జీవనాధారంగా కల వృద్ధవితంతువులు పెక్కుమంది పాత ఢిల్లీలో కనిపిస్తారు. అద్దె కంట్రోలు చట్టం ధర్మమా అని ఇళ్ళ అద్దెలు 1939 నాటి అద్దెలకంటే నూటికి 10 వంతులు అధికంగా ఉండవచ్చునని నిర్దేశిస్తోంది. అద్దెకున్నవారు తమ అధీనంలో ఉన్న ఇళ్లలో కొన్ని భాగాలను ఇతరులకు అద్దెకిచ్చి, లాభం సంపాదించే సదుపాయం కూడా ఈ చట్టం కలిగించింది. ఇదంతా యధాలాపంగా చెబుతున్నాను. అసలు విషయ మేమంటే ఒకవంక ఇళ్లవల్ల వచ్చే ఆదాయం 1939 నాటి స్థాయిలో ఉండగా, జీవన వ్యయం మాత్రం తారామండలాన్ని అంటుతోంది. ఇదేనా సాంఘిక న్యాయం ?

రాజకీయ పక్షాలకు ఆర్థిక విషయాలయందు ఆసక్తి సన్నగిల్లింది. ఎన్నికలలో గెలుపొందటమే ఇప్పుడు వారి లక్ష్యం. ఇందుకు వారికి వోట్లు కావాలి. కనుక తమకు వస్తా యనుకుంటున్న వోట్లు తగ్గిపోయే ప్రమాదం కల ఏ పనీ వారు చేయరు.

కేంద్ర సచివాలయంలో అవసరాలకు మించి ఉద్యోగులు ఉన్నారు. అయినా వారిలో కొందరిని తగ్గించాలని చెప్పే దమ్ము ఏ ఒక్కరికీ లేదు. వచ్చే వోట్లు తగ్గిపోవచ్చుననే భయమే ఇందుకు కారణం. నిజానికి ఉద్యోగావకాశాలు సృష్టించటమే ఇప్పుడు ప్రణాళికా రచనకు ప్రధానలక్ష్యంగా ఉన్నది. ఇందుకు బహు తేలికగా చేయగలిగిన పని నూతన మంత్రిత్వ శాఖలను సృష్టించటం, మామూలుగా యిద్దరు చేయగలిగే పనిని ఐదుగురిచేత చేయించేందుకు పద్ధతులు తయారుచేయటం.

ఉద్యోగుల తొలగింపును గూర్చి—మాటవరసకు మహానది ప్రాజెక్టు ఉద్యోగుల విషయమే అనుకుందాం—వారం, వారం పార్లమెంటులో వస్తూన్న ప్రశ్నలను పరిశీలిస్తే, నియోజకవర్గాల ప్రజలను సంతృప్తిపరచాలనే ఆరాటం స్పష్టంగా కనిపిస్తుంది. నిర్మాణంలో పాల్గొంటున్న పనివారికి, నిర్వహణకోసం ఉండే పనివారికి తేడా ఉన్నదని అందరికీ తెలిసిన సంగతే. నిర్మాణంలో పాల్గొనే పనివారిని, నిర్మాణం పూర్తిఅయిన తరువాత తొలగించవలసి వస్తుందని కూడా అంతా ఎరిగిన సంగతే. కాని, ఇప్పుడు నిర్మాణం పూర్తి అయిన తరువాత కూడా నిర్మాణంలో పాల్గొన్న పనివారిని ఉద్యోగాలలో ఉంచాలని కోరుతున్నారు. ఇందుకు రెండే పద్ధతు లున్నాయి. కట్టటం పూర్తి అయిన డామ్‌ను కూలద్రోసి వీరికి శాశ్వత ఉద్యోగ సదుపాయాలు చూపటం ఒక పద్ధతి. సత్రాలు నిర్మించి, ఉద్యోగాలు పోయినవా రందరికీ సుష్టుగా భోజనవసతి సదుపాయాలు కలిగించటం రెండవ పద్ధతి.

న్యూఢిల్లీ లేఖ

(13 వ పేజీ తరువాయి)

వేరొకవంక భావితరాలవారికోసం ప్రతివారు శ్రమకోర్చి పనిచేయాలన్న ఉద్బోధలు వినవస్తున్నాయి. "సాంఘిక న్యాయం", "అభివృద్ధి" అని పేర్లుపెట్టి, అయినకాడికి పన్నులు వసూలు చేస్తున్నారు. అయితే ఇట్లా ప్రోగుచేయబడిన ధనం ఎట్లా ఖర్చు అవుతున్నదో పరిశీలించవలసిన అగత్యం ఎవ్వరికీ లేకపోతోంది.

విందు, వి నో దా ల కో సం కంపెనీలు చేసే ఖర్చులకు ఆర్థికమంత్రి పరిమితి నిర్ణయించారు. మంత్రులకు ప్రచారం లభింపజేసేందుకు ఏదో ఒక వంకమద ఏర్పాటు చేసే సన్మాన సత్కారాలను సైతం నిషేధించటం అవసరం. ప్రజల ధనం విరివిగా ఖర్చు అయ్యే మత విషయిక ఉత్సవాలకు గాని, ఇతర వేడుకలకు గాని, మంత్రుల అదరణ ఉండరాదు. రాష్ట్రపతితో సహా పెక్కుమంది పెద్దల ఆదరణతో ఏటా ఢిల్లీలో జరుగుతున్న రామలీల ఉత్సవాలకు లక్షలాది రూపాయలు ఖర్చు అవుతున్నాయి.

> అధికారి — ఏమండీ, ఇది ప్రభుత్వం వారిసొమ్మని తెలియదా? ఇన్నివేల రూపాయలు స్వంత ఖర్చుల క్రింద వినియోగించితే ఏలాగండి?
>
> ఉద్యోగి — ఇదేమీ కొత్త కాదుసార్. రామదాసుకాలం నుంచి నడుస్తున్న పాతపద్ధతే.
>
> ఆకేపాటి గురుమోహన్ రెడ్డి (కడప)

విదేశీ పర్యటనలను ఇప్పుడు దాదాపు నిషేధించినట్లే. ఈ పర్యటనలకు పాలీనా అయ్యే ఖర్చు, విదేశీ యాత్రికులను ఆకర్షించే నెపంతో అమెరికానుంచి దిగుమతి చేసుకునే కార్లకు అయ్యే ఖర్చుకు దరిదాపుల్లో ఉండేది. "యాత్రికులు" అనే పదానికి మనం చెప్పుకున్న నిర్వచనం పుణ్యమా అని, ఆయేటి కాయేడు యాత్రికుల సంఖ్య పెరుగుతోంది. నానాటికి ఎక్కువ అవుతున్న అంతర్జాతీయ మహాసభలు—ప్రస్తుతం ఢిల్లీలో ఇలాంటి మహాసభ ఒకటి జరుగుతోంది—ఇందుకు తోడ్పడుతున్నాయి. కాని మనదేశంలో తయారయ్యే కార్ల వినియోగంతో "యాత్రికుల రాకపోకల వ్యాపారాని" కి తీవ్రమైన నష్టం కలుగవచ్చు. అందుకే అమెరికన్ కార్ల దిగుమతి చేసుకుంటున్నాం. భారత రాజ్యాంగం భారతీయులకు, అమెరికన్లకు వివక్షత లేకుండా వర్తిస్తుంది!


ఈ విషయాలన్నీ ఏదో చెప్పవలసి వచ్చి చెప్పాను. విదేశాలకు వెడుతున్న ఎగుమతుల అభివృద్ధి బృందాల వ్యవహారం కొంచం జాగ్రత్తగా పరిశీలించటం అవసరం. ఏ వస్తువుల ఎగుమతులనైతే అభివృద్ధిపరచేందుకు ఈ బృందాల సభ్యులు వెడుతున్నారో, వాటికి సంబంధించిన వ్యవహారాలలో వీరు నిజంగా నిపుణులేనా ? అన్న విషయం ప్రభుత్వం ముందుగా చూడాలి. ఇక రెండవ విషయం. ఈ బృందాలలో స్త్రీలు నిర్వహించే పాత్ర ఏమిటి ? ఎగుమతులు అభివృద్ధి పరచడానికి తాము ఏ దేశానికైతే వెడుతున్నారో ఆ దేశం తమను ఆహ్వానించిందనే వంకతో ప్రతినిధులు తమ భార్యలను వెంట తీసుకొని వెడుతున్నారు. పోనీ ఈ బృందాలు వెళ్లక తప్పదనే అనుకున్నా, వీరి పర్యటనలవల్ల మన ఎగుమతులు ఎంతవరకు అభివృద్ధి చెందాయి ? అన్న విషయాన్ని అయినా పరిశీలించాలి కదా.

1960 లో కనీసం ఇద్దరు జూనియర్ మంత్రులు, ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన ధనంతో, ప్రపంచపర్యటన చేసి వచ్చారు. శ్రీ సతీష్‌చంద్ర పర్యటన పర్యవసానంగా ఎరువుల ఉత్పత్తికి పూనుకునేందుకు అమెరికన్లు ఎంతవరకు సుముఖంగా ఉన్నదీ ఇంతవరకు వెల్లడికాలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం విదేశీ పర్యటనల విషయంలో హేతుబద్ధమైన వైఖరిని అనుసరించటం అవసరం.

*   *   *

రక్షణశాఖ ఉద్యోగుల ప్రమోషన్ల విషయమై యిటీవల పార్లమెంటులో వచ్చిన విమర్శను గూర్చి ప్రఖ్యాత పత్రికా విలేఖరి ఒకరు ఇలా వ్రాశారు. "శ్రీ కృష్ణమీనన్ రక్షణమంత్రి అయ్యాక, రక్షణ బలాలలో యువజనులకు, సామర్థ్యానికి, తెలివితేటలకు ప్రాధాన్యం హెచ్చింది" ఇట్లా శ్రీ కృష్ణమీనన్‌ను సమర్థిస్తూ ఆయన రచన సాగింది. అయితే కేంద్ర మంత్రివర్గ సభ్యులను ఎన్నుకొనడంలో కూడా పై విషయాలనే దృష్టిలో ఉంచుకోవాలని శ్రీ కృష్ణమీనన్ శ్రీనెహ్రూకు ఎంతవరకు నచ్చచెప్పగలిగారో తెలియదు. స్వర్గీయ మౌలానా ఆజాద్ స్థానంలో శ్రీ హాఫీజ్ ఇబ్రహీమ్‌ను శ్రీ నెహ్రూ నియమించారు. నిజానికి ముస్లిమ్‌లలో ఇంతకంటే వయస్సులో చిన్నవారు ఉన్నారే !

శ్రీ మొరార్జిదేశాయ్ ఇప్పుడు దారిచూపారు. అందుచేత వార్తాపత్రికలు కల వ్యాపారస్థులు ఆ మార్గాన్ని అనుసరించి కనీసం శ్రీ మొరార్జీని సంతృప్తిపరచడానికైనా శ్రీ కృష్ణమీనన్‌ను అదుకోవాలి. రక్షణ బలాలలో రాజకీయాలు ప్రవేశపెట్టారని శ్రీ కృష్ణమీనన్ మీద విమర్శ వస్తోంది నేను ఇదివరకే వ్రాసినట్లు, శ్రీ కృష్ణమీనన్ ఎప్పుడో ఒకప్పుడు రంగంనుంచి తప్పుకుంటారు. ఆయనను అంతా మర్చిపోతారు కూడా కాని రక్షణబలాలకు ఆయన చేసిన హాని ఫలితాన్ని దేశం అనుభవించక తప్పదు. ★



ఇటలీ స్వాతంత్ర్య స్మారకమందిరం. దీనిని 1885-1911 మధ్యకాలంలో విక్టర్ ఇమాన్యుయల్ నిర్మించారు.

చెట్టి, పాతలాకు ఒక్కటి అమ్ముచున్నారు. ఇన్ని దేశాలు చూచినా, నాగజెముడుపళ్ళు తినుట, చూసింది ఇటలీలోనే. మన దేశంలో వేరుశెనగకాయల్లో, రెండు, మూడు పప్పులు కన్న ఎక్కువ వుండవు. ఇటలీలో నాల్గైదు పప్పులుగల వేరుశెనగకాయలున్నవి.



మిలాన్ నగరసమీపంలోని ఫ్లోరిన్ సరస్సు వద్ద

ఇటలీలో ఒకవారం

(12-వ పేజీ తరువాయి)

ఈ దేశంలో "ఆలీవ్" నూనె విస్తారముగా వాడెదరు. వారిభాష, తెలుగుభాషమాదిరి, అజంతభాష. వినడానికి సొంపుగా వుంటుంది. అందు చేతనే నేమో, తెలుగును, పాశ్చాత్య యాత్రికులు "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్టు" అన్నారు. మనదేశంలో, పెద్దతనం వచ్చిన ఆడవాళ్లు, కొప్పులు పెట్టుకొన్నట్లుగానే, ఈ దేశంలోగూడా, కొప్పులు తల పైభాగంలో పెట్టుకొంటారు. ఈ కొప్పులు, బయటికి వేయకుండా, పిన్నులతో లోపలికి పెట్టుకుంటారు. ఇటలీలో పూర్వం, మన దేశంలో వలెనే, డైవోర్సు లేదు.

ఈ ఏడురోజులు మమ్ములను, మంచి హోటళ్ళలో వుంచి, రుచ్యమైన శాఖాహార భోజనసదుపాయములు, రాకపోకలకు, గ్రామములోని వింతలు చూపించుటకు, కారు వాహనములు, ట్రాన్సలేటర్ల సహాయము, వుచితముగా ఇచ్చినారు. కనీసము, సగటున, ప్రతి వ్యక్తి క్రింద రు. 700.00 లు ఖర్చులు, ఇటలీ గవర్నమెంటుకు అయివుండును. ఇవి అన్నియు చూడగలిగిన అవకాశము కలిగించినందుకు, ఇటలీ గవర్నమెంటువారికి, మా కృతజ్ఞతాభివందనములు. ★

ఆమె వలపు!

నూతలపాటి గంగాధరం

ఆమెకనులు వలపుభాషలేమొ పలుకు
కూర్చి వాటిని వినలేక కుమిలిపోదు
కంటికెదుట చూపు లేమియు కథలు చెప్పు
గాని అవి అర్థమవక నే గలగిపోదు.

మెరుగుటద్దపు నీడలో మేలిరూపు
చాయలతో కనుపించి విచారము గలి
గింప మదన బాధను నే భరింపలేక
పట్టుకొనగ నా కద్దమె పట్టుబడును.

ఆశలన్ని నాకందరానట్టివే న
ని తలచి నిరాశ జెందియు నేనడంగి
యుండ-నంతలో కనిపించి ఉడిగినట్టి
ఆశల పురికొల్పి మరల నరుగునామె.


చూతము చిగురించదు-లత సుమము
విరియ
కుండు-కోడి కూయదు-వెలుగుండదు
నీడ
వోల-రవిలేదు-మతి లేదు-ఒకటి గాదు
అన్నియును మారువడు నాకు నామె
లేక.

ఆమె నాకంటు మెదలిన అమలకావ్య
ములను నేను వ్రాయగలను - ముదిత
ముందు
నిడుకొని యెద యేదో రాగ మురువ
గలదు
నాదయిన ఆమె - లోకమె నాది
యగును

చేతి కందదు-అందపు చెయ్యి తెన్నొ
చేసి ఆశల మాత్రము దోసి పోవు
ఆమె భావ మేమిటో తెలియకను బాధ
పడుదు-నాబాధె నగవగు పడతికేమొ!

గళ్లనుడికట్టు-46

ఆధారాలు




అడ్డం

1. పూలసెజ్జలోనూ, హారాలలోనూ కూడా ఉండేది
3. పక్షి నీవిధంగా మార్చినా అర్థం మారదు.
4. పాడి ముక్కును తారుమారు చేసినట్లు తిరగేసి వ్రాయండి.
6. అక్కడ వలలో పొలను పట్టుకోవాలి.
8. దిగజారని, అర ఇంటిలో ఉన్నది.
10. దగ్గర పుష్ప, అకు మొదలైన వాటిలోనే కలదు.
12 ప్రతి—భయంకరులలో లేనిదానిని త్రిప్పి వ్రాయాలి.
14 చంద్రుడు.
16 కళ్ళెదురులో చాలా ఉన్నదా ?
17. ఇనుకతిప్పలో పొంచియున్న వ్యాఘ్రము.
18 బాణానికి చివర తీసి కూర్చోవచ్చు.
20 వ్రతి కుదిరిన తర్వాత తలకి చుట్టుకునేది.
21. ఈ కాలి మంట శత్రువుతో సమానమా ?
22. భాగ లక్షణాలలో ఒక గొడవ.
23. స్త్రీ.
24. తెల్లని భాగం.
25. కలిసిపోయిన విషం.
26. సత్యం—, ధర్మంచర !
28. చేను దుడుకుగా చూసి ఒకరుచిని పట్టుకోండి.
29. వ్రాసే సర్పం !
30. బంధము.
32 "—మిటి వింత—," అన్నాడు కన్యాశుల్కంలో పోలీసు అధికారి (రెండవమాట వ్రాయండి, బహువచనం.)
34. గుడారం.
35. వెధవలో హత్యానేరం కూడా ఉంది !
37 నేల క్రింది దానిలో మెరుపు.
38 తలక్రిందులయిన ద్రవ్యవిశేషం.
40. సొనరులో పైన మూసేందుకు పనికివచ్చేదా ?
41 సరుకులో కోపాన్ని సూచించేది— దీన్ని సాధారణంగా రెండుసార్లు వాడ్తారు.

నిలువు

2. అంవ్యం సక్రమంగా కాక వెనుకగా చూస్తే కావ్య విశేషం కనుపించక మానదు. వ్రాయడం మాత్రం సరిగ్గానే వ్రాయండి !
3. పడక.
5. పెద్ద ఊరిలో ఒక వాణ్యం.
6. వేడి గాలి !
7. సున్నా ఒకటే ఉండే సరిసంఖ్య అన్నిటిలో చిన్నది.
9. దిక్కు.
10. 16 అడ్డాన్ని పొడిగిస్తే, అనదు !
11. సుగ్రీవుని చుట్టం క్రిందికి వంగి ?
13. మునపు,—, పూర్తి చేయటానికి చాలాలనుకో నక్కర్లేదు.
15. తలకాయ బరువు.
16. ఈ కాలమే.
17. రిపు సంహారంలో తలక్రిందులయిన పట్టణం.
19. రాత్రులందు లేని శత్రుత్వాలు !
21. అతి వలపు చిలికే స్త్రీ ఎక్కడున్నది ?
24. పాదుక భాగంలో చెట్టు నిల్పునేది.
27. అదిగాదయా, యని తిరక్కొట్టి మోసం కోసం వెతకండి.
28. నేను చేతకానిచో మధ్య పొలం చేతనవునా ?
29. —హుషార్ !
31. క్రిందినుంచి వేగం, 6 నిలువుని నగం మార్చాలి.
33. —రోలు.
34. వేటాడే పక్షి గరుడపక్షి వంటిదే.
36. పెరుగన్నం.
37. దీనికి సాధారణంగా నివురు కప్పుతుంది.
39, జలమును తగ్గించినా అధికమవుతుంది.

4 -వ గళ్లనుడికట్టుకు జవాబు



"నిధి"

రామస్వామి తన గదిలో అలికిడివిని మేలుకున్నాడు. ఇది కనిపెట్టిన దొంగ, "గొడవ పెట్టావంటే చంపేస్తాను! నీ డబ్బుకోసం వెతుకుతున్నాను! ఎక్కడుందో చప్పున చెప్పేశాయ్!" అన్నాడు బెదిరింపుగా.

"కొంచెం లైటువేస్తే కలిసి వెతుకుదాం నాదగ్గర డబ్బుందని నువ్వు చెప్పేవరకూ తెలీ లేదు?" అన్నాడు రామస్వామి.

* * *

తండ్రి - అబ్బాయి, కోడి కూతవేళ లేచి చదువుకో. బాగా వస్తుంది.

కొడుకు - నాన్నా మరి కోడి చచ్చిపోతేనో?

—శ్రీమతి మిరిశ వెంకటఅచ్యుతమ్మ (వరంగల్)



"మనవాడు మూడు సంవత్సరాలుగా నా క్లాసులోనే చదువుతూ బి. ఏ. పరీక్ష తప్పుతున్నాడు. చివరికి ఏ 'ప్రిన్సిపాలరో' అయి ఊరుకునేట్లున్నాడు !"

పొట్టి కథలు

సంగీతానికి సమాధి

పాదుషా ఔరంగజేబుకు సంగీతము అంటే గిట్టేది కాదు. చాలా అసహ్యపడేవాడు. గానకళా వ్యాప్తికి చాలా అవరోధాలు కల్పించాడు. క్రమేపీ గానకళ క్షీణింపనారంభించినది. ఒకనాడు గానకళాచార్యులు ఒక సన్నాహము పన్నినారు. గానకళాదేవి చనిపోయినదని ఔరంగజేబుకు తెలియపరచినచో అపుడయినా ఔరంగజేబు జాలిపొంది, గానకళకు ప్రోత్సాహము చూపుతానని భావించినారు. ఔరంగజేబు తన మహలులో వున్నాడు. మహలు ముందుగా కొంతమంది ఒక శవపేటికను మోసుకొని పోవుచున్నారు. ఔరంగజేబు చూచినాడు. ప్రశ్నించినాడు. "ఎవరు మృతి చెందినది?" అని. గానకళాచార్యుల సంతోషమునకు మేర లేదు. వెంటనే జవాబు చెప్పినారు–"పాదుషావారిపాలనలో పోషణ లేక గానకళ కృంగి కృశించి మరణించినది" అని.

ఔరంగజేబు ఏమి జవాబు చెప్పునో అని ఆతృతగా వున్నారు. పాదుషా సెలవు ఇచ్చినాడు: "బాగా పెద్ద గొయ్యి తీసి పూడ్చేటట్లు చూడండి" అని.


—ఆనందం (పుత్తూరు)

* * *

"తప్పుతాళం"


కొంచెం తాగిఉన్న పెద్దమనిషి తనగదితాళానికి సరిపోయిన తాళంచెవి లేక తక్కినవాటితో ఇబ్బంది పడుతున్నాడు. ఇది చూస్తున్న మరొక పెద్దమనిషి "మీరు తప్పుతాళంచెవినివాడుతున్నారేమో చూశారా?" అన్నాడు. "అబ్బే! తాళంచెవి సరియైనదే, కాని తాళం మాత్రం తప్పిపోయి ఉంటుంది!" మొదటి పెద్దమనిషి తన అభిప్రాయం వెలిబుచ్చాడు.

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd., by S. Radha Krishna at TheAndhra Patrika Press 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad



సాతనూర్ డామ్

ఫోటో— కె. రంగనాయకులు (మద్రాసు)


ఇంటింటా భార్యాభర్తలమధ్య చెలరేగే
కలహాలనూ, పెంపొందే అనురాగా
లనూ చిత్రించే ఉత్తమ చిత్రం.
ప్రసాద్ ఆర్ట్సు పిక్చర్సు సమర్పించు
భార్యాభర్తలు
నిర్మాత:
ఎ. వి. సుబ్బారావు
స్క్రీన్ ప్లే, దర్శకత్వం:
కె. ప్రత్యగాత్మ